THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Thirty third Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 26th March, 1979.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

Sanction of Stipend to the House Physicians of Homeopathy

373—

*3936-B Q.-Smt. Mallu Swarajyam, Sri M. Omkar, Smt. G. Dhana Suryavati, Sri A. Laxmirarayana and Sri K. Satyanarayana (Repalle)—Will the Minister for Technical Education & Indian Medicine be pleased to state:

(a) Whether it is a fact that the Government have decided to sanction stipend to the house physicians of Homoeopathy; and

(b) if so, when will it come into force?

సాంకేతిక విద్య మరియు భారతీయ వైద్య శాఖమంత్రి (శ్రీ టి. వాయ గ్రీవాచారి):— (ఎ) అవును.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ ఎం.ఓంకార్ (నర్సంపేట) -పోని ఇప్పటికైనా ప్రభుత్వము వారు ఆలోచిస్తారా? హౌసు సర్జను అనేది కూడా వారి టీచింగులో ఒక భాగమునాకే మూడ పలసిన అవసరం ఉంటుంది. హౌసు సర్జను కాకుండా వారు ఏమీ ప్రాక్టీసు చేయలేరు కనుక ఇప్పటికైనా ఆలోచిస్తారా?

(శ్రీ టి. వాయగ్రీవాచారి:— డిప్లమోకి హౌసు సర్జన్‌షిప్ కంపల్సరీ కాదు. అందుచేత చేయడంలేదు. లేదు డిగ్రీ అయితే, డిగ్రీపాస్ అయిన తరువాత తప్పకుండా హౌసు సర్జన్ ఇస్తారు వారికి ఇప్పుడు 350 రూపాయలు స్టైపెండు ఎం. బి. బి ఎస్‌కి ఇచ్చినట్లు,యునానికి ఆయుర్వేదానికి ఇస్తున్నాము. అదే విధంగా వీళ్ళకి కూడా ఇస్తాము.

*An asterisk before the name indicates confirmation by the Member.

Location of Communicable Disease Cure Centre at Tirupathi

374—

*3801 Q.—Sri A. Eswara Reddy (Tirupathi) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government have decided to locate a communicable diseases cure centre at Tirupathi in Chittoor district ;

(b) whether the Central Government's Financial assistance is forthcoming for the said centre ; and

(c) whether the Tirumala Tirupathi Devasthanam has come up with a sizable donation and recurring grant for the said project?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఎ. మదనమోహన్) :—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

(సి) లేదండి.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:— మంత్రిగారు తిరుపతికి వచ్చినప్పుడు ఈ అంటు వ్యాధి సెంటరుకి సంబంధించి ప్రతిపాదనలు ఉంది కాబట్టి దానిని ఎస్టాబ్లిష్ చేస్తాము అని చెప్పారు. దీనికి ఎస్.వి. యూనివర్సిటీ కూడా కొంత డబ్బు ఇచ్చేదానికి, అసిస్టెన్సు ఇచ్చేదానికి, దేవస్థానం వారు కూడా ఇచ్చేదానికి నిర్ణయం తీసుకున్నారు ఏమైనా దీనిని ఆలోచన చేసి సత్వరమే చేస్తారా?

శ్రీ ఎ మదన్ మోహన్:— నేను కూడా వారికి వ్రాస్తాను. సహాయం చేసేదానికి వారు సిద్ధముగా ఉంటే తప్పకుండా చూస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :— తిరుపతి దేవస్థానం దగ్గర ఇరువైపులా కుష్టు రోగులు వగైరాలు కనబడుతూ ఉంటారు. అది చాల ప్రధాన మైనటువంటి పవిత్ర క్షేత్రము. ఆ కుష్టు రోగులను అందరిని కూడా ఒకచోటకు చేర్చి వారికి ఏదైనా వైద్య సదుపాయము చేసేదానికి మంత్రిగారు ఆలోచన చేస్తారా?

Sri A. Madan Mohan:— Sir, our State is highly endemic so far as the leprosy is concerned and that is why we have been writing to the Government of India and it is also a fact that the Government of India is conscious of the situation. I think, subject to correction, we haveg got a Centre at Tirupathi. We will try and see that such awkward situation does not arise.

Selection of Doctors for Post-Graduate Courses

375—

*2781 Q.- Sri G. Siddaiah (Chiriyam):— Will the Minister for Health and Medical be pleased to state:

(a) the number of doctors selected for Post Graduate Courses n all faculties in medicine from 1972;

(b) the percentage of passes in Post Graduation;

(c) if it is low, the reasons therefor; and

(d) the steps taken for improving the percentage of passes?

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి:—(శ్రీ ఎ. మదన్ మోహన్)

(ఎ) వైద్యశాస్త్రం అన్ని ఫాకల్టీలలోను గల పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులకు 1972-78 నుండి 1977-73 వరకు 2,651 మంది డాక్టర్లను ఎంపిక చేశారు.

(బి) ఉత్తీర్ణులయిన విద్యార్థుల శాతం ఒక కాలేజికి మరొక కాలేజీకి, ఒక ఫాకల్టీకి మరొక ఫాకల్టీకి ఒక ఏడాదికి మరొక ఏడాదికి మారుతూ ఉంటుంది. కాబట్టి ఏకీకృత శాతం తెలుపడానికి వీలుకాదు

(సి) ఫలితాల శాతం తక్కువగా లేదు.

(డి) మొత్తం మీద ఉత్తీర్ణులైన విద్యార్థుల శాతం సంతృప్తికరంగా ఉంది కాబట్టి, దానిని ఇంకా మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని భావించబడింది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు (సిర్పుల్ల):— మంత్రిగారు వివరముగానే చెప్పారు. కాని ఒక్కొక్క ఫాకల్టీకి తేడా ఉంటుంది. ఒక కాలేజీకి మరొక కాలేజీకి తేడా ఉంటుంది. అందు కొరకు సంతృప్తికరంగానే ఉంది కనుక చర్చించ డానికి వీలు లేదు అని అన్నారు. అది ఎమిటో, పెర్సంటేజి ఏమిటో చెబితే సరిపోతుంది కదా ?

Sri A. Madan Mohan :—Sir, there are eight Medical Colleges in the State. The post-graduate courses are available in all these eight Colleges. The number of post-graduate students selected college-wise from 1972-73 to 1977-78 are as follows :

Andhra Medical College and Rangaraya Medical College	..	485
Guntur Medical College	..	447
Osmania, Gandhi and Kakatiya Medical College	.	1285
Kurnool and S. V. Medical Colleges	..	287
		77
Total	..	2581

(శ్రీ ఎం. ఓంకార్ :—సంఖ్య ఇచ్చారు గానీ శాతం చెప్పలేదు.

Sri A. Madan Mohan .—The question is about the post-graduates. I am prepared to say that the results in basic medical sciences are very satisfactory, as the percentage of passes are varied from 50 to 100%, except in a few specialities

Supply of adequate drinking Water to Guntakal Municipality

376—

3936-W—Sri. K. Venkata Ramaiah (Jooty);— Will the Minister for Municipal Administration be pleased to state:

(a) the steps taken for supplying adequate drinking water to Guntakal Municipality basing a population of one lakh; and

(b) if not, whether the Department will take immediate steps

మునిసిపల్ పరిపాలనశాఖామంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు):-(ఎ) గుంతకల్లు మున్సిపాలిటీ వారు రైల్వేలక, వారులకు రోజుకు ఒక్కొక్కరికి 20 గ్యాలెన్ల చొప్పున నీటిని సరఫరా చేసే పథకాన్ని తయారు చేస్తున్నారు.

(బి) సత్వర చర్యగా ఇప్పుడున్న బావిలో రండి రోజుకు 60 నుండి 70 వేల గ్యాలెన్లు అందజేసే ప పుసెట్టును ఏర్పాటు చేశారు. ఆవనరు దగ్గర 4బోరు బావులను కూడా ఏర్పాటు చేశారు.

(శ్రీ కె. వెంకటరామయ్య:— అధ్యక్షా, ఈ గుంతకల్లులో లక్ష జనాభా ఉన్నది. నీటి కోసము చాల యిబ్బంది పడుతున్నారు. ఇప్పుడు తుంగభద్ర కెనాలు ఊరునుంచే పోతున్నది ఆ నీటిని సరఫరా చేసేదానికి గిజర్వాయర్సు కట్టి త్వరలోనే చెయకపోతే చాల ఇబ్బంది అవుతుంది ఒక కోటి 70 లక్షల స్కీము అంటున్నారు దానిలో మనది ఎంత, రైల్వేది ఎంత? దానికి ఏదైనా ఆధారము ఉందా? లేకపోతే ఊరికే ఎండమావులు లాగ ఉంటుందా ?

(శ్రీ వడ్డె నాగేశ్వరరావు — 1976 లో మున్సిపాలిటీవారు రైల్వేవారు కలిసి పథకం ఒకటి తయారు చేసారు.దాని ప్రథమ నివేదిక ప్రకారం తుంగభద్ర హైలెవల్ బ్రాంచి కెనాల్ ఆధారముగా 1 2 మిలియన్ల గాలన్ల నీరు సరఫరా అయ్యే పథకం అది, 1.075 ఎం జి. డి మున్సిపాలిటీవారికి 1.2 ఎం. జి. డి. రైల్వే వారి చొప్పున భాగాల ప్రకారంగా స్కీము తయారు చేశారు. దీనివలన ఒక్కొక్క మనిషికి 20 గేలన్ల చొప్పున 65 వేల జనాభాకి సరిపోయే నీరు లభ్యము అవుతుంది. రెండు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఆ ఖర్చులో రైల్వే వారికి వచ్చే వాటాని మనకు వచ్చే వాటిని సమానంగా వారి వారి కోటాల ప్రకారంగా పంచుకొని ఆ పథకాన్ని పూర్తి చేయాలని తీర్మానం చేసుకొన్నారు. మన ప్రభుత్వానికి ఆ ప్రతిపాదనలు పంపించారు అవి ఏప్రిల్ లో అందినాయి. పరిశీలనలో ఉంది. తొందరలో పూర్తి చేసి ఆ పథకాన్ని శాంక్షన్ చేసి అమలు వరచేదానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. వెంకటరామయ్య :—ఏదైనా బైపాస్ లిమిట్ చెబుతారా? కనీసం వెక్స్ట్ ఇయర్ చేస్తామని అయినా మంత్రిగారు హామీ ఇవ్వాలి.

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :—పరిశీలన చేసిన తరువాత చెప్పవచ్చు. అందులో ఇది కోటి రూపాయల పైన స్కీము. తొందరలోనే వచ్చేదానికి ప్రయత్నం చేస్తాము

Underground Drainage Scheme in Vijayawada Town

377—

*3941—(U) Sri Pothina Chinna (Vijayawada West) :— will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether there is any proposal to execute undergound drainge scheme in VIJayawada town,

(b) if so, the estimated cost of the scheme; and

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వి. నాగేశ్వరరావు);—(ఎ) అవునండి.

(బి, సి) విజయవాడలోని పైపు మార్గానికి తూర్పు వైపున ఉన్న 4 బ్లాకులకు రూ॥7,67 లక్షల అంచనా వ్యయంతో భూగర్భ మురుగు పారుదల పథకం మంజూరు అయింది, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజనీరు శాఖ ఈ పనిని పూర్తి చేసి, ఆ మునిసిపాలిటీకి అప్పగించింది. తూర్పు ప్రాంతంలోని మిగతా మూడు బ్లాకులలోను, పడమటి ప్రాంతంలోని బ్లాకులలోను దర్యాప్తు పనులు చేస్తున్నది,ఆ పనిపూర్తి అయిన వెంటనే దానిని చేపట్టే విషయం పరిశీలిస్తుంది.

శ్రీ పి. చిన్న :—తూర్పు భాగంలో ఎప్పుడు వేశారు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, అది అయిపోయింది కాని ఇప్పుడు మేము పడమర భాగంలో వన్ టౌన్ విషయం అడుగుతున్నాము. అది సర్వే అయిందా? ఎంత కేటాయించారు?

శ్రీ వి. నాగేశ్వరరావు:—తూర్పు భాగంలోని 7 బ్లాకులలో 4 బ్లాకులలో అయింది. ఇంకా 3 బ్లాకులు ఉన్నాయి. వాటిని సర్వేచేసి 48 లక్షల రూపాయలు అంచనా వేశారు. అది పాత అంచనా. కొత్త అంచనా వేయమని ఆదేశాలు ఇచ్చారు. కొత్త అంచనా వేసి తరువాత 1981 లో 6 వ ప్రణాళికలో ఆ పనిచేపడతారు. ఈ 3 బ్లాకులు అయిన తరువాత మిగతావాటి సంగతి తీసుకుంటాము. 6వ ప్రణాళికలో డబ్బు కేటాయించబడింది అప్పుడు గాని తీసుకోడానికి అవకాశం లేదు.

Starting of Godavari Milk Powder Project at Rajahmundry

378—

*3519-Q.—Sri Nallapareddi Sreenivasulreddi (Venkatagiri):— Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether there is any proposal to start the Godavari Milk Powder Project at Rajahmundry;

(b) the estimated cost of the Project;

(c) the production per day;

(d) whether any tenders were called for, for the evil works; and

(e) whether machinery for the said project has been imported?

పశుసంవర్ధన శాఖ మంత్రి (శ్రీ బి. రాందేవ్) :—(ఎ) రాజమండ్రిలో పాల ఉత్పత్తుల కర్మాగారం ఏర్పాటుచేసి విషయాన్ని ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషను ఆలోచిస్తున్నది,

(బి) సుమారు రూ. 7881 లక్షలు.

(సి) ఆ కర్మాగారం రోజుకు సుమారు 2.5 లక్షల లీటర్ల పాలు వినియోగించుకోగలదు. అది రోజుకు 25 టన్నుల పాలపొడి ఉత్పత్తి చేస్తుంది.

(డి. ఇ) లేదండీ. ఆ ప్రాజెక్టును ఖరారు చేయడం కోసం కార్పొరేషను ఆర్థిక వనరులకై చూస్తున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ ఆలోచన ఎప్పటికి పూర్తి అవుతుంది? కార్యక్రమం ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ బి. రాందేవ్ :—ఆపరేషన్ ఫ్లడ్ స్కీములో కూడా పెట్టుకున్నాము. ఎన్. డి. సి. కి కూడా డిపెయిల్సుకు వ్రాసాము. అది ఆపరేషన్ ఫ్లడ్ వప్పుకున్న తరువాత అది రాగలదు.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి (శ్యాంపేట):— ఆర్థిక వనరులకొరకు ఎక్కడ ప్రయత్నం చేస్తున్నారు? ఎప్పుడు వస్తుదని భావిస్తున్నారు?

శ్రీ బి. రాందేవ్ :—ఆపరేషన్ ఫ్లడ్ క్రింద స్కీములు ఉన్నాయి 30,40 కోట్లు కావాలని అనుకుంటున్నాము. ఇది ఇంకా నిర్ణయం కాలేదు. చర్చలలో ఉంది. అందులో ఇది కూడా ఉంది

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనపర్తి) :—దీనికి స్థలం సేకరణ జరిగిందా? స్థలం సేకరణ విషయంలో చాలామంది చిన్నవారి స్థలాలు సేకరించడం జరుగుతోందని చెప్పి ఒక వదంతి వచ్చింది. అది నిజమా?

Sri B. Ramdev :—Sir, that also will be considered. after the funds are made available. 40 acres of land is required for that purpose and that will be considered, after the finances are available. It will be considered. and there is no doubt about it,

Increase of Pension to the Retired Teachers

379—

*2286(U)Q.—Sri Vaddi Rangarao :—Will the Minister for Education be pleased to sate:

(a) whether there is any proposal before the Government to raise the minimum pension being given to the retired teachers from Rs. 45/ to Rs. 100 and

(b) if sos the stage at which the matter stands?

విద్యా శాఖ మంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి):-(ఎ) (బి) లేదండీ. అయితే, ప్రభుత్వేతర పాఠశాలలో పనిచేసి, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ప్రస్తుతం నెలకు చేస్తున్న రూ. 45/-ల పించరును అనువైన విధంగా పెంచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది.

(శ్రీ ఎన్.ఎస్.ఎన్ రెడ్డి (విశాఖపట్నం-2) :—ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న వారికి ఒక రకం పెన్షన్ ప్రభుత్వేతర పాఠశాలలో పనిచేస్తున్న వారికి మరొక రకం పెన్షన్ ఇవ్వడం ఏమిటి? ప్రభుత్వ ఉద్యోగులకు పెంచిన మొత్తములు పెన్షనర్సుకు పెంచలేదు 1963 కంటే ముందు రిటైర్ అయిన వారికి 20 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అందుచేత ఈ రోజుల్లో చాలా కష్టం కాబట్టి ప్రభుత్వం సత్వర చర్య తీసుకొని వారికి న్యాయం చేయాలి. కనీసం 120 రూపాయల పెన్షను ఇస్తామని మంత్రులు ప్రకటనలు చేయడం జరిగింది. ఆ విషయం ఎంత కాలంలో నిర్ణయానికి వస్తారు?

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—గౌరవసభ్యులు చెప్పినట్లుగా ప్రభుత్వోద్యోగులకు ఒక రకమైన పెన్షను, ప్రభుత్వేతర ఉద్యోగులకు మరొక రకమైన పెన్షను ఇవ్వడం జరుగుతున్నది. అసలు చాలా కొద్దిగా 20 రూపాయలు, 25 రూపాయలు పెన్షను ఇవ్వడం జరుగుతున్నప్పుడు కనీసం అందరికి 45 రూపాయలు పెన్షను ఉండాలని ఉద్దేశంతో జూలైలో ప్రభుత్వం ఒక ఆర్డరు పాస్ చేసింది. ఆ తర్వాత కనీసం 100 రూపాయలు అయినా ఉండే అవకాశంకోసం ప్రయత్నం చేస్తున్నాము. ఈ విషయం పరిశీలనలో ఉంది. దానికి 2 కోట్లు రూపాయలు ఖర్చవుతుంది. వనరుల విషయం కూడా ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నాను.

(శ్రీ కె. భాపిరాజు (కైకలూరు): —పూర్వం ఈ పెన్షన్ను గురించి ఉపాధ్యాయులు పెట్టిన ఒక దరఖాస్తులు విద్యా మంత్రిగారికి అందచేశాము. 30 సంవత్సరాలు సర్వీసు చేసిన తరువాత 45 రూపాయలు పెన్షను ఇవ్వడం అంటే చాలా బాధాకరమైన విషయం. ఎందుకు ఇంకా ఆలోచించే పరిస్థితి ఉందో అర్థం కాదు. 5 సంవత్సరాలు చేసిన తరువాత మనం శాసనసభ్యులం 250 రూపాయలు పెన్షను తీసుకుంటున్నాము. కాబట్టి 30 సంవత్సరాలు చేసి రిటైర్ అయిన టీచర్సుకు 45 రూపాయలు ఇవ్వడం న్యాయమా?

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—గౌరవ సభ్యులు చాలా న్యాయమైన ప్రశ్న వేశారు. ఇది తరతరాల నుండి వస్తున్న అన్యాయమైన పరిస్థితి. జాలి ఉంది కాబట్టే అందరికి 45 రూపాయలు చేయడం జరిగింది. ఇంకా వనరులు పరిశీలన చేసుకొని కనీసం 100 రూపాయలు చేయాలని తీవ్రంగా ఆలోచిస్తున్నాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ప్రభుత్వం 45 రూపాయలను కనీసం వంద రూపాయలకు పెంచాలని ఆలోచన చేస్తున్నది, సంతోషం. ఈ తీవ్రమైన ఆలోచన తొందరలో ఆలోచించి వచ్చే ఏప్రిల్ నుంచి అందరికి వంద రూపాయలు ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—వనరులు దృష్టిలో పెట్టుకొని వారు ఉపయోగించిన భాషకన్నా తొందరగా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీమతి జి. ధనలక్ష్మీవతి (నిడుమోలు):—నిత్యావసర ధరలు చుక్కలు అంటుకుంటున్నాయి. అటువంటప్పుడు ఈ 45 రూపాయలతో జీవించాలంటే వారి జీవితాలు చాలా దుర్లభంగా ఉన్నాయి. అందువల్ల కనీసం వంద రూపాయలన్నా ఉంటే గానీ వారు బ్రతకడానికి అవకాశం ఉండదు

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—వారి సూచనలకు ధన్యవాదాలు.

శ్రీ పూల సుబ్బయ్య.—ప్రభుత్వోద్యోగులకు 10 రూపాయలు పెంచారు. ఆ జీవో ఈ పెన్షనుదార్లకు వర్తింపచేయడం లేదు. 1969-73 ఆ లోపల ఉన్న వారికి ఫ్యామిలీ పెన్షను స్కీము వర్తింపచేస్తామని ఇదివరలో చెప్పారు. అది ఏ దశలో ఉంది? దానిని అమలు వర్తింపచేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఆ శాతం ఇన్‌క్రీస్ అనేది ప్రభుత్వోద్యోగులకు వచ్చి మిగతా వారికి రాకపోవడం అన్యాయమని ప్రభుత్వం భావించి పరిశీలన చేస్తున్నది. అతి త్వరలో ఒక నిర్ణయం తీసుకోబడుతుంది లిబరలైజుడు ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వడం లేదు. ఆ స్కీము 1972 కంటే ముందు రిటైర్ అయిన వారికి కూడా వర్తింపచేయాలన్న మాట చాలామంది చెబుతున్నారు. అయితే లా డిపార్టుమెంట్ వారు ఏమన్నారంటే ఏదైనా ఒక ఆర్డరు పాస్ చేస్తే రెట్రాస్పెక్టివ్ ఇవ్వడానికి అవకాశం లేదు అన్నారు. అది మళ్లీ పునరాలోచన చేయమని చెప్పాము. వాళ్లకు కూడా న్యాయం జరిగేందుకు చర్య తీసుకుంటాము

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :—పెన్షను డిమాండులో ఏమి ప్రస్తావించారంటే ఉపాధ్యాయులకు లిబరలైజుడు పెన్షను 1-474 నుంచి అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం అంగీకరించింది కాబట్టి ఒక నూరు రూపాయల పెన్షను ముందు ఇచ్చి తరువాత గ్రేట్యుటీ సెటిల్ అయిన తరువాత అమలు చేస్తే బాగుంటుంది. మంత్రిగారు దీనిపై ఏమి చెబుతారు?

Before finalising that issue about the liberalised pension, will the Minister assure that the minimum of Rs. 100 will be given for the teachers according to the commitment made by the Government ?

8-50 a.m. శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—సరయినటువంటి న్యాయము చేస్తామని మనవి చేస్తున్నాను.

(L.A(.Q. No. 380—*1835 was not put)

Mr. Speaker .—Next question 381—The Minister for Co-operation.

(The Minister for Co-operation was not present in the House)

(శ్రీ పూల సుబ్బయ్య:—ఇప్పటికి ఇది ఒకసారి కాదు, పలుపర్యాయములు ఇలా జరిగింది. తమరి పర్మిషను తీసుకున్నారా? అసలు ఈ ప్రశ్న ఎవరు అన్సరు చేయాలి, నాధుడు ఎవరు?

(శ్రీ యం. వెంకయ్యనాయుడు —రాష్ట్ర ప్రభుత్వం ఎలాగ ఉందో ఈ పరిస్థితిని బట్టి అర్థమవుతోంది.

Sri Bhattam Sriramamurthy (Parawada):—The House is very helpless now. Under your auspices we cannot be reduced to this position.

Mr. Speaker:—Yes; I am taking a very serious view of this.

Sri M. Venkaiah Naidu (Udayagiri):—This is not the firsrt time that such a situation has arisen. This has happened a number of times. The Minister concerned should be present.

Mr. Speaker:—Yes; I understand the seriousuess of this.

(శ్రీ పూల సుబ్బయ్య:—ఈ ప్రశ్న విషయం చెప్పండి.

Mr. Speaker:—Leave it to me....

(శ్రీ పూల సుబ్బయ్య:—ఇది మా హక్కులకు సంబంధించినది. ఒకసారి కాదు. మూడు నాలుగు సార్లు ఇలాగ జరిగింది.

The House should not be helpless.

Mr. Speaker:—I agree with you. I am prepared to protect your rights.

(శ్రీ పూల సుబ్బయ్య: - ఇది సీరియస్ మేటర్ .....

Mr. Speaker:—I understand the seriousness of the situation.

Sri M. Venkaiah Naidu:—The Hon'ble Speaker is understanding but the Cabinet is not understanding.

Mr. Speaker:—I will see that it is properly made to understaud I will see that proper action is taken.

Forcible Collection of Rs. 10 from the Cotton Growers by the Chairman of Market Committee of Bhainsa

382—

5939-R Q Sri M. Venkaiah Naidu:—Will the Minister for Marketing be pleased to state:

(a) whether the Cotton Growers of Mudhol taluk represented to the Government regarding unauthorised and forcible collection of Rs 10 for every cart—load of cotton by the Chairman of the Market Committee of Bhainsa;

(b) if so, whether any enquiry was conducted;

(c) the findings of the enquiry;

(d) the total amount alleged to have been collected: and

(e) the steps taken for recovery of the money collected?

మార్కెటింగుశాఖామంత్రి (శ్రీ యం. ఎస్.వి ప్రసాదరావు):—

(ఎ) మధోల్ తాలూకా ప్రతి ఉత్పత్తిదారులు ఎవరూ అట్టి అభియోగము చేయలేదు. అయితే బైన్సాకు చెందిన శ్రీ పి చిన్నన్నగారు అట్టి అభియోగము చేసి ఉన్నారు.

(బి) విచారణ చేయబడింది.

(సి) ఆదిలాబాదు కలక్టరు అధ్యక్షతన ఆదిలాబాదు ప్రతి ఉత్పత్తిదార్ల సహకార స్పిన్నింగు మిల్స్ లిమిటెడ్ పేరిట ఒక సంస్థ స్థాపించబడింది. మిల్లు కొరకు పత్తి ఉత్పత్తిదారులు వాటా ధనము రూ 45 లక్షలు ప్రతి ఉత్పత్తిదారుల నుండి ఆదిలాబాదు జిల్లాలోని మార్కెట్ యార్డు లోనికి వచ్చే బండి ఒకటికి రూ. 20 చొప్పున, లారీ ఒకటికి రూ 100 చొప్పున వసూలు చేయాలని ఆ సంస్థ 24-9-1975న నిర్ణయించింది ఈ వసూలు స్పిన్నింగు మిల్లు ప్రతినిధుల ద్వారా చేయబడింది. మార్కెటు కమిటీల చైర్మన్లకు ఎవరికీ ఈ వసూళ్ళతో సంబంధములేదు. కాని అదే సంవత్సరం, అనగా 1975 డిశంబరులో శ్రీ గడ్డన్న గారి అధ్యక్షతన మధోల్ తాలూకా సంక్షేమ సంస్థ స్థాపించబడింది. దాని అభివృద్ధి కార్యక్రమాలకుగాను బైన్సా మార్కెటు యార్డులో ఈ స్పిన్నింగు మిల్లు వసూలు చేసిన మొత్తములో సగము కలక్టరు గారి అనుమతితో తీసుకోవడము జరిగింది.

(డి), (ఇ) ఆదిలాబాదు ప్రతి ఉత్పత్తిదార్ల సహకార స్పిన్నింగు మిల్లు సంస్థ, మధోల్ తాలూకా సంక్షేమ సంస్థ-ఈ రెండూ కూడా సహకార సంస్థలే అయినందువల్ల సహకార సంస్థల రిజిస్ట్రారును వివరాలు అడగడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—ఆన్సరు సరిగా రాలేదు. తమరు దయచేసి (సి), (డి) (ఇ) చూడండి. "విచారణలో తేలిన విషయాలు ఏమి. మొత్తము ఎంత సొమ్ము వసూలు చేసినట్లు ఆరోపించబడింది, వసూలు చేసిన ధనము రాబట్టుకోవడానికి తీసుకున్న చర్యలేమిటి?" అని చెప్పి సహకార సంఘాల రిజిస్ట్రారు గారి దగ్గర నుంచి ఇన్‌ఫర్ మేషను కోరబడింది అన్నారు. అదటండీ సమాధానం !

మిట్టగు స్పీకరు :—ఆదిలాబాదు జిల్లాలోని మార్కెటు కమిటీల చైర్మన్లు ఎట్టి వసూలు చేయలేదు .....

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—(డి) అండ్ (ఇ) చూడండి.

Mr. Speaker:-What is the revised answer the Minister has read?

శ్రీ యం. యస్. వి ప్రసాదరావు:—రెండు సంస్థలు స్థాపించారు. వారు వసూలు చేశారే తప్ప మార్కెటు కమిటీకి ఏమీ సంబంధములేదు.

శ్రీ యం వెంకయ్యనాయుడు:—ఎవరు వసూలు చేశారు అన్నది సమస్య ఇప్పుడు మార్కెటింగు కమిటీ చైర్మన్‌గారున్న వ్యక్తి మధోల్ వెల్‌ఫేర్ ఫండు అనే పేరుతో వసూలు చేశారని మంత్రిగారు ఒప్పుకున్నారు. మధోల్ తాలూకా వెల్‌ఫేర్ కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్ అవునా కాదా అన్నది గవర్న్ మెంటు యొక్క కన్సర్న్డ్ కాదా? They must collect the information and present it to the House.

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు:—మార్కెటు కమిటీ చెర్మెన్ వసూలు చెయలేదు. మధోల్ తాలూకా సంజెమ సంస్థ అభ్యర్థుడుగా మిల్లు సిబ్బంది ద్వారా వసూలు చేయడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు —మార్కెటు యార్డులోకి వచ్చే వాటి నుంచి బైటవారు వసూలు చేస్తే ఎవరయినా పే చేస్తారా?

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు:—కలెక్టరుగారి ఉత్తరవు, కలెక్టరు గారు అలా చేశారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—ఈ మధోల్ తాలూకా సంజెమ సంఘం రిజిస్టరు చేయబడిందా - కోపరేటివ్ ఇనిస్టిట్యూషన్ క్రింద.....

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు:—రిజిస్టరు చేయబడింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు నా దగ్గర కొన్నిరసీదులు ఉన్నాయి.

మిస్టరు స్పీకరు:—మీకు కావలసిన ఇన్ఫర్‌మేషన్ ఏమిటి?

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—వసూలు చేసిన డబ్బు వివరము ఎంత అంటే కోపరేటివ్ రిజిస్ట్రారుకు వ్రాశాము అన్నారు. నేను ప్రశ్న వేసిన తరువాత కోపరేషన్ డిపార్టుమెంటు నుంచో, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు నుంచో, ఎండోమెంట్సు డిపార్టుమెంటు నుంచో తెచ్చుకొని ఉండాలి కదా!

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు:— మొత్తం వసూలు అయినది రూ. 4.64 లక్షలు. సహకార సంస్థ మిల్లు తరపున మొత్తం వసూలు అయినది. అందులో మధోల్ తాలూకా సంస్థకు చెరినగం వచ్చింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—మధోల్ తాలూకా వెల్‌ఫేర్ బోర్డు వారికి డబ్బు కలక్టు చేయడానికి అధికారం ఎవరు ఇచ్చారు?

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు:—కలక్టరు గారు ఇచ్చారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—కలక్టరుగారు ఎవరండీ ఇవ్వడానికి! నాకు అర్థం కావడంలేదు.

శ్రీ యం. యస్. వి. పరిసాదరావు :—రెండు సహకార సంస్థలు రిజిస్టరు చేయించారు.

Sri M. Venkaiah Naidu:—Collection can be voluntary, not by force. This is done in the market yard, ప్రతి రోజు మూడు వేల బండ్లు మార్కెటు యార్డులోకి వస్తూ ఉంటే వచ్చిన ప్రతి వారు రు. 10 లేక రు. 20 ఇస్తున్నారు. ఒకటి ఆదిలాబాదు కాటన్ గ్రోయర్స్‌కి చెందవలసినది. ఇంకొకటి మధోల్ తాలూకా వెల్ ఫేర్‌కు చేరవలసినది అని చెప్పారు. వీరికి ఆధరైజేషను లేదు. వారు బలవ తముగా ఎట్లా వసూలు చేస్తారు ? రైతులు రిపర్సిజెంటేషన్ చేశారా ?

శ్రీ యం. యస్. వి. పరిసాదరావు :—బలవంతముగా చేయలేదు. అందరి అనుమతి మీదే ఈ కమిషన్ ఏజెంట్సు, వ్యాపారస్తులూ అందరూ కలిసి చేసుకొన్న వ్యవహారం.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—శ్రీ చిన్నన్న గారి నుంచి రిప్రజెంటేషన్ వచ్చింది అన్నారు ఆ రిప్రజెంటేషన్‌లో వారు దీనికి ఆధరైజేషను లేదన్నారు. అసలు రిజిస్టరు బాడీ కాదు, ఈ డబ్బు ఎక్కౌంట్సు చూపించడం లేదు. ఇదంతా వారి దృష్టికి తేబడిందా అని, స్పష్టముగా అడిగారు రు. 15 లక్షలు వసూలు చేశారని వీరు అన్నారు. దాని మీద మార్కెటింగ్ డిపార్టుమెంటు డైరెక్టరుగారి చేత విచారణ జరిపించారా, జరిపిస్తే వారి నివేదికలో వచ్చిన అంశాలు ఏమిటి ?

శ్రీ యం. యస్. వి. పరిసాదరావు :—మధోల్ తాలూకా సంక్షేమ సంస్థ 1975 డిశంబరులో స్థాపించబడింది. 1-8-1977 న సహకార సంస్థగా నమోదు చేయబడింది. రిజిస్ట్రారు గారికి 13-12-1978 ఉత్తరం వ్రాయడం జరిగింది. 13-3-1979 న రిమైండరు కూడా ఇచ్చారు. వారికి వ్రాసిన వివరాలు ఏమనగా:

సెప్టెంబరు 1975లో ఆదిలాబాదు కలక్టరు అధ్యక్షతన ఆదిలాబాదు ప్రతి ఉత్పత్తిదార్ల సహకార స్పిన్నింగుమిల్సు అని డిశంబరు 1975న మధోల్ తాలూకా సంక్షేమ కమిటీ అని రెండు సహకార సంస్థలు స్థాపించబడ్డాయి. స్పిన్నింగు మిల్సు కొరకు ప్రత్తి ఉత్పత్తి దారుల నుంచి వాటా ధనం పోగు చేయడానికి ఆదిలాబాదు జిల్లాలోని ప్రత్తిమార్కెట్ యార్డుకు వచ్చిన బండి నుంచి రు. 20 చొప్పున, లారీ నుంచి రు. 100 చొప్పున కమిషన్ ఏజెంట్సు ద్వారా వసూలు చేశారు. ఈ మొత్తంలో బైన్సా మార్కెట్ యార్డులో వసూలు అయిన నిధి నుంచి భగం రొక్కం మధోల్ తాలూకా సంక్షేమ కమిటీ తీసుకోవడం జరిగింది ఈ రెండు సహకార సంస్థల లెక్కలు పద్దులు ఆడిట్ ఆయినాయా ? అయితే లోపాలు ఏమైనా ఉన్నాయా ? వసూలు చేయబడిన మొత్తం ఎంత ? ఎక్కౌంట్ పుస్తకాలలో వ్రాయబడ్డాయా ? దుర్వినియోగం అయి ఉంటే తీసుకున్నా, లేక తీసుకోదలచిన చర్య ఏమిటి ? ఆదిలాబాదు ప్రత్తి ఉత్పత్తి దారుల సహకార స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ మార్కెట్ యార్డ్ నుంచి వాటా

ధనం 45 లక్షల రూపాయలు వసూలు చేయడానికి కలెక్టరు అధ్యక్షతన సమావేశం అయి ఈ నిర్ణయాలు తీసుకొన్నారు. ఈ విషయాలన్నీ రిజిష్ట్రారు గారిని అడగడం జరిగింది

(శ్రీ) బి. నిరంజనరావు :—కలెక్టరు ఆర్డర్స్ టేబుల్ మీద పెట్టండి Is the Collector competent? A copy of the Collector's order's may be placed on the table of the House 9-00 a.m.

మిస్టర్ స్పీకర్ :—కలెక్టరు యిచ్చిన ఉత్తరువులు టేబిల్ మీద పెడతారా?

(శ్రీ) ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు :—పెట్టమంటే పెడతాను.

(శ్రీ) ఎమ్ వెంకయ్యనాయుడు :—డిప్యూటి డైరక్టర్ ఆఫ్ మార్కెటింగ్ హైదరాబాద్ వారు డి.డి ఎమ్. 246/78 1887లో డేటెడ్ 27-10-78 ఒక రిపోర్ట్ యిచ్చారు. దాని మీద ఎంక్వయిరి జరిపి ఆ రిపోర్ట్ యొక్క వివరాలు తెలపిస్తారా?

(శ్రీ) ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు :—చదువుతాను. ఫిర్యాదులు పెట్టిన దానికి ఆయన యిచ్చిన సమాధానాలు. ఎమర్జన్సీ పరిస్థితుల సహకారంతో (శ్రీ) గడ్డన్నగారు ముధోలు తాలూకా సంక్షేమ నిధికి ప్రతి ఉత్పత్తి దారుల కుంచి బలవంతంగా బండికి 10 రూపాయల చొప్పున మొత్తం 15 లక్షల రూపాయలు వసూలు చేశారని మొదటి ఫిర్యాదు. దానికి ఆయన యిచ్చిన సమాధానం: గడ్డన్న ముధోల్ తాలూకా కమిటి అనబడే సహకార సంస్థకు అధ్యక్షులు. వారు వసూలు చేసిన మొత్తం ఎంతో తెలియదు. సహకార సంస్థల రిజిష్ట్రారు గారిని వివరాలు అడగడం జరిగింది. ముధోల్ తాలూకా సంక్షేమ కమిటి గని, ట్రస్ట్ గాని ఏర్పడలేదని ఆయన ఫిర్యాదు. ముధోలు తాలూకా సంక్షేమ కమిటి సహకార సంస్థగా 810/77 నంబరుతో 8-8-77న నమోదు అయింది మార్కెట్ కమిటి చట్టం క్రింద చైర్మన్ అద్దె వసూలు చేయుటకు అవకాశం లేదు. నిజమే. అయితే గడ్డన్నగారు మార్కెట్ కమిటి చైర్మన్‌గా గాక ముధోల్ తాలూకా సంక్షేమ కమిటి అధ్యక్షుల హోదాతో చేయడం జరిగింది. ఆ డబ్బు వసూలుకు అనుబంధ నియమావళి తయారుకాలేదు. ముధోలు తాలూకా సంక్షేమ కమిటి పొందుపరచిన అనుబంధ నియమావళిలో విరాళాలు పోగు చేయడానికి అవకాశం వున్నది. వసూలు కాబడిన మొత్తం 15 లక్షల రూపాయలు ఏ బ్యాంక్‌లో వేయకుండా గడ్డన్నగారి వద్దనే ఉండిపోయినాయి. వసూలు చేయబడిన మొత్తం యిదమిద్దంగా తెలియదు. బ్యాంకులో ఖాతా తెరవడానికి అనుబంధ నియమావళి తయారు చేయుటకై ఒక సబ్ కమిటి వేశారు. ఆ సబ్ కమిటి 24-4-77వ రద్దు అయింది. ఆదే రోజున ట్రెజరర్ రాజీనామా యివ్వడం జరిగింది. వారి స్థానంలో (శ్రీ) దిగంబరరావు మహా చెట్టియార్ ఎన్నికయ్యారు. 2-6-77న ఒక లక్ష రూపాయలు ప్రథమంగా బ్యాంక్‌లో జమకట్టబడింది. ఆ నిధి నుంచి ముధోల్ తాలూకా సంక్షేమానికై ఒక్క రూపాయి కూడ వినియోగం కాలేదు.

(శ్రీ పూల సుబ్బయ్య :—ఆయన చదువుతున్న సమాధానం అంతా అర్థం అయింది.

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎం. ఎస్. వి. ప్రసాదరావు :—సర్, మంటున్నారు చదువుతున్నాను. పోస్ట్‌పోన్ చేయవలసిన అవసరం లేదు. వసూళ్ళ ఖర్చులకు సంబంధించిన వివరాలు సహకార సంస్థ రిజిస్ట్రార్‌గారికి తెలియాలి. అయితే మా దర్యాప్తు ప్రకారం వసూలు అయిన మొత్తం 75-76లో రు. 1.27 లక్షలు. 76-77లో రు. 3.37 లక్షలు, 77-78లో ఏమీ వసూలు చేయలేదు. మొత్తం రు.4.64 లక్షలు. కొన్నికొన్ని పంచాయితీలలో ఆదిలాబాద్ పర్యవేక్షణ ఉత్పత్తిదారుల సహకారమిల్స్‌వారు ముధోల్ తాలూకా సంస్థేమ కమిటీ వారు బండి కి 10 రూపాయలకు మారుగా 20రూపాయలు వసూలు చేశారుఅని అభియోగం. దానికి సమాధానం అదిలాబాద్ ప్రతిష్ఠ ఉత్పత్తిదారుల సహకార మిల్స్ వారు మాత్రం బండి కి 20 రూపాయలు చొప్పున అదిలాబాద్ జిల్లా మార్కెట్స్ అన్నిటిలోను వసూలు చేశారు. భైంసా మార్కెట్‌లో ఆ విధంగా వసూలు అయిన మొత్తంలో సగం ముధోలు తాలూకా సంస్థేమ కమిటికి యివ్వడం జరిగింది. వారు యిచ్చిన రసీదులలో సంతకాల స్టాంపులు, క్రమ సంఖ్య నంబరు రిజిస్ట్రేషన్ నంబరులు సరిగా లేవు అని, ముధోలు తాలూకా సంస్థేమ కమిటీ వారు ఏ సొమ్ము వసూలు చేయలేదు కొన్ని రసీదులలో పొ పాట్లున్న మాట నిజమే ముధోలు తాలూకా సంస్థేమ కమిటి తరపున యిచ్చిన రసీదులలో గడ్డన్నగారి పేరు క్రింద మార్కెట్ కమిటి అధ్యక్షులు అని పొరపాటున వ్రాయడం జరిగింది. భైంసా మార్కెట్‌లో 50 కె.జి.ల కన్న తక్కువ బరువు గల ప్రతి మీద ముధోలు తాలూకా సంస్థేమ కమిటి వారు 5 రూపాయలు వసూలు చేశారని, భైంసా మార్కెట్‌లో కూడ 50 కె. జి. ల కన్న తక్కువ బరువు గల ప్రతి మీద 5 రూపాయల చొప్పున ఆదిలాబాద్ ప్రతిష్ఠ ఉత్పత్తిదారుల సహకార మిల్స్ సంస్థ మాత్రం వసూలు చేసింది. ఇట్లా వసూలు అయిన మొత్తంలో సగం ముధోలు తాలూకా సంస్థేమ కమిటికి యివ్వడం జరిగింది.

(శ్రీ యమ్. వెంకయ్యనాయుడు:— ముధోల్ తాలూకా వెల్‌ఫేర్ కమిటి వారు 10 రూపాయలు మాత్రం వసూలు చేస్తున్నారు. వెల్‌ఫేర్ ఫండ్ 20 రూపాయలు వసూలు చేయలేదు అన్నారు. 20 రూపాయలు వసూలు చేసి నట్లుగా నా దగ్గర రసీదులు ఉన్నాయి.

(శ్రీ ఎమ్. ఎస్.వి. ప్రసాదరావు:— 20 రూపాయలు వసూలు చేశారు. అందులో సగం సహకార మిల్లుకు వెళ్ళింది. సగం సంస్థేమ కమిటికి వచ్చింది.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు;— సంస్థేమ కమిటివారు వసూలు చేసి అదిలాబాద్ కోఆపరేటివ్ కాటన్ మిల్స్ సొసైటి వారికి ఎందుకు యిస్తారు? డిస్ట్రిక్ట్ కమిటి 1978లో ఏమి వసూలు చేయలేదని తమరి దగ్గర ఉన్న లెక్కల

ప్రకారం. నా దగ్గర రసీదులు ఉన్నాయి. 77–78లో వసూలు చేసినట్లుగా ఫోటోస్టేట్ కాపీస్ రసీదులు ఉన్నాయి కొన్ని దగ్గర సంతకాలు ఉన్నాయి కొన్ని దగ్గర సంతకాలు ఉండడంలేదు. కొన్ని దగ్గర ముందు ఎమౌంట్ వెశారు. కొన్ని దగ్గర ఎమౌంట్ కొట్టేశారు. వారి దగ్గర వచ్చిన సమాచారం బట్టి చాల డిస్‌క్రిపెన్సిస్ ఉన్నాయి. వారు యిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం కాంట్రడిక్టరీస్ ఉన్నాయి. ఈ వ్యవహారంలో దాదాపు .5 లక్షల రూపాయలు ఎమౌంట్ కాజెక్టు చేయడం, బ్యాంకులో డిపాజిట్ చేయకపోవడం జరిగిఉన్నది ఈ వ్యవహారం మార్కెట్ కమిటి వారిదా? కోఆపరేటివ్ డిపార్టుమెంట్ వారిదా? ఈ విషయాలన్నిటిని కూలంకషంగా తేల్చడంకోసం సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరి జరిపిస్తారా? హౌస్ కమిటీని నియమిస్తారా? రు 15 లక్షలు చిన్న మొత్తం కాదు.

శ్రీ ఎమ్. ఎస్ వి ప్రసాదరావు :—ఇది కోఆపరేటివ్‌కు సంబంధించిన విషయం. రిజిస్ట్రారుగారికి వ్రాయడం జరిగింది. వారి నుంచి రిపోర్టురాగానే ఆన్ని వివరాలు కావాలంటే యిస్తాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : మూడు నెలలు అయింది. ఇప్పుడు రిపోర్టు రావడం ఏమిటి?

శ్రీ ఎం.ఎస్.వి. ప్రసాదరావు :—మేము రిమైండర్ యిచ్చాను. మా డిపార్ట్‌మెంట్‌కు ఏమి సంబంధంలేదు. కో ఆపరేటివ్ సంస్థలు అవి. వారే చేయాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— వారి డిపార్టుమెంట్‌కు న్యాయంగా సంబంధం లేదు. మార్కెటింగ్ యార్డులో జరుగుతున్నది కాబట్టి దాని యొక్క అనుమతితో, దాని యొక్క అధికారాన్ని ఉపయోగించుకుని ఈ రెండు సంస్థలు జిల్లా కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్, ముధోల్ తాలూకా సంతేమ సహకారసంఘం ఇలాంటి సహకార సంఘం మేము ఇంతవరకు చూచినట్లు కూడ మాకేమి గుర్తులేదు ఎలాంటి బైలాస్ ఉన్నాయి. ఒకతాలూకా సహకార సంఘం అని రిజిస్టర్ చేయబడింది. దానిని యిందులో సగం డబ్బు కేటాయించబడింది. ఈ రెండు కార్యక్రమాలు ఆ జిల్లా వ్యాప్తంగా మార్కెట్ యార్డులో కొనసాగినప్పుడు దానికి వారు యింత పెద్ద సమాధానం యిచ్చినప్పుడు ఈ రెండింటి గురించి వారు యిచ్చిన లెక్కలలో గందరగోళం కనపడుతున్నప్పుడు వెంటనే రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ ద్వారా ఒక స్పెషల్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేసి ఈ రెండు సహకార సంఘాల పనితనాన్ని రిజిస్ట్రేషన్ అయిననాటి నుంచి ఈనాటివరకు దానికి సంబంధించిన డబ్బును, చేసిన ఖర్చును, చేసిన కార్యక్రమాలు పరిశీలింప చేస్తారా ప్రభుత్వం తరపున?

శ్రీ ఎం. ఎస్. వి. ప్రసాదరావు :—ఆర్.సి ఎస్.ను మేము అవే ప్రశ్నలు అడిగాము. ఇంకా రిపోర్టు రాలేదు. చదివి వినిపించాను. ఈ రెండు సహకార సంస్థల లెక్కల పద్దులు ఆడిట్ అయినాయా, అయితే లోపాలు ఏమి ఉన్నాయి? వసూలు చేయబడిన మొత్తం అంతా ఎకౌంట్ పుస్తకాలలో వ్రాయబడ్డాయా? దుర్వినియోగం అయింది అంటే తీసుకొన్న తీసుకోదలచుకున్న

చర్యలేమిటి మొదలైనవన్నీ అడిగాము, ఇంకా రిపోర్టు రాలేదు, వచ్చిన వెంటనే చూస్తాము.

(శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :—తమరు కోఆపరేటివ్ మంత్రిగారికి ఆదేశం యిస్తే వారు సహకరించి తీరుతారు.

Mr. Speaker :—I will ask him.

(శ్రీ సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—వలంటరీ వసూలు కాదు. వలంటరీ స్వరూపం యిచ్చి మార్కెటింగ్ యార్డ్సులో ఆ చైర్మన్ గారి అధికారం అనధికారికంగా ఉపయోగించి విపరీతంగా వసూలు చేయడం అనేది వ్యవసాయదారుడి మీద కొయర్సివ్ వసూలు క్రింద వస్తుంది. కాకపోతే మార్కెట్ యార్డులో జరగడానికి అవకాశంలేదు. ఏ రూల్ ప్రకారం ఏ ప్రొవిజన్ ప్రకారం, ఏ పద్ధతి ప్రకారము చేయడానికి వీలులేదు. ముందు మార్కెటింగ్ యార్డులో జరగకుండా ఆపు చేసి ఎక్కడో ఆపరేట్ చేసుకోమని డైరక్షన్ యిస్తారా?

10 a.m. మిస్టర్ స్పీకర్:— ఆ మార్కెటింగ్ యార్డు వారికి మీరు ఇన్‌ఫార్మ్ చేయవచ్చు.

(శ్రీ ఎం.యస్.వి. ప్రసాదరావు:—ఇప్పుడు జరగడం లేదు. మార్కెటింగ్ యార్డువారుగాని, యీ డిపార్టుమెంటు సిబ్బందిగాని ఎవరూ దానిని వసూలు చేయలేదు ఎవరెవరు వసూలు చేశారో ఆ రిపోర్టులో వుంది. కావాలంటే నేను చదివి వినిపిస్తాను.

Sri M. Venkaiah Naidu:— The Chairman of the Marketing Committe is the Chairman of the Taluk Welfare Committee. లోపలకు వచ్చే ప్రతి బండి వద్ది రు. లు అంతంటే ఎక్కువ యివ్వకపోతే లోపలకు రావడానికి వీల్లేదు.

మిస్టర్ స్పీకర్:— మార్కెటింగ్ యార్డులో యిట్లా చేయవద్దు అని ఆయన చెప్పగలరుగాని. బయట జరిగిన దానికి ఎట్ల చెబుతారు?

Sri M. Venkaiah Naidu:—Collections were made even inside the yard. What had happened to the collections made ?

(శ్రీ ఎం యస్.వి ప్రసాదరావు:— ఇప్పుడు అట్లా జరగడం లేదు.

(శ్రీ పూల సుబ్బయ్య:—4 లక్షల 64 వేల రూపాయలు వసూలయిందని వారు అంగీకరించారు ఇంకా ఎంత అయిందో చెప్పలేము, ఆడిట్ అయిందా అంటే, కాలేదు. ఎవరివద్ద యీ డబ్బు వుంది? వాడివద్దనే, అంటే యీ మొత్తం మిసప్రాప్రియేట్ అయినట్లెగదా.

Mr. Speaker:—He has got the dual capacity. He was the Chairman of the Marketing Committee and the Welfare Committee.

(శ్రీ పూల సుబ్బయ్య:— డ్యూయెల్ కెపాసిటీ వున్నప్పటికి, ఆయన కలెక్ట్ చేసింది ఆ కెపాసిటీలో, ఆ డబ్బు ఆయన వద్ద పెట్టుకోవడం క్లియర్‌గా వయొలేషన్ ఆఫ్ రిరూల్స్, అది మిసప్రాప్రియేషన్ అవుతుంది. ప్రజలనుంచి డబ్బు వసూలు చేశారు, అది ఎకౌంట్ చెప్పలేదు...

Mr. Speaker: - So far as the Marketing Minister is concerned, he can direct that no funds should be collected in the Market yard.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :— ఆ ఎక్స్‌పెన్షన్ చాలా అన్యాయం. నేను ఇక్కడ కూర్చుని లోపలికొచ్చే ప్రతివారూ పదిరూ. లు కట్టాలి అని వసూలు చేస్తుంటే, అది అన్యాయం కాదా.

Mr. Speaker: —He must direct the Marketing Committee Chairman not to collect.

Sri M. Venkaiah Naidu : —What is the action you are going to take in regard to the collections already made.

Sri P. Subbaiah : —Prima facie case is there. Why should you not proceed against him and consider appointment of a house Committee or entrusting the matter to C. B. , CID?

(శ్రీ) ఎం. యస్.వి. ప్రసాదరావు: — కోఆపరేటివ్ వారు చూస్తున్నారు...

Mr. Speaker:- Why do not you enquire the whole affair by an officer of your Department whether the collections were made out side or inside the Market Yard.

(శ్రీ) ఎం. ఎన్. వి. ప్రసాదరావు :—డెప్యూటి డైరెక్టరు ఎంక్వయిరీ చేశారు. ఆ రిపోర్టు మీకు నేను చదివి వినిపించాను.

(శ్రీ) సిహెచ్. జంగారెడ్డి :-అధ్యక్షా, సి.బి.సి.ఐ డి.తో ఎంక్వయిరీ చేయించమని మేము అడుగుతూ వుంటే గవర్నమెంటు అఫీషియల్స్‌తో చేయించమని మీరు ప్రాంప్టు చేస్తే ఎట్లా ?

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :—వారు డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ద్వారా ఎంక్వయిరీ చేయిస్తారు. నేను కోఆపరేటివ్ సొసైటీస్ నైడు నుంచి ఒక సీనియర్ ఆఫీసర్‌ను పంపించి ఎంక్వయిరీ చేయిస్తాను.

Sri M. Venkaiah Naidu:—Entire records may be seized before the enquiry.

Sri N. Amarnath Reddy : -We will take all necessary precautions.

నేను చూస్తాను అది ఎంతవరకు వీలవుతుందో.

Sri K. Govinda Rao : —There appears to be some mis-appropriation, Why are you hesitating to have a probe by the C.B. C.I.D. దయచేసి, మామూలు డిపార్టుమెంటల్ అఫీషియల్స్‌తోగాక, సి. బి. సి. ఐ. డితో ఎంక్వయిరీ చేయించడం మంచిది.

Sri M. Venkaiah Naidu:—It is fair to order for C.B. C.I.D. enquiry.

(శ్రీ) ఎం. వి. ఎస్. ప్రసాదరావు :— వారు చెప్పినట్లుగా, ఆ రిపోర్టు వచ్చిన తరువాత, అప్పుడు మనం అది చేయించవచ్చు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముధోల్):—ఒకలక్ష రూపాయలు బ్యాంకులో జమ చేశారు అన్నారు. తతిమ్మా మూడు లక్షల చిల్లర ఎక్కడ వున్నది?

Mr. Speaker: -That is what they are going to enquire.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—తతిమ్మా డబ్బు ఆయనవద్దనే వున్నట్లుగదా.

మిస్టర్ స్పీకర్ :—అది మనం ఇప్పుడు ఎట్లా చెప్పగలము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—ఒక లక్ష జమ చేశారు. తతిమ్మా మొత్తం చెయ్యలేదు అంటే, అది అయన వద్ద వున్నట్లేగదా.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—వారి ఆన్ ఫర్ మేషన్ ప్రకారమే 4 లక్షల 64 వేలు వసూలు అయి వున్నది ఫండమెంటల్ కొశ్చెను - ఆ డబ్బు ఎవరివద్ద వుంది ? లేపు వారు మేం కలెక్టు చెయ్యలేదు అని అంటే అప్పుడేం చెయ్యాలి ? కలెక్టు చేశాము అని ఉన్నప్పుడు ఆ డబ్బు ఎక్కడ వుంది? ఆ విషయం చెప్పాలి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—4 లక్షల 64 వేలలో ఒక లక్ష రూపాయలు జమచేసినట్లుగా వారు అంగీకరిస్తున్నారు తక్కిన మొత్తం ఎక్కడవుందో చెప్పాలి.

శ్రీ ఎం.వి.యస్. ప్రసాదరావు :—ఇప్పుడు చెయ్యబోయే ఎంక్వయిరీలో ఆ విషయం తేలుతుందిగదా.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:-అధ్యక్షా, ఇప్పుడే చీఫ్ మినిస్టర్ గారు వచ్చారు. ఇది చాలా పెద్ద మొత్తం, నాలుగు లక్షల అపహరణ జరిగింది. ముఖ్యమంత్రి గారు దీనిపై సి. బి. సి.ఐ.డి ద్వారా ఎంక్వయిరీ చేయించడానికి ఆర్డర్ చేస్తారా ? ఇది చాలా తీవ్రమైన విషయం.

మిస్టర్ స్పీకర్ :—ఎంక్వయిరీ చేయించడానికి రిజిస్ట్రార్‌ను పంపుతామని వారన్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, తమరు దయచేసి మా పాయింట్ అర్థం చేసుకోవాలి. మేము 14 లక్షలు అంటున్నాం, వారు 4 లక్షల చిల్లర అంటున్నారు దయచేసి, ముఖ్యమంత్రిగారు సి.బి.సి ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేయించండి, అన్ని విషయాలు క్లియర్ అవుతాయి

శ్రీ డి. చినమల్లయ్య (ఉదుర్తి) :—ఆ నాలుగు లక్షల మొత్తం, వానిని వసూలు చేయడానికి కలెక్టరుగారు ఆర్డర్ ఇచ్చాడు. దీనిని తేల్చడం విషయంలో కలెక్టరు చొరవ తీసుకున్నాడా ? లేక ఆయన కూడా అందులో ఇన్‌వాల్వ్ అయినాడా ? ఇప్పుడు ఆ మూడు లక్షల మొత్తం ఎక్కడ వుంది ? వెంటనే ఆ మూడు లక్షల మొత్తాన్ని కూడా జమ చేయించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

Mr. Speaker:-I will explain the matter to the Chief Mintster, who has just now arrived. Some authorised collections were made t

the marketing yard Whether it is inside the marketing yard or outside the marketing yard, it is a different matter. According to the Minister, Rs.4 lakhs were collected and only Rs. 1 lakh was credited to the Bank. According to the information with the Members, the collection was Rs. 15 lakhs. They wanted to know who has authorised for collection of such huge amounts and what had happened to the amounts collected.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, దీనికి ఎవరు ఆథరైజ్ చేశారు, ఆ మిగిలిన డబ్బు ఎక్కడ వుంది ? అనే విషయంలో—ఇదివరకు ఎంక్వయిరీ చేయించారేమో ఆ విషయం మాకు తెలియదు. కలెక్టరుతో స్వయంగా ఎంక్వయిరీ చేయించి, రిపోర్టు తెప్పించుకుని—అది నాకు తృప్తికాకపోతే తప్పకుండా సి.ఐ.డి తో చేయిస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి — ఈ ప్రశ్న వచ్చినప్పుడు మొదట్లో ముఖ్య మంత్రిగారు లేరు. ఇందులో—కలెక్టర్ గారే కలెక్టు చెయ్యమని ఆదేశాలు ఇచ్చారు. మీరు తిరిగి కలెక్టరుగారినే ఎంక్వయిరీ చేయమని ఆదేశాలు యిస్తే, దానివలన న్యాయం జరగదు. కాబట్టి, సి.బి.,—సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేయిస్తే గవర్నమెంటు ప్రెస్టిజ్ కూడా పెరుగుతుంది ఇది చాలా పెద్ద మొత్తం, ప్రభుత్వమైన సమస్య కాబట్టి, ముఖ్యమంత్రిగారు ఆ విధంగా చేయించడానికి ఆర్డర్ చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— ఇది 1975లో జరిగినది కలెక్టర్‌తో ఇంక్వైరీ 9-20 a.m. చేయిస్తానని నేను అనడం లేదు. ఏమైనదో కలెక్టరు నుంచి తెప్పిస్తాను. రిపోర్టు వచ్చిన తరువాత దానిపై అప్పుడుండే సమాచారం బట్టి వారు చెప్పే ఇంక్వైరీ కూడా చేయిస్తాము

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి —రిపోర్టులో రెండు లక్షల 45వేలు కనిపించలేదని కలెక్టరు గారే చెప్పారు. కలెక్టరు గారి రిపోర్టు వచ్చింది కదా. ప్రైమా ఫేసీ కేసు ఉంది కదా.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— కలెక్టరు కౌంటర్ సైన్ చేసాడు. కారి అప్రూవల్‌తోనే రిపోర్టు వచ్చి ఉంటుంది.

Dr. M. Channa Reddy:—I will study the report. I will certainly look into the matter.

మిస్టర్ స్పీకర్ :— క్వశ్చన్ నెంబర్ 881—

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— అధ్యక్ష, ఈ ప్రశ్న వ్యవసాయ మంత్రిగారికి వేయబడింది. విషయం నా శాఖకు చెందినది.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— వ్యవసాయ శాఖ మంత్రికి ఎడ్రెస్ చేసారు అంటున్నారు. ఎవరు ఎడ్రెస్ చేసారు ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— నాది కాదనడం లేదు.

The member addressed the Agriculture Minister. But the matter is mine.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—మేము ప్రశ్న వేసిన తరువాత ఏ మంత్రికి చెందినదో తేలుకుని వారు జవాబు చెప్పాలి. వారిది జాయంటు రెస్పాన్సిబిలిటి. ఆలస్యం కావడానికి ఇది ఒక ఎక్యూజ్‌గా చెప్పడం సరైనది కాదు.

Sri N. Amarnath Reddy:— Both of us have read the file, and are ready to answer.

Mr. Speaker:— There was some confusion in sending the question to the department. There was some delay.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఆలస్యానికి కారణం ఏమిటి? సరైన మంత్రికి ఎడ్రెస్ చెయలేదనేగా ?

శ్రీ వై. వెంకట్రావు:—వ్యవసాయ మంత్రికి ఎడ్రెస్ చేసినప్పటికి సహకార శాఖ మంత్రి జవాబు ఇస్తారనే లెజిస్లేచర్ సెక్రటేరియట్‌కు తెలియచేసారు.

మిస్టర్ స్పీకర్:— సహకార శాఖ మంత్రి జవాబు చెప్పండి.

Damage to Crops in Palnad Etc., Taluks in Guntur District Due to Cyclone Havoc

381—

*3545 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narsaraopeta):— Will the Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that most of the crops particularly cash crops raised in Palnad, Macherla and Vinukonda taluks of Guntur district have been completely lost due to the cyclone havoc and the subsequent rains that occurred in November, 1977;

(b) whether it is also a fact that loanees were put to heavy losses and were unable to pay the instalments due to the Agricultural Development Banks in time, i.e; before 31–3–1978;

(c) whether the Bank authorities have imposed 14.5% penal interest and also 2% collection charges and forcibly collected from the loanees and are still continuing the collections forcibly by attaching properties;

(d) whether the Government will issue necessary directions to the Agricultural Development Bank authorities not to impose penal interest and additional collection charges and to refund the amounts already collected under penal interest and additional collection charges; and

(e) if not, the reasons therefor?

సహకార శాఖా మంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి) :—(ఎ) అవునండీ, కాని పూర్తిగా కాదు.

(బి) లేదండీ.

(సి) అవునండీ. కాని బలవంతంగా వసూలు చేయలేదు.

(డి) 30-6-78 నాటికి రుణాలు చెల్లించవలసి ఉండి, చెల్లించలేక పోయిన రుణగ్రహీతలు 1979 ఏప్రిల్ 30వ తేదీలోగా ఆ రుణాలను పూర్తిగా తీరిగి చెల్లించిన పక్షంలో, వారికి అపరాధ వడ్డీ రద్దు చేయవలెనని ఉత్తరువులు జారీ చేయబడ్డాయి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి సుబ్బయ్య :—రైతులు కట్టకపోతే పీనల్ ఇంటరెస్టు వేసే విధానం సరైన విధానం కాదని మంత్రివర్యులు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారు కనుక ఆ విధంగా గుర్తించి సాధారణ వడ్డీ మాత్రమే తీసుకుని పీనల్ ఇంటరెస్టు శాశ్వతంగా రైతుకు లేకుండా చేస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—భారత దేశంలో అన్ని ప్రాంతాలలో పీనల్ ఇంటరెస్టు ఉంది. మొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో 15-3-1979 నుంచి భూమి తనఖా బాంకులు, గ్రామాలలో ఉండే సొసైటీలు ఇచ్చిన రుణాలపై పీనల్ ఇంటరెస్టు తీసివేసి ఏప్రెలు 30 వ తేదీ లోపల కట్టాలని ఆ విధంగా కడితే పీనల్ ఇంటరెస్టు ఉండదని చేసిన నిర్ణయం వీరికి కూడా వర్తిస్తుంది.

Construction of Fishing Harbour at Machilipatnam

383—

*2708 Q.—Sri B. Niranjan Rao (Malleswaram) ;—Will the Minister for Fisheries be pleased to state :

(a) whether there is any proposal with the Government to construct a Fishing Harbour, at Machilipatnam; and

(b) if so, when the work will be taken up?

డాక్టరు. ఎం. చెన్నారెడ్డి :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. నిరంజనరావు :—ఆరవ పంచ వర్షప్రణాళికలోనైనా చేరుస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఇటువంటి విషయాలలో భారత ప్రభుత్వానికి చెందిన ఫిషింగ్ హార్బరు సంస్థ సర్వే చేసిన తరువాత మన రాష్ట్రంలో నాలుగు సెలక్ట్ చేసారు, కాకినాడ, నిజాపట్నం, బావనపాడు, నరసాపురం. వారేమన్నారంటే It difficult in view of the heavy lithorial drift of nearly 2 millions. tonnes లిటోరల్ డ్రిఫ్ట్ వల్ల అరికట్టడానికి ఏమైనా చర్యతీసుకుంటే తప్ప హార్బరు కట్టడం సాధ్యం కాదని అభిప్రాయం ఇచ్చారు. మరొక ప్రణాళికలో క్రొత్తగా తీసుకోడానికి వీలున్న పరిస్థితి ఉంటుందేమో వారి దృష్టికి తేవడానికి చర్య తీసుకుంటాము.

Water affected by Flourine in Darsi etc., Taluks.

384—

*3942(Z)Q.—Sri Pellakuru Ramachandrareddy (Kovur):—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that water in a number of villages in Darsi, Podili and Kanigiri taluks in Prakasam Dist are affected with Flourine;

(b) if so, the names of such villages;

(c) whether it is a fact that a comprehensive scheme for supplying protected water to all these villages with the aid of the Netherlands Gove-rnment is pending with Government;

(d) if so, the details of the scheme;

(e) when this will be put into execution;

(f) whether it is a fact that there is scarcity of water in most of these villages; and

(g) the arrangements made to meet this scarcity?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :—(ఎ) అవునండి.

(బి) ఆంధ్ర ప్రదేశ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టరు నిర్వహించిన సర్వే ప్రకారం, ఇప్పటివరకు 822 గ్రామాలలోని నీటిలో ఫ్లోరిన్ శాతం ఎక్కువగా వున్నట్లు కనుగొన బడింది. (ఆ గ్రామాల జాబితా ఒతపరచ బడింది)

(సి) అవునండి. కేంద్రప్రభుత్వానికి, నెదర్లాండ్సు ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సంభాషణలు తుది ఘట్టం చేరుకున్నాయి.

(డి) ఫ్లోరైడు ప్రభావానికి గురి అయిన 171 గ్రామాలకు రూ. 11.55 కోట్ల ఖర్చు అయ్యే రక్షిత నీటి సరఫరా పథకం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ 171 గ్రామాలలోను, 125 గ్రామాలు ప్రకాశం జిల్లాలో ఉనాయి. సుమారు 9.00 కోట్లు ఖర్చుతో ఆ గ్రామాలలో పని చేపట్టటానికి ఉద్దేశించ బడింది. ప్రకాశం జిల్లాలో ఫ్లోరిన్‌కు గురి అయిన గ్రామాల జాబితా ఇందుకు జతపరచ బడింది.

(ఇ) కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించగానే, 1979, ఏప్రిల్‌లో పని ప్రారంభిస్తారని ఆశించబడు తున్నది. ఈ విషయం కేంద్రప్రభుత్వం వద్ద పెండింగులో వుంది.

(ఎఫ్), (జి): మంచినీటికి ఎద్దడిగా వున్న గ్రామాలకు వెంటనే మంచి నీటి సౌకర్యం కల్పించటానికి తగిన చర్యలు తీసుకో వలసిందిగా ప్రకాశం జిల్లా కలెక్టరును ఆదేశించటం జరిగింది.

LIST OF VILLAGES IN PRAKASAM DISTRICT HAVING EXCESSIVE AMOUNT OF FLOURIDE IN DRINKING WATER

1. Alakurapadu
2. Ankampalli
3. Amudalapalli
4. Ankalampally
5. Ankapally
6. Annavaram
7. Arepalem
8. Ayyarakota
9. Badrinahpalli
10. Badugulam
11. Bandiwaligandla
12. Basavapuram
13. Buttuvaripalem
14. Bheemanapalli
15. Bheemavarem
16. Bodanampadu
17. Bodavada
18. Boddikurapadu
19. Bokkapuram
20. Bommanaboyanapalli
21. Homlordipalli
22. Botlagudem
23. Boyalavaripalli
24. Bochanapadu
25. Bulireddipalli
26. Buradapalem
27. Butchannapalem
28. Chalivendram
29. Chennareddipalli
30. Challagingala
31. Chinnamastur
32. Chintagutta
33. Chimmata
34. Chintalapalem
35. Chinnalawalapadu
36. Chintalacheruvu
37. Chinnavuyyarawada
38. Chittigaripalli
39. Choudavaram
40. Cumbum
41. Darsigadda
42. Darsi
43. Darsiguntapeta
44. Dasulapalli
45. Devaranam
46. Dharmavaram
47. Dirisimanchi
48. Doddikurapadu
49. Doggireddipalem
50. Edupuru
51. Eagalapadu
52. Garnavaram
53. Garladinna
54. Garlapeta
55. Gattuvaripalem
56. Gallapadu
57. Gobbur
58. Goguladimma
59. Guddipathipalli
60. Gudivaripalem
61. Gollapalli
62. Gommupadu
63. Gundlasamudram
64. Gurralavanka
65. Gurrapanaidupalem
66. Gurrapadu (h/o thumagunta)
67. Illuru
68. Immadicheruvu
69. Ingalapadu
70. Inimarla
71. Irasalagudem
72. Jagannadhapuram
73. Jamigampal
74. Jangalapalli
75. Kallapadu
76. Kaguthrivairpalem
77. Kakarla
78. Kalagalla
79. Kalapalem
80. Kalazubolapadu
81. Kambhalapadu
82. Kammavaripalem

83. Kanthampadu
84. Kancharlapalem
85. Kancharlavaripalli
86. Kandhukuru
87. Kanneka!
88. Kanigiri
89. Karempalli
90. Katrakinta
91. Katuruvaripalem
92. Kavuthapalli
93. Kodigullapadu
94. Kodigumpala
95. Kolamapalli
96. Komarepally
97. Kodalapalem
98. Konakanametta
99. Kothabodipalem
100. Kothapalem (h/o Podili)
101. Kothanarasimhapuram (h/o Nagireddypalli)
102. Kothalapalli
103. Kothalapadu
104. Kothasithapuram
105 Kothapally (h/o Vedurlapadu)
106. Kuchipudi
107. Kunchipalli
108. Kondalasamudram
109. Kurichedu
110. Kukkalavaripalem
111. Lakshmakkapalli
112. Lingareddypalli
113. Machavaram
114. Madalavaripalem
115. Madhavaripally
116. Madhigaripalli
117. Madhukurivaripalem
118. Magampally
119. Mahamadapuram
120. Mailavaram
121. Mallareddypalem
122. Mallarajupalli
123. Mallavaram
124. Manjuvaripadu
125. Marapaguntla
126. Markapalem
127. Marripalem
128. Mittavaripalem
129. Megalavaripally
130. Mogaluru
131. Mugachinthala
132. Munagapadu
133. Musalayyapalli (h/o H. Veligondla)
134. Muvachinta
135. Nandamamareddy
136. Nandinapally
137. Nagampally
138. Nagarajugutta
139 Nagireddypalli
140. Najurdla
141 Nallamadugula
142. Naraparreddypalli
143 Narasaraopalli
144. Nallareddypalem
145. Nimalakavi
146. Nimmapuram
147. Nimmavaram
148. Padavalingalu
149. Palakuru
150. Pamulapalem
151. Pattipadu
152. Pathakamuru
153. Pattapamaru
154. Paderikatla
155. Padavallapalli
156. Paddagamalapadu
157. Paddagallu
158. Panumgodukondarika
159. Pararreddypalli
160. Pellavanka
161. Podili
162. Polavaram
163. Potalapadu
164. Pulimivaripalli
165. Pulipadu
166. Pulukuluru
167. Rachaguntlapadu
168. Rachavaridalli
169. Radhanadopalem

170. Rajampally
171. Rajeswarpeta
172. Rajesahebpeta
173. Rajajehnagaram
174. Rajupalem
175. Rajeswarapeta
176. Rallapalli
177. Ramachandrapuram
178. Ramapuram (h/o Sadunagunta)
179. Ramaiahpalem
180. Ramulavaripalem
181. Ramulaveedu
182. Ravillavaripalli
183. Rayasamudram
184. Reddayagaripalem
185. Sandanagutta
186. Salakanukala
187. Sivarayannapeta
188. Siddavaram
189. Sudenagunta
190. Sundrasitaramapuram
191. Suripalli
192. Serviyapalli
193. Tadivaripally
194. Talakondapadu
195. Tadlamarla
196. Tallakuriagradram
197. Talluru
198. Tallapadu
199. Tangaguttipadu
200. Thakkallapadu
201. Thikkaladvipalli
202. Thathiahpalli
203 Thummareddypalem
204 Thummagunta
205. Thummalachervu
206. Thummalagutta
207. Thummidilapadu
208. Thuvaluru
209. Thuvapadu
210. Thurakapalem
211. Ullagallu
212. Umamaheshwarapuram
213. Uppaguraviaypalem
214. Uppalapadu
215. Vaddimadugu
216. Vagampalli
217. Vallayyapalem
218. Vedurullapally
219. Veligandla
220. Vemula
221. Vemulabanda
222 Venkatadhalapathi
223. Venkatapuram
224. Venugopalaiahpalem
225. Venugondala
226. Varaiahpalem
227. Vinjavardhipadu
228. Vishwanadhapuram (h/o Podili)
229. Vevulakkapally
230. Yadarlapadu
231. Yalluruvuipalli
232 Yeleshwarapuram
233. Yemulakonda
234. Yerrampally
235. Yarravarapally
236. Vittalapuram (h/o Mangalpalli)
237. Pasugungallu
238. Kothapalem (h/o Tallur)
239. Karlamadugu
240. Brindavanam
241. Kothapalli (h/o Darsi)
242. East Veerayapalem
243. Reddavaripadu
244. Cheruvukamupalem
245. Ramabhadrapuram
246. Khambarapadu
247. Kellampalli
248. Somavarappadu
249. Madhavaram
250. Vempadu
251. Mundlamuru
252. Boppidivaripalem
253. Edara
254. Sankarapuram
255. Bellamkondavaripalem
256. Sivarampuram
257 Nuzvidlapally
258. Bhatlapally

259 Papireddypalem (h/o Bhatlapally)
260 Chintalapudi
261. Peddagullagallu
262. Kommavaram Kothur
263. Yerrlabanpally
264. Lankojanapally

265. Mohiddinpuram
266. Venkatachalapupally.
267. Kammavaram
268. Lakkavaram
269. Mannepally
270. Nagambhotlapalem

271. Samanthapudi
272. Chintapalem
273. Chinarikatla
274. Bachalakurapadu
275. Marripadu

276. Pamulpadu
277. Pannuru
278. Thippaladevipalli (h/o Marripadu).
279. Duggireddipally
280. Nagarajukunta
281. Basavapuram
282. Mangapuram
283. Kothapalem
584. Gangavaram
285. Kapothapally
286. Kasipuram West (h/o Kallur)
287. Kocherlakota
288. Aravallipadu
289. Manginapudi
290. Lakshmipuram
291. Gangadonakonda (h/o Potlapadu).
292. West Veerayapalem

293. Indlacheruvu

294. Mustlagangavaram
295. Kallur
286. Narsimhanayanipalem
287. Perubhotlapalem
298. Vaddepadu

299 Gangapuram
300. Ananthavaram (h/o Mangipadu)
391. Pulichedu
302. Rudrasamudram
303 Polepally
304. Abbayapalem (h/o Venkatachalampalli)
305. Kattamvaripalem
306. Jammigumpala
307. Chandavaram
308. Donakonda
309. Veeravenkatapuram (h/o Donakonda)
310. Bodepuram
311. West Gangavaram
312. Veerapally (h/o Sangapuram).

31. Kambhampadu
314. Gangadevapally
315. Ramapuram
316. Thummidalapadu
317. Pandurangulavaram
318. Guravajipeta
319. Peddarajupalem
320. Chandrasekharapuram.
321. Doddichintala
322. Kanakamitta
323. Bodapadv
324. Darimadugu
325. Vemulapadu

326. Raparla.

(శ్రీ జి.సుందరరామయ్య (ఆల్లూరు):—కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ మోదం రాగానే అంటున్నారు. ఏ స్టేజిలో ఉంది? ఆమోదం ఎప్పుడు వస్తుంది? మమ్మల్ని ఎప్పుడు చేస్తారని నమ్మమంటారు?

(శ్రీ ఎం.భాగారెడ్డి :—ఫైనల్ స్టేజిలో ఉంది. ఏప్రిల్ నెలలో ఆమోదం కూడా వస్తుంది. పని కూడా ప్రారంభమవుతుంది. ప్రకాశం జిల్లాలో సర్వే కోసం రెండు సబ్ డివిజన్లు అప్పాయింట్ చేయడం జరిగింది. ఎస్టిమేట్లు రెడిగా ఉన్నాయి. ఏప్రిలు నెలలో కేంద్ర ప్రభుత్వం నుంచి అప్రూవల్ కూడా వస్తుంది పని ప్రారంభిస్తామని ఆశిస్తున్నాము.

(శ్రీ బి.జ్ఞానప్రకాశ్ (దర్శి) :—ఫ్లోరిన్ కంటెంట్ ఉన్న ఏరియాలలో దర్శి, పొదిలి తాలూకాలలో ఎక్కువ గ్రామాలు నాసియోజకవర్గంలో ఉన్నాయి. ఇంత కాలానికి ఫ్లోరిన్ కంటెంటు వల్ల వచ్చే ప్రమాదం ఇతర దేశాలు కూడా గమనించినదుకు సంతోషం. ఎంత కాలంలో ఆ గ్రామాలలోని ప్రజలకు మంచి నీరు త్రాగడానికి ఈ కార్యక్రమం చేపడతారో చెప్పగలుగుతారా?

(శ్రీ ఎం.భాగారెడ్డి :—ఏప్రిల్‌లోనే పని ప్రారంభిస్తామని చెప్పాను. 9-30 a. m.

ఇది చాల కాలం నుంచి వస్తున్నది. ముఖ్యమంత్రిగారు కూడ పరిపాలనలో జాగులేకుండా వ్యవహారాలు, త్వరత్వరగాజరగాలని మేము ప్రయత్నం చేస్తు న్నాము, దానికి అనేక సూచనలు సవరణలు చేశాము అన్నారు. కాని అడ్మిని స్ట్రేషన్‌కు సంబంధించిన స్టాట్యుటరీ రూల్స్ సవరణ గురించి మాత్రం యింతవరకు ఆలోచించినట్లుగా ఎక్కడాకనబడలేదు. వారు ఏదైనా ఆలోచనలు చేస్తుంటే మాటల్లో చేస్తున్నారేమోగాని కాగితం మీద ఒక సవరణ జరిగిందని నేను అనుకోను. ఉదాహరణకు ఏదైనా అన్యాయం ఒక తాలూకాలో జరిగిందని యిక్కడ ముఖ్యమంత్రిగారి దృష్టికి లేకపోతే దానికి సంబంధించిన మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు వారు వారి సెక్రటరీగారికి రిఫరెన్స్ యిస్తారు. సెక్రటరీ గారు, అది ఒక డిపార్టుమెంట్ అయితే డిపార్టుమెంట్ హెడ్‌కు రిఫరెన్స్ యిస్తారు. ఆ డిపార్ట్‌మెంట్ హెడ్ జిల్లా అధికారికి, జిల్లా అధికారి డివిజన్ అధికారికి, డివిజన్ అధికారి తాలూకా అధికారికి, తాలూకా అధికారి రెవెన్యూ యినస్పెక్టరు ద్వారా యితర సబార్డినేట్స్ ద్వారా ఆ యొక్క సమాచారం సేకరించి మళ్ళీ యిన్ని అంచెల ద్వారా గవర్నమెంట్‌కు అందే పద్ధతి యిప్పుడు నడుస్తున్నది. పార్టు నోటీసు క్వశ్చన్ సంగతి మీ దృష్టికి వచ్చినది. పార్టు నోటీస్ క్వశ్చన్‌కు రూల్స్‌లో 5 రోజులలో సమాధానం చెప్పాలని ఉన్నప్పటికి స్పీకరు గారు దానికి అనుమతి యిచ్చినప్పటికి నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగాలేను అని చెప్పవలసిన అగత్యం మంత్రిగారికి ఎందుకు వచ్చినదనేది ముఖ్యంగా ఆలోచన చేయాలి. రెడ్ టేపిజం అని చిరకాలం నుంచి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలం నుంచి ఈ మాటలు అధికారంలో ఉన్నవారు అంటున్నారు. రెడ్ టేపిజం పోవాలి పోవాలి అని ప్రతిపక్షంలో ఉన్నవారు అంటున్నారు. కాని అది పోవడం లేదు. అది పోవడానికి ఏ మాత్రం ప్రయత్నం జరగడంలేదు. ఏ విషయం ఎక్కడ నుంచి సమాచారం రావలసి వున్నదో డైరక్టుగా అక్కడి అధికారులకే తాఖీదులు పంపించి దాని నకళ్ళు, మధ్యన ఉన్న అధికారులకు అందరికి భోగట్టా పంపించి డైరెక్టుగా సమాధానం వచ్చేట్లుగా రూల్స్ సవరించడానికి ప్రభుత్వానికి వీలు లేదా? ప్రభుత్వం ఈ సవరణ చేయనిదే తొందరగా జరగవు ఆదివరకు కర్నూలులో ఆంధ్రరాష్ట్రం ఉన్నప్పుడు ఈ యొక్క సూచన గురించి కొంత చర్చలు జరిగి ఉన్నాయి. ప్రభుత్వ స్థాయిలో ఆ విధంగా చేస్తే తప్ప సమాచారం త్వరగారాదు. మామూలు ప్రశ్న వేస్తే 15 రోజులలో సమాధానం పార్లమెంట్‌లో చెపుతున్నారు. ఆ ప్రశ్నకు సమాధానం కూడ మహారాష్ట్ర గవర్నమెంట్ నుంచి వెడుతుంది. డిపార్టుమెంట్‌లో ఒక ప్రశ్న వేస్తే 15 రోజులలో సమాధానం తెప్పించి అక్కడ కేంద్రపరిభుత్వం, ఎవరు అధికారంలో వున్నా, చెప్పగలుగు తున్నారు. ఆ సమాచారం కూడ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లాలి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాక మరొకరీతిలో తెప్పించుకొనే అవకాశం లేదు పార్లమెంట్‌కే సాధ్యం అయినప్పుడు అసెంబ్లీకి ఎందుకు సాధ్యంకాదని నా మనవి. ఇది తీవ్రంగా ఆలోచించాలి. ఆలోచించి సమాచారం

త్వరగా తెప్పించుకోవడం ఫైల్స్ డిస్పోజల్ విషయంలో కూడ ఎంత చిన్న విషయానికి అయినా వారు రూల్స్ అనే పద్ధతిలో, జి.ఎ.డి. అనండి లా డిపార్టుమెంట్ అనండి, మరొక మంత్రిత్వ శాఖ అనండి, చేయకూడదని నేను అనను గాని, త్వరగా పనిచేయించే పద్ధతి కావాలి. అది రానిది లాభం లేదు. కంప్లయింట్ సెల్ పెట్టారు గాని ఏ ఉద్దేశం మీద కంప్లయింట్ సెల్ పెట్టారో ఆ ఉద్దేశం నెరవేరడం లేదు. తాలూకా లెవెల్‌లో గాని, జిల్లా లెవెల్‌లో గాని పిటిషన్ యిస్తే ఎక్నాలెడ్జిమెంట్ వస్తుంది. ఎక్నాలెడ్జిమెంట్‌వల్ల కంప్లయింట్ పెట్టిన వాడి సమస్య పరిష్కారం కాదు. మీయొక్క కంప్లయింట్ అందింది. దానికి సంబంధించిన శాఖ మంత్రికో, సెక్రటరీకో లేక డిపార్టుమెంట్ హెడ్ కో పంపాము అనే మాట మాత్రం డిపార్టుమెంటు ద్వారా వస్తున్నది. మంత్రులు శాసనసభ్యులకు యిచ్చిన సమాధానాలలో కూడ చాల అసహ్యమైన పద్ధతి నడుస్తున్నది. కేంద్రప్రభుత్వంలో యిప్పుడు వున్న జనతా ప్రభుత్వం వచ్చి చేసినది అని చెప్పడం కాదు. కేంద్ర ప్రభుత్వంలో పూర్వం నుంచి ఆచారం వున్నది. పార్లమెంట్ సభ్యులు ఎవరైనా ఉత్తరం వ్రాస్తే ఆ విషయం తెలుసుకొని ఆ మంత్రిగారే ఆ మెంబర్‌కు సమాధానం చెప్పే ఆచారం కేంద్ర ప్రభుత్వంలో పూర్వం నుంచి వున్నది ఇప్పుడు ఉన్నది ఇక్కడ మాత్రం మంత్రులకు తీరుబాటు లేదు అంటారు. కొంత మంది మంత్రులు సంతకం పెట్టి ఉత్తరం అందినది. ఇది సెక్రటరీగారికి పరిశీలనార్థం పంపించాము అని మొదట సమాధానం వస్తుంది కొంతమంది అది లేకుండా పైవేటు సెక్రటరీ చేత ఎక్నాలెడ్జిమెంట్ పంపిస్తున్నారు. ఎక్నాలెడ్జిమెంట్ కూడ పైవేటు సెక్రటరీ ద్వారా పంపిస్తారు. ఫైనల్ రిజల్ట్ మంత్రిగారు యివ్వడం లేదు. నెలకో రెండు నెలలకో ఆ డిపార్టుమెంట్ హెడ్ "I am directed" అని రిఫరెన్స్ మంత్రిగారికి వ్రాశారు ఫలానా ఉత్తరానికి ఏ స్థితి యిది అని సమాధానం రెండు మూడు నెలలకు డిపార్టుమెంటు ఉద్యోగి ద్వారా సమాధానం సభ్యులకు పంపడంలో మంత్రివర్గానికి గాని శాసనసభ్యుడికిగాని గౌరవం కాదు అని మనవి చేస్తున్నాను ఇది కనీస సాంప్రదాయం ఈ మర్యాద ఎందుకు పాటించలేక పోతున్నారో అర్థం పడం లేదు. ఆ రెడ్ టేపిజంలో వారు కూడ కట్ట కట్టబడ్డారేమో నాకు అర్థం కావడం లేదు. కనీసం ఈ మర్యాదనైనా ముందుగా గమనించాలి డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ ఉన్నారు. ఇక్కడ ఎన్నెల్ అవుతూ వుంటే అక్కడ మీటింగ్ వేశారు. మేము నోటీసు యిచ్చాము అంటారు ఈ ఆచారం వద్దు ఇది మంచిది కాదు అని ఎన్నో మార్లు సభ్యులు చెప్పారు. ఇందులో ఈ పక్షం, ఆ పక్షం అనే సమస్యలేదు. ఇందులో పార్టీ రాజకీయాల సమస్య లేదు సభ్యులందరు ఈ యొక్క యిబ్బంది వారికి తెలియజేస్తూ ఉంటే ముఖ్య మంత్రి గారు కూడ నిజమే, అటు వంటిది కాకుండా చూస్తాము అని చెప్పడం, కాని అమలులోకి రాకపోవడం, ముఖ్యంగా శాసనసభ జరుగుతున్నప్పుడు శాసన సభ్యులతో కూడిన సమావేశాలు జిల్లాలలో జరుగకుండా చూడవలెనని ఒక పాలసీగా డైరక్షన్ యివ్వడం చాల అవసరం అని మనవి చేస్తున్నాను. వారు ఏవో నోటీసులు యిస్తారు. అవి యిళ్ళకు వెడతాయి. 25వ తేదీ మీటింగ్, 26వ మీటింగ్ అని నోటీసులు వస్తాయి.

ఈ రిడైరక్షన్‌లో కొంత డిలే అవుతున్నది. శాసనసభ జరుగుతున్నప్పుడు శాసన సభ్యులతో కూడిన సమావేశాలు శాసనసభా కాలంలో జరుగకుండా ఉండాలని స్పష్టమైన డైరక్షన్ ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఎలాట్ మెంట్స్ విషయం ఆర్థిక శాఖ మంత్రిగారు వింటూనేఉన్నారు. ప్రతి శాఖకు చెందిన మంత్రులు నేను అలా చేయాలి అనుకున్నాను, యిలా చేయాలి అనుకున్నాను, నేను ఏదోచేయాలి అనుకున్నాను కాని ఎలాట్ మెంట్ తక్కువ. రాజారామ్‌గారు యిక ముందు ఆయినా సహాయం చేస్తారేమోనని మంత్రులు గోల పెట్టే పరిస్థితి ఎందుకువచ్చిందో నాకు అర్థం కాలేదు.

10-50 a.m. ఈ బడ్జెట్ ఎలాట్ మెంట్స్ ఆర్థికమంత్రిగారే స్వయంగా - ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లాగా చేస్తున్నారనే పద్ధతి ఉంటుందని నేను అనుకోను. మంత్రి వర్గం అంతా కలిసి చేస్తారు యీ మంత్రాంగమంతా, అదరూ కలిసి యీ మంత్రాంగం చేసిన తరువాత, యిక్కడ శాసనసభలో మంత్రులు లేరు, మాకు ఆర్థిక మంత్రిగారు సరియైన ఎలాట్ మెంటు ఇవ్వలేదు అని చెబుతూ వుంటే - అంటే, వారు లడిగింది ఇవ్వలేదనా, లేక ఆర్థిక మంత్రిగారే స్వయంగా ఎలాట్ మెంట్సు చేస్తున్నారనా? సమిష్టీ బాధ్యతతో మంత్రివర్గం యీ ఎలాట్ మెంట్స్ చేస్తుందా, లేదా? చాలా సందేహాస్పదమైన పరిస్థితి తెచ్చిపెట్టారు మంత్రులు. దీనికి ఆర్థికమంత్రిగారు సమాధానం చెప్పాలి.

ఇంక, ఎలాట్ మెంట్స్ విషయంలో కూడా చెప్పేదానికి, ఎలాట్ మెంట్‌కూ భూమ్యాకాశాల తేడా ఉంటుంది. అరచేతిలో స్వర్గలోకం చూపిస్తూ ఉంటారు- ప్రచారాలు చెయ్యడంలో. హామీలు ఇవ్వడంలో, ప్రకటనలు చెయ్యడంలో, ఎలాట్ మెంట్సు చూస్తే కూన్యం, ఒక ఉదాహరణ చెబుతాను తమకు తెలిసిందే-బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు సంబంధించిన ఎలాట్ మెంట్ మాత్రం తీసుకోండి, బాక్‌వర్డు క్లాసెస్ గురించి గవర్నమెంటు ఒక మహాసభ జరపబోతున్నదట. ఈ మహాసభ తరువాత యీ బ్యాక్‌వర్డు కాసెస్ వారు యీభూమి మీద వుండకుండా పోతారేమో, హరిజనులు, గిరిజనులు వారి సమస్యల గురించి వారిపై జరుగుతున్న అత్యాచారాలు, అవమానాల గురించి చేసిన వ్యాఖ్యలు నేనొక జాబితా ఇచ్చాను. ఇంతవరకూ దాని అతీగతీ తెలియలేదు. అలాగే ప్రభుత్వం వారి యొక్క మిషన్ రిపోర్టు ప్రకారం నూటికి 48 మంది బాక్‌వర్డు కాసెస్ వారు వున్నారు. ఇది లచ్చన్న, బుచ్చన్న చెప్పిన మాట కాదు. ప్రభుత్వ కమిషన్ వారి రిపోర్టు ప్రకారం 48 పర్సెంట్ ఉన్నారు. మన ప్రభుత్వం యొక్క ఆదాయం-అన్ని విధాలుగా లెక్కవేస్తే-1600 కోట్ల వరకు వచ్చింది మన బడ్జెట్, నూటికి 48 వరకు వున్న యీ చెనుకబడిన తరగతుల వారికి యీ బడ్జెట్ మీరు కేటాయించింది ఎంత? 8 కోట్లు, 1600 కోట్లలో 8 కోట్లు అంటే 2 పర్సంట్ సుమారుగా వస్తుందో, రావో, ఇంక, ఉపన్యాసాలు, హామీలు, వాగ్దానాలు చూస్తే మాత్రం 200 పర్సంట్ వరకూ వుంటాయి. 200 పర్సంట్ ప్రకటనలు, హామీలు, వాగ్దానాలు చేసి, ఏలాట్ మెంటు మాత్రం 2 పర్సంట్ చూపిస్తున్నారు. మొత్తం ఆదాయంలో. నూటికి 48 మంది వరకు వున్న వర్గాలకు, ఈ రెండు పర్సంట్ అయినా వారికి దక్కనివ్వనున్నారా? ఇందులో ఇరిగే మోసం గురించి

నేను క్రిందటి సంవత్సరం మనవిజేశాను. ఇప్పుడూ మనవి జేస్తున్నాను. ఆలోచిస్తాం అంటారు తప్ప, సవరించరు. బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి సంబంధించి ఎలాట్ చేసిన యీ 8 కోట్లలో సుమారు 80 లక్షలకు పైగా వేరే తీసి ఎకనమికల్లీ బాక్‌వర్డ్ క్లాసెస్‌కు కేటాయిస్తున్నారు. ఎకనమికల్లీ బాక్‌వర్డు అంటే—వారు కూడా బాక్‌వర్డుక్లాసెస్‌కు చెందినవారేమోనని లోకం అనుకుంటుంది. ప్రజలు యీ మోసం గుర్తించలేరని యీ నాటకం ఆడుతున్నారు. ఈ ఎకనమికల్లీ బాక్‌వర్డు క్లాసెస్ వారు ఎవరు? వెనుకబడిన తరగతులకు చెందినవారు కాదు; అగ్రీ జాతులలో ఆర్థికంగా వెనుకబడివున్నవారు. అగ్రజాతి తరగతులకు చెందిన బీద వారు వీరు. అసెంబ్లీలో యీ ఎలాట్‌మెంట్ బాక్‌వర్డుక్లాసెస్ పేరుతో పుచ్చుకుంటున్నారు. ఆ విధంగా బాక్‌వర్డుక్లాసెస్‌కని అసెంబ్లీలో శాంక్షన్ పొంది, ఆ డబ్బు నాన్—బాక్‌వర్డుక్లాసెస్ వారికి ఖర్చుపెట్టడం — యిదిమోసం, దగా, కుట్ర, ద్రోహం కాదంటారా? మీరు సీరియస్‌గా ఆలోచించండి, వారికి ఇచ్చిందే చాలా స్వల్పం; స్పూన్ ఫీడింగ్, ఆ స్పూన్ ఫీడి గులో కూడా మీరు మోసం చేస్తున్నారు. వారికి ఇవ్వాలంటే—మీరు జనరల్ ఫండ్స్ నుండి ఇవ్వాలి. కావాలంటే, 80 లక్షలు కాకపోతే 8 కోట్లు ఇవ్వండి. మేం సంతోషిస్తాం, అగ్రీజాతులలో వున్న పేదవారికి సహాయం చేయగూడదని నా ఉద్దేశం కాదు. ఏ వర్గానికి చెందినప్పటికి పేదవాడికి సహాయంచెయ్యాలి. నేను మనవిజేసేదేమంటే—బాక్‌వర్డుక్లాసెస్ కొరకు యిచ్చిన మొత్తాన్ని, బాక్‌వర్డుక్లాసెస్ పేరుతో యిచ్చిన మొత్తాన్ని వారికొరకు గాక, ఇతరులకు వినియోగించడం, బాక్‌వర్డుక్లాసెస్ పద్దు నుంచి ఇతరులకు ఖర్చుపెట్టడం మీరు బాక్‌వర్డుక్లాసెస్ వారికి ద్రోహం చేయడం క్రిందకు వస్తుంది. ఇది చాలా సీరియస్ మాటర్. మీరు ఎప్పుడూ సప్లిమెంటరీ గ్రాంట్సుతో రావడం తప్పదు. కాబట్టి రీఎప్రాప్రియేషన్ తప్పదు కాబట్టి, ఇది వెంటనే సవరణ చేయాలని నేను కోరుతున్నాను. ఈ 8 కోట్లను పెంచవలసిన అగత్యమున్నది ఇంక, ఏ తరగతి వరకు బాక్‌వర్డుక్లాసెస్ వారి చదువుకునే పిల్లలకు సహాయం చేయడం లేదు, సహాయం చేయడానికి సిద్ధపడడం కూడా లేదు యిప్పటికీ. వారిని మీరు గాలికి విడిచిపెట్టారు. ఇప్పుడే హెల్త్ అండ్ సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు; మొన్న వారు—వీరికి స్కాలర్‌షిప్పు రెస్టోర్ చేశాము అన్నారు. ఇది పచ్చి అబద్ధం. నేను వెంటనే చేశాను, అబద్ధం మాటలు శాసనసభలో మంత్రి గారు చెబితే, యింక యీ శాసనసభకు గౌరవమేమి ఉంటుంది; దీనికింకేమి మర్యాద వుంటుంది ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— (ఆర్థికమంత్రిగారి వైపు చూస్తూ) అబద్ధం అనేమాట మీరయినా వాడకండి.

శ్రీ గౌతు లచ్చన్న :—అబద్ధం చెబితే, అబద్ధం అనే మాట వాడ వద్దంటారా ? అసత్యం అనే సంస్కృత పదం వాడమంటారా? మీరు—ఏ పదం వాడితే వారికి గౌరవంగా ఉంటుందో చెప్పండి, ఆ పదం వాడతాను.

Sri Ch. Parasurama Naidu:—Is it parlimentary to use word 'cheating"?

Mr. Deputy Speaker :—I have already requested the Hon'ble Member not to use such words.

శ్రీ గౌతు లచ్చన్న :—నేను పబ్లిటూరి నుంచి వచ్చాను. ఏ మాట అనమంటారో చెప్పమని వారినే అడుగుతున్నాను. ఒక పేరుతో శాంక్షన్ చేయించుకొన్న సొమ్ము మరొక దానికి ఖర్చు పెట్టడం-యిది, పెద్దలు, అధికార పక్షంలో వున్నారు కాబట్టి, పరశురామ నాయుడుగారు ప్లీడరీ పరీక్ష బాగా పాసయ్యారు కాబట్టి-దీనిని మోసం అనమంటారో, దగా అనమంటారో, దొంగతనం అనమంటారో, ఏమనమంటారో చెలవివ్వమని నేను చలహా అడిగాను తప్ప నేనేపదమూ వాడలేదు.

Sri Ch. Parasurama Naidu :—These are all the words which are outside the parliamentary language. I wish that the Hon'ble Leader of the Opposition will be plaased to learn these things.

శ్రీ గౌతు లచ్చన్న :—అయ్యా, నాయుడు గారిదగ్గర పాఠాలు నేర్చుకోడానికి నేను సిద్ధమే, నేను సర్వజ్ఞుడిని కాదు, ఆయన సర్వజ్ఞుడు కావచ్చు, అని పార్లమెంటరీ భాష కావనే భావం వుంది కాబట్టి, ఏ పదం వుపయోగిస్తే ఈ చర్యకు సరిపోతుందో చెలవివ్వండి అని అడిగాను తప్ప నేను ఏ పదమూ, పట్టి క్యులర్ గా ఇది నా ఉద్దేశం అని చెప్పలేదు. స్పీకర్ గారికి ఇంకా సందేహం వుంటే, మేము తరువాత, పార్లమెంటరీపురంలో మాట్లాడుకుంటాము. ఇంతకంటే అన్యాయం మరొకటి వుంటుందా ? ఒకరి పేరుతో డబ్బు శాంక్షన్ చేయించుకని, మరొకరికి ఖర్చు పెట్టడం, ఇ సాగిపోతున్నది. రాజారాంగారు బాక్‌వర్డ్ క్లాసెస్ అనేది తమకు అభిమానమైన సబ్జెక్టుగా ఫీల్ అవుతూ వుంటారు కాబట్టి యీ అన్యాయాన్ని సరించమని కోరుతున్నాను. మరొక విషయం కూడా యీ సందర్భంలో చెప్పవలసి వుంది నిన్న జనతాపార్టీ తరపున విజయవాడలో బహిరంగ సభకు పర్మిషన్ ఇచ్చారు. కాని, బహిరంగ సభ జరుగుతుంది అని లౌడ్‌స్పీకర్ ఎనౌన్స్‌మెంటుకు మాత్రం పర్మిషన్ ఇవ్వలేదు. ఈ సంగతి తెలిసి నాకు చాలా ఆశ్చర్యం కలుగుతున్నది. సభ జరుపుకోవడానికి పర్మిషన్ ఇచ్చిన వారు, సభ జరుగుతున్నదని ప్రజలకు తెలియజేసుకోడానికి ఎందుకు పర్మిషన్ ఇవ్వరో, యీ పద్ధతి ఏమిటో నాకు అర్థం కావడం లేదు. హోం శాఖకు చెందిన విషయం అన్నప్పటికి, ఆర్థిక మంత్రి గారికి అన్ని శాఖలతో సంబంధం కాబట్టి, దయచేసి యిటువంటి అసహ్య పరిస్థితిని వెంటనే తప్పకుండా సవరించాలి, సభ జరగకూడదు అంటే అది వేరే సంగతి. అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రమాదం వున్నదని, అక్కడ సభ జరగకూడదు అని అంటే అది వేరే సంగతి. సభ జరుపుకోడానికి పర్మిషన్ యిచ్చి, సభ జరుపుకుంటున్నాం అని పది మందికి ప్రకటన చేసుకొనే అవకాశం లేదు అంటే మాత్రం అది కాస్త అసహ్యమైన విషయమవుతుంది. ఇది ఎలా వుందంటే - నీతి కథ చెబుతారు, నక్క ఒకటి కొంగను విందుకు పిలిచి పళ్ళెంలో అన్నం పెట్టిందట. పళ్ళెంలో పెడితే తినలేదని, కొంగ తరువాత నక్కను పిలిచి కూజాలో పెట్టిందట, ఆ విధంగా, విందుకు పిలిచి అన్నం పెట్టి, తినడానికి వీలులేని పరిస్థితి కల్పించిన నీతి కథలో విధంగా ప్రభుత్వం వ్యవహరించడం అది సభ్యమైన పద్ధతి కాదు

అది తప్పకుండా సవరించుకోవాలని మనవిచేస్తున్నాను. మంచినీటి 11-00 a. m.
వసతులు గురించి మనవి చేయాలి. కాల్ ఎక్సెన్షన్ సాయంత్రం వస్తుంది, ఇందుకు ప్రభుత్వం యిచ్చిన కేటాయింపులు చాలా తక్కువ. కేంద్రంలో జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తదుపరి మొత్తం కేంద్ర బ్రిభుత్వ బడ్జెటులో నూటికి 40 వంతులు గ్రామీణ ప్రాంత ప్రయోజనాలకు అభివృద్ధికి కేటాయించడం జరిగిందని తమకు తెలుసును. ఇందులో రహదార్లకు మంచి నీటి వసతులకు ఎలక్ట్రిసిటీ సప్లయికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. వాటిని వెంటనే సకాలంలో ఎందుకు వినియోగించుకోలేక పోతున్నామని అడుగుతున్నాను. కోస్తా ప్రాంతంలోని నుసు ద్ర తీరంలో ఒక కుటుంబంలోని ఒక వ్యక్తికి కుండెడు నీళ్లు తెచ్చుకోవడం అతడి పోర్టుఫోలియో. రెండు కుండల నీళ్లు ఆరోజున తెస్తే మరొక పని ఆ రోజుకు చేయలేడు. వేసవి కాలంలో ప్రత్యేకంగా ఇసుక దిబ్బలపై రెండు మైళ్లు పోయి కుండెడు నీళ్లు ఆడమనిషి బతే నెత్తిని పెట్టుకని, మగవాడైతే కావడి వేసుకుని, తీసుకురావడంతో ఆరోజుకు మరొక పని చేయలేడు. అంతటి శ్రమకులోను కావలసి ఉంటుంది. ఎన్నో ప్రణాళికలు వేశారు. కొన్ని బావులు పంచాయతీ సమితి తరఫున త్రవ్వించారు. ఒక్కొక్క బావికి 20 వేల నుంచి 40 వేల వరకు ఖర్చు ఐనది. ఇంత ఖర్చు పెట్టి త్రవ్విన తరువాత రెండు సంవత్సరాలలో అవి ఎండిపోతున్నాయి. కోస్తా ప్రాంతం అంతటా నీటి ఎద్దడి ఏర్పడినట్లు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ఇంకా వేసవి కాలం ముందున్నది. ఇంజనీర్లు ఏమి చెబుతారో తెలియదు కాని నాబోటి లే మెన్‌కు వాటర్ లెవలు పడిపోతున్నదని అర్థం అవుతుంది. 20-40 వేల ఖర్చు చేసి ఇటు వంటి బావులు త్రవ్వడంకంటె మరొకటి చేస్తే మేలుగా ఉంటుంది 15-20 గ్రామాలకు ఎక్కడో ఒక చోట జలాధారం ఉన్న ప్రదేశం ఉంటుంది. ఊటనీరు వచ్చే చోటు ఉంటుంది. అటువంటి ప్రదేశంలో ఒక డీప్ బెల్ త్రీ ఫేజ్ ఓవర్ హెడ్ టాంకు కట్టి ట్యూబ్స్ ద్వారా గ్రామాలకు సరఫరా చేస్తే బాగుంటుంది. ఇటు వంటి స్కీములు ప్రభుత్వ ఆలోచనలో ఉన్నాయి. ఇచ్ఛాపురం తాలూకాలో ఒక చోట అమలులోనికి కూడా వచ్చింది. బావుల కంటె అటువంటి జలాధారాలను ఆధారంగా చేసుకుని స్కీములు అమలులోనికి తేవడానికి లైం పడుతుంది మంచి నీటి సమస్యను పరిష్కారం చేయడానికి వార్ ఫుటింగ్ మీద ఒక కార్యక్రమం కావాలి. చాలా చోట్ల రోడ్లు లేవు. వేసిన మట్టి రోడ్లు మట్టిలో కలిసిపోయాయి. ఇవి పంచాయతీ రాజ్ మంత్రి చూసుకుంటారంటే అక్కడి పరిస్థితి మీకు తెలియనిది కాదు. బ్లాకులు నెలవారీ జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాయి. వారు పని చేసుకుంటారు, గ్రాంటు ఇస్తాము అంటే కాదు. అక్కడ టెక్నికల్ సిబ్బంది లేదు, అక్కడ ఉండే సూపరైవ్వైజరు వల్ల అయే పనులు కావు. పిడబ్లుడి తరఫున ప్రత్యేకంగా పది గ్రామాలకు ఒక వాటర్ టాంకు నిర్మించే ఏర్పాటుచేసి దానిద్వారా ప్రతిగ్రామానికి నీరు సప్లయి చేసే కార్యక్రమం వెంటనే చేయకపోతే చాలా తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుంది. నీటి ఎద్దడి గురించి చాలా చోట్ల సభలు, ఆందోళన జరుగుతోంది. ప్రభుత్వం వెంటనే దీనికి సంబంధించిన డిపార్టుమెంటు ఉద్యోగులను

పిలిచి మంచి నీటికి గతిలేని పరిస్థితి రాకుండా చేయడం అవసరమని మనవి చేస్తున్నాను. ఇచ్చాపురం నుంచి తడ వరకు మనకు కోస్తా ప్రాంతం, సముద్ర తీరం ఉంది. తమిళనాడుకు కూడా ఇంత సముద్రతీరం లేదు. మహారాష్ట్రకు లేదు. మొన్ననే ముఖ్యమంత్రిగారు కాకినాడ వెళ్లి షిప్పింగ్ హార్బర్‌కు ఫౌండేషను వేసారు. కేంద్ర ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో భావనపాడు వద్ద ఫిషింగ్ హార్బర్‌కు శాంక్షన్ చేసింది. రోడ్లు మొరలైనవి వేస్తున్నారు. త్వరగా ప్రభుత్వం ఎస్టిమేట్లు, ప్లానులు తయారు చేసుకోవలసి ఉంది. కోస్తా తీరాన ఇచ్చాపురంనుంచి తడవరకు రోడ్డు వేయడం చాలా ముఖ్య అవసరం. మైనరు పోర్టుల అభివృద్ధి విషయం మనం గమనించవలసి ఉంది. క్రొత్తవి మైనరు పోర్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఎల్. ఐ. సి. నుంచో బ్యాంకుల నుంచో వేరే ఆర్థిక సంస్థలనుంచో ప్రభుత్వం డబ్బు తెచ్చి గోడవున్లు కట్టించి మెయిన్ రోడ్లకు మైనరు పోర్టులనుంచి రవాణా సౌకర్యం కలిగిస్తే ప్రభుత్వానికి అదనమైన ఆదాయం వస్తుంది. కోస్తా ప్రాంతంలోని వారికి చేతి నిండా పని దొరుకుతుంది. కోస్తా ప్రాంతంలో ఫిషర్మెన్ మాత్రమే కాకుండా ఇతర వెనుకబడిన తరగతుల వాళ్ళు చాలా మంది ఉన్నారు. అందరూ పేదవారు, కష్టజీవులు. దేశం మొత్తం మీద జనాభా పెరిగితే శ్రీకాకుళం జిల్లాలో జనాభా తగ్గింది, ఈ విషయం మంత్రిగారు గమనించి ఉండాలి. క్రిందటి శాసనసభలో శ్రీకాకుళం జిల్లానుంచి 19 నియోజక వర్గాలుంటే 1971 సెన్ససు తరువాత ఈ సారి అవి 18 కి తగ్గాయి. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 18 నుంచి 19 కి పెరిగాయి. ఎందువల్ల అక్కడ జనాభా పెరుగుతోంది ? ప్రభుకు తెరువు లేక అక్కడి కష్టజీవులు కుటుంబాలతో తరలిపోయి వేరే ప్రాంతాలలో నూటలు మోసుకుని రిక్షాలాగి ఇటువంటి పనులు చేసి జీవిస్తున్నారు. బరంపురం దగ్గరనుంచి పూరీ వరకు మొగల్‌సరాయి వరకు ఇటువంటి వారు శ్రీకాకుళం జిల్లా నుంచి వెళ్ళిన వారు కనిపిస్తారు, మైగ్రేషను అనేది అక్కడ పర్మనెంటు ఫీచర్. ఎప్పుడు జరుగుతూనే ఉంటుంది. ప్రభుత్వం పట్టించుకోదు. ఇండస్ట్రియల్ సెంటర్లు 14 ఓపెన్ చేసారు. భవనాలు కడతాం అని మంత్రిగారు చెప్పారు. ఇండస్ట్రియల్ సెంటర్లుకు భవనాలు కట్టగానే సరికాదు కదా. ఒక ఆలోచన, కార్యక్రమం ఉండాలి. మామూలుగా పరిశ్రమ పెడతాను అని దరఖాస్తు పెడితే నెల రోజులు నేను ఏ పాపం చేసాను అనే పరిస్థితులు ఏర్పడి బాధపడుతున్నాడు. ఎక్కడకు వెళ్లినా పనులు కావు. లేబిలుపైన క్రింద పెడితేకాని కావేమో నాకు తెలియదు. పనులు మాత్రం కావు. దీనికి ప్రత్యేకమైన సిబ్బంది ఏర్పాటు చేయాలి ఎవరైనా ఇంత డబ్బు పరిశ్రమలో పెట్టగలను అని చెబితే చాలును, అతనికి లైసెన్సు, మిగతావి తెప్పించి ఇచ్చే బాధ్యత డిపార్టుమెంటు తీసుకోవాలి. ఆ విధంగా చేసిన నాడు పరిశ్రమలు పెట్టడానికి ఎక్కువ మంది ముందుకు రావడమే కాదు, అన్ని రాష్ట్రాల కంటె మన రాష్ట్రం ఒకటవ నెంబరు రాష్ట్రంగా మధ్య తరహా పరిశ్రమల విషయంలోను చిన్న తరహా పరిశ్రమల విషయంలోను కుటీర పరిశ్రమల విషయంలోను అభివృద్ధి కాగలదనడంలో సందేహం లేదు. డిపార్టుమెంటు పద్ధతిలో ముందు మార్పు రావాలి.

డిపార్టుమెంటు వారు మారనిదే ఇది ఎప్పటికి అభివృద్ధి చెందదు. జిల్లా అధికారులు ఎవరెవరు ఎంత పెట్టుబడి పెట్టగలుగుతారనేది తెలుసుకొనే పరిస్థితిలో వుండాలి. ఏడబ్బుతో ఎక్కడ పరిశ్రమ పెడితే లాభము వుంటుందో సమాచారం డిపార్టుమెంటు పెట్టుకుని వుండాలి. అప్పుడే చెన్నారెడ్డిగారి ప్రభుత్వ కాలములో ఉపకారం జరిగిందనుకొంటారు ఆ విధంగా పనులు చేసి అభివృద్ధి సాధించాలి. దానిల్లా తప్పసరిగా అభివృద్ధి వుంటుంది. కోస్తా రోడ్ విషయం, మంచి నీటి విషయంలో శ్రద్ధ తీసుకోవాలి, నోకాన్ఫిడెన్స్ మోషను పందర్భములో కొన్ని విమర్శలు నా మీద వచ్చాయి. వ్యవధిలేక అప్పుడు చెప్పలేకపోయాను. అపొజిషన్ లీడరు యింట్లో కార్పెట్స్ లేవా అనే విమర్శ వచ్చింది. అపొజిషన్ లీడరుగా అవి కావాలి, యిది కావాలని ప్రభుత్వాన్ని ఆడిగానేమో ఆర్థిక మంత్రిగారు చెప్పాలి. పొరపాటునో, గ్రహపాటునో అపొజిషన్ లీడరుకు కాబినెట్ మంత్రి హోదా యిస్తూ ఆర్డరు పాస్ చేశారు. దాని ప్రకారం నేను వున్న యిల్లును 18 వేలు పెట్టి మరమ్మత్తు చేశారు. కొంత ఫర్నిచర్ పెట్టారు. అవమానకరంగా వుందని అధికార పక్షము అనుకొంటే పార్టీ సమావేశములో తీర్మానముచేసి తీసుకొనవచ్చు నాకు అభ్యంతరం లేదు. చౌకబారు విమర్శలను చేయవద్దు మేము చేసిన విమర్శలను విచారణ చేయండి. బుజువు చేయడానికి వీలైన విమర్శలను చేయవచ్చు. చేయకూడదని కాదు. ప్రతిపక్ష నాయకుల సంగతి ఏమిటి అన్నారు. 1980 మార్చి నుంచి 1979 మార్చి అయిపోతున్నది 49 సంవత్సరాలుగా చూస్తున్నాను. ముందు అధికార పక్షం సంగతి ఆలోచించి తరువాత నా సంగతి ఆలోచించాలని కాదు. అధికార పార్టీవారికి ఎటువంటి అనుమానం వున్నా ఇపుడు యిక్కడ ముఖ్యమంత్రిగారు లేరు. ఆర్థికశాఖామంత్రి రాజారాంగారు వున్నారు, వెంటనే ఒక అధికారిని నియమించి విచారణ చేసి చర్య తీసుకోవాలని నేరారోపణ పొందిన వ్యక్తిగా కోరుతున్నాము. వారు భయపడవలసిన అవసరం లేదు. నా దగ్గర పొరపాటు జరిగివుంటే లోకానికి చెప్పవలసిన బాధ్యత వారిది. వారు అధికారంలో వున్నారు. మేము అన్యాయాలను చేస్తే చేతకాని సి.ఐ.డి. వారి దగ్గర వుందనుకొంటే నేను దానిని మరమ్మతు చేస్తాను. సి.ఐ.డి వారి దగ్గర వుంది కనుక ఆన్నీ బుజువు చేయించవచ్చు. సర్టైఫికేట్ చెక్ చేయించవచ్చును కదా. వారికేమీ అడ్డులేదు కదా. మాటలు చెప్పి దాటవేసే పద్ధతి మంచిది కాదు. అందువల్ల చౌకబారు విమర్శ చేసే పద్ధతి సరియైన సాంప్రదాయం కాదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను అధికారంలో వున్నవారికి మనవి చేస్తున్నాను. మీ మీద ఒక ఆరోపణ వస్తే బుజువు చేయండి సవాలు చేసి అడగడములో గొప్పతనము వుంది. ఇది అబద్ధము, అంగీకరించము అంటే మరింత అనుమానాలకు దారి తీస్తుంది. దాని వల్ల ప్రజలలో అపోహలు కలుగడానికి దారి తీస్తుంది. వారిలో జరుగుతున్న సంతకాల గురించి నేను మాట్లాడదలచుకొనలేదు. మా జనతాపార్టీ సంగతి తెలుసు. జనతాపార్టీ ప్రజల నుండి వచ్చింది. ప్రజలలోనే వుంది. మాకు అంతా బట్టబయలు ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. అధికారంలో వున్న పార్టీ వారు కాంగ్రెసు(ఐ)

దేశములో రెండు రాష్ట్రాలలో అధికారంలో వుంది. మిగతా చోట్ల కాంగ్రెసు(ఐ) ప్రతిపక్షములో వుంది. వారు అక్కడ అధికార పక్షము చేస్తున్న ఆక్రమాలను చూపించాలి. ప్రతిపక్షము వారు ఎప్పుడూ విమర్శిస్తారు. అంటే ప్రతిపక్షము విమర్శించడానికి కాకపోతే భజన చేయడానికి వుంటుందా? భజన చేయడానికి వారిలో పోటీ పడేవారు చాల మంది వుంటారు. మామీద ఆక్కసు పెట్టుకొన వలసిన అవసరం లేదు. నేను యిపుడు ప్రతిపక్ష నాయకుడిగా వుండవచ్చు. రేపు ఇంకొకరు రావచ్చు. అందువల్ల ప్రతిపక్ష నాయకుడు గాని, సభ్యులైన గాని, ఏదైనా మోసం జరుగుతున్నదనే సందర్భము వారు నోటీసుకువస్తే వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కప్పిపుచ్చాలని కోరడములేదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

11-10 a. m. ఫిషర్‌మన్ గురించి చెప్పాలి. ఒక ప్రశ్న కూడ వచ్చింది. చేపల ఎగుమతి వల్ల సంవత్సరానికి మనకు ఒకటిన్నర కోట్ల నుంచి రెండున్నర కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది మత్స్య శాఖా మంత్రిగారు 1 కోటి 40 లక్షలు వచ్చినదని చెప్పినటు జ్ఞాపకము. ఎక్కువ సంపాదించే అవకాశం వుంది. మనము ఇంత సముద్ర తీరమును కల్గినంతగా దేశములో మరే రాష్ట్రమూ లేదు. ఆంధ్రకు చాల నిడివి కల్గిన సముద్ర కోస్తా వుంది. దీనిని అభివృద్ధి చేయడానికి సంతృప్తికరమైన కార్యక్రమాలు లేవు. మత్స్యపారిశ్రామికులు గాని, చేనేత వృత్తులవారు గాని ఉద్యోగాలను యిమ్మని మిములను అడగడం లేదు. స్వయంపోషకంగా చేయ లని వారు కోరుతున్నారు. వారు వారి బ్రతుకు బ్రతికి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశాలు కల్పించాలని అడుగుతున్నారు. వారికి ఉద్యోగాల తాపత్రయంలేదు. రైతుకు గాని, చేనేత వృత్తులవారికి గాని కోట్ల రూపాయలు ఖర్చు అయినవి. 5 ప్రణాళికలలో రెండు వేల ఎల్లర కోట్లు కుటీర పరిశ్రమలకు ఖర్చు అయింది. చాల సంస్థలు వున్నవి. ఆక్కడున్న వారు ఎంతవరకు బాగు పడ్డారో తెలియదు. మంత్రి గారికి తెలిస్తే తెలిసి వుండవచ్చు. తెలుసుకోగలిగితే తెలుసుకొనే శక్తి వారికి వుంది. ప్రజలు వీటివల్ల ఏమి బాగుపడినారు? 47 సంస్థలు వున్నాయి. చిన్నవి, పెద్దవి కలిపి 47 సంస్థలు వున్నవి. కార్పొరేషన్ పెట్టారు. ప్రజల డబ్బు గవర్నమెంటుకు వచ్చిన దానితోనే కదా ఈ కార్పొరేషన్స్ పెట్టినది. అడుక్కునే వారినుంచి వారు బియ్యముకొన్నా, పప్పు కొన్నా, మరోకటి కొన్నా వారి నుంచి కూడ ప్రభుత్వానికి డబ్బు వస్తున్నది. ఆ విధంగా పేద ప్రజలనుంచి తెస్తున్న డబ్బు పెట్టుబడికింద పెట్టడానికి కార్పొరేషనుకు యిచ్చారు. ఆ కార్పొరేషనులో వున్న మేనేజిమెంటు పొలిటికల్ రిహేబిలిటేషన్ అని అడుగుతున్నారు. ఏ కార్పొరేషనువల్ల ఎవరు బాగుపడినారు? రిపోర్టు యిచ్చారా? అక్కౌంట్స్ యిస్తారు. మూటికి 99 వంతులు నష్టము. గవర్నమెంటు కంపెనీ అంటే నష్టము. నష్టము ఎందుకు రావాలి? అర్థము కాలేదు. ఇండో నిప్పన్ గురించి ముఖ్య మంత్రిగారి సమాధానము చమత్కృతితో కూడినదని నా అభిప్రాయం. స్పష్టమైన అభిప్రాయం కాదు, పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషనును పెట్టాము, ఆ

పరిశ్రమను ప్రోత్సహించిన తరువాత ఆ పరిశ్రమను అమ్మివేసి ఆ డబ్బు తెచ్చి మరొక పరిశ్రమని ప్రోత్సహిస్తామని చెప్పారు. అది తప్పు. ప్రైవేటు వారు ముందు ఖండసారి ఫ్యాక్టరీని పెట్టి, దాని వల్ల వచ్చిన లాభముతో దీనిని నిలబెట్టుకుని షుగర్ ఫ్యాక్టరీని కట్టినవారు వున్నారు. ఇప్పుడు దివాలా తీసినది అనుకోండి. బొబ్బిలి రాజాగారు మొదట సీతానగరంలో షుగర్ ఫ్యాక్టరీని పెట్టారు. దానిమీద లాభము తో బొబ్బిలితో ఒక ఫ్యాక్టరీ, మద్రాసులో ఏవో రెండు ఫ్యాక్టరీలు పెట్టారు. ఈ లాభము తీసుకుని దీనిని అమ్మివేసి మరొ టి పెడతాను అని అనలేదు అది తప్పు పద్ధతి. నష్టము వచ్చినపుడు పెట్టుబడి పెట్టి ఫ్యాక్టరీ నడిపి చము, లాభము వచ్చి నపుడు అమ్మివేస్తామనడం ప్రజలను మోసం చేయడమవుతుంది. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయడమవుతు ది. అది సరియైన పద్ధతి కాదు. ఇండోనిప్పన్ బేరింగ్ లిమిటెడ్ అనేది భారత దేశములో ఏకైక పరిశ్రమని నాకు తెలిసిన భోగట్టా. దానిని కొలాబొరేషనులో పెడతాము అనడం కన్న మరొకటి లేదు. శ్రీకాకుళం జిల్లాలో సోపడా దగ్గర సోడా ఫ్యాక్టరీని పెట్టారు. అది చావదు, బ్రతుకదు డబ్బు అయిపోతున్నది. మేనేజిమెంటులో సరియైన వ్యక్తులను పెట్టకపోవడం వల్ల సరిగా నడవడం లేదు. గత సంవత్సరం ఉప్పెన, గాలివాన వచ్చిందు వల్ల నీరు ఎక్కువ విస్తరించినది. అందువల్ల గత సంవత్సరం ఉప్పు బస్తాలు అమ్మారు. ఈ సంవత్సరం పున్నకు సున్న, హళ్ళికి హళ్ళి. సరియైన ఏర్పాటు లేదు. మన రాష్ట్రములోని విశాఖ పట్టణములో గాని, అటు ఒరిస్సాలోని పరదీప్‌లో గాని అల్యూమినా ఫ్యాక్టరీని పెట్టే ఏర్పాటు జరుగుతున్నది.

అల్యూమినియం ఫ్యాక్టరీకి ప్రధానమైన ముడి సరుకు కాస్టిక్ 11-20 a.m.
సోడా అది లేక పోతే అల్యూమినియం ఫ్యాక్టరీ నడవదు సోపడ ప్రధానమైన ఉప్పు గల్లి. అక్కడ కాస్టిక్ సోడా ఫ్యాక్టరీ పెట్టవచ్చు. దాని గురి చి ప్రయత్నించండి. లేకపోతే కేంద్రానికి అప్పగించండి. ఇక షుగర్ ఫ్యాక్టరీల గురించి చెప్పాలి ప్రజల నుండి 20,30,40 లక్షలు షేర్ ఎమౌంట్ వసూలు చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కోటి కోట్ల రూపాయలు లోన్ రూపంలో ఎడ్వాన్స్‌రూపంలో పెట్టింది. ప్రజల సొమ్ము ప్రభుత్వ సొమ్ము వీటిల్లోవుంది. ప్రభుత్వ సొమ్ము అన్నా ప్రజల సొమ్మే, ప్రజల సొమ్ము అన్నా ప్రజల సొమ్మే కనుక అది వృధా కాకుండా వుండటానికి ప్రత్యేక చర్యలు తీసుకుని ఈ 8 ఫ్యాక్టరీలు పూర్తి చేసినప్పుడే మన దేశంలో పరిశ్రమాభివృద్ధి జరుగుతుందనే నమ్మకం అందరకూ కలుగుతుంది. కనుక అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Ch Parasurama Naidu:—Sir, once upon a time when my good friend Mr Latchanna has assumed office in the early stages as the Leader of the Opposition and also as the Minister of the Cabinet rank he has propounded a very good theory, namely responsive co-operation shall also be the duty of the opposition It is not mere criticism or bitter criticism but also a responsive co-operation from a

public platform. This wholesome doctrine was propounded and I see a thorough failure of the entire doctorine in the functioning of the opposition during all this time. There appears to be a catalogue of all destructive criticism. There appears to be a list of all insinuations and repetitions, not one time, I think this is fifth time the same catalogue of grievances, mistakes and errors have been repeated and they are not tired. I think there is nothing wrong, there is nothing irritable that can be thought of.

Sir, in course of criticism of the Government's administration, I have heard Mr. Jaipal Reddy often times spoke in English and with eloquent expression, sometimes brilliance overdoing itself and landing itself in futility. You have got a catalogue of increasing offences, this offence is 600 and that offence is 100. From where he got industriously all this information, but out of that he has an inference which is quite incorrect, on the other hand I say the increasing number of offences which have been brought on record, which have been prosecuted do show the vigilance of Government is very much more than it used to be before. That inference he has failed to draw, but I do agree and join with our friends. It is a common concern of all of us that the administrative machinery shall be geared up, shall be reformed and that it should be made to function more usefully. There is absolutely no difference. Many of our friends who are now adorning the opposition and those who are adorning the treasury benches were ex-ministers. The collective effort of these people has landed us where we are today and if it is unsatisfactory it is a collective failure of all of us. So, the administrative machinery shall be geared up. On that we have no difference. The misfortune is, we are working with a machinery of administration which is more or less of the British type of the bureaucrat type, which is less of life, less of vigour and more of wooden nature, static in its approach to the peoples's problems. There is no doubt about it. We are all feeling the same. Unfortunately the representatives of the people will have to be working with this machinery. Karl Marx has side that whenever a new type of State has to be established the old machinery of the administration will have to be dismantled and a new machinery suited to the new aspirations will have to be built up. We are to run a welfare State, we are to carry the objective of the welfare State. Unfortunately the machinery is yet to be moulded for these objectives. We can not dismantle them, because ours is not a violent revolution and therefore we have to put up with some of these inefficiencies and inadequancies and yet it is our duty and we all shall cooperate and we all shall lend our hand to the Government of the day in order to see that our common objectives are achieved. One of the

main criticism is the failure of the law and order. I say that it is not a fair criticism. It is not a constructiv criticism. How is law and order failing? There is a riot that has taken place between naval men and shipyard men or the riot that has taken place because of the conflict between the students and the bus people. These are organised group which have become very conscious and assertive, which have become very sensitive in their approach. What happened at Visag ? A naval man happened to tread upon the heels of the trade union gentleman. One of them is out of order and they came into conflict and all of a sudden the entire clean had overtaken It had overtaken without thinking whether there is reason or no reason, whether it is good or no good. If the students are delat with or attacked, the entire student community will come forword and there was necessary enforcement of law and order on some incidents. Is it a failur of the law and order? There is something which needs pure correctiveness and there we have to cooperate and do things.

Mr Speaker:—Sir, I do not say that ther is nothing wrong but there is something that requires 11-30. a.m.
mutual understanding Here is a national problem. This house is a Republic one and you are presiding there as our guiding spirit Are we the representatives of the people. Can we claim with conscious that we are conducting with due consideration for the law and order Are we acting according to the rule in every case perhaps not according to the rule. Is it correct that a bench shall be thrown a mike shall be broken or a member standing up on to bench and than cry about the whole world. Are these things setting example for the people young people inffammable in their mind and in their spirits follow us They see us in the newspapers what we do that sets an example And they have ready excuse to conduct themselves out of law and order. Therefore law and order shall be born in us We are the law givers when we are not responsible for each other in the house how are we intitled to criticise them for failure of law and order.

Bus route:—Making a statement that in the entire state all the villeges will be connected with buses nodoubt is a hyperbolic statement On account of over enthusiam some such statements are made and they should be avoided.

Collection of rents:—I submit that collection of rents shall not be coercive but they ate bound to be collected. It should be collected with more persistant and intensive approach rather than with coersive methods. we are in democracy, After all theyare all our masters They are giving us money. If they have got money, why hould they fail

to pay. On the other hand the villagers are flooded with debets. Please get statistics of every village you will find that every villages having debets of lakhs of rupees. That shows continuous recurring budget. Every village calls for sympathic consideration but not coercive approach.

Paddy:—This is the problem which concerns every body. Paddy is procured from the ryots and it is again sold by F.C I. Why should there be so much price difference? It is a subject or debate for over so many years So far the Government has not found a remedy to it. On the one sd e as the ryots are suffering for want of good price and on the other, in the maket we are having the same price continuing. Government should look into this and a remedy shall be found otherwise the people will think that you are not efficiently administering.

I found that criticism of the opposition is a more or less centered on the Chief Minister I am sure the Chief Minister is a person who can absolve much attack. He needs no support from any of us This is criticism of Shastipurti Celebrations. I do not see any vulgarity in any Shastipurti Celebrations, but the criticism has gone to the maximum extent. That has to be abandoned. After all these celebrations are personal. I never celebrated my birthday. Some of the people like Chowdary Charan Singh have celebrated their birth days. Mr Charan Singh has celebrated his birthday when he was not in office but he was in office the earlier year, and he was the Head of a particular group My good friend Mr. Gowthu Latchanna also did his Shastipurthi Celebration I am not thinking that it is wrong, Ther fore, that subject shall not be politicalised, Most of the Opposition Members were in the Reception Committee of Dr Channa Reddy Shastipurti Celebrations.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, 1451 కోట్ల 55 లక్షల 36 వేల 800 రూపాయల వినిమయం కొరకు ఆమోదం పొందాలని యీ ప్రభుత్వం అంతిమంగా ఎపోర్షిప్రియేషను బిల్లు పర్వేశ పెట్టింది. సహజంగా చర్చ అనంతరం యీ ఆమోదం ప్రభుత్వానికి లభిస్తుంది. వారికి మెజారిటి వు ది గాబట్టి అధికారం వుంది గాబట్టి యీ ఆమోదాన్ని పొందుతారు తిరిగి ఖర్చు చేసుకుంటారు. ఈ సమయంలో ప్రభుత్వ దృష్టికి ముఖ్యంగా యీ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న అధికార పార్టీ సభ్యులందరి దృష్టికి యీ సభ దృష్టికి ఒక విషయాన్ని సవినయముగా తెస్తున్నాను. ఏవో రోడ్లు గరించి, బస్సుల గరించి యింకేదో రెండు సమస్యల గురించి మాట్లాడేదానికంటే చర్వితచరణంగా తిరిగి పిష్టపూర్తి చేసేకంటే, యి తవెద్ద మొత్తాన్ని యీ రాష్ట్ర ప్రభుత్వము ఖర్చు పెట్టదలచుకున్నప్పుడు యీ రాష్ట్ర ప్రభుత్వము యీ డబ్బును వినియోగించే దగ్గరుంచుకుంటున్నటువంటి రాజకీయ మైనటువంటి సాంఘిక మైనటువంటి విధానాలు

పద్ధతులు ఏమిటో అనేది చెప్పాలి. ఏ పద్ధతుల్లో ఖర్చు పెడుతున్నారు? 1400 కోట్లే కాదు ఎన్నికోట్లు అయినా ఖర్చు పెట్టవచ్చు డబ్బు ఖర్చుపెట్టే సందర్భములో ఎలా టి విధానాన్ని అమలుపరచడానికి ఏమి సాధించడానికి యీ డబ్బును వినియోగిస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించడం లేదని మనవి చేస్తున్నాను. డబ్బు ఖర్చు పెట్టడమనే విషయములో మన దేశములో ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకోడానికి ప్రణాళికలు వేసుకున్నాం ఎంత ఖర్చు పెట్టుకున్నాం. నా మనవి. ఈ డబ్బు ఖర్చుకంటే డబ్బుతో నిమిత్తం లేకుండా లేక వేలకోట్ల రూపాయల అవసరం లేకుండా ఆలోచనా శక్తిని సాంఘిక విధానాలను మార్చడానికి స్ట్రాటేజిక్ ఎప్రోచ్ తీసుకుంటే యీ ప్రభుత్వం యిన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన తరువాత సక్రమమైన ఫలితాలు సాధించడానికి అవకాశాలు వున్నవని చెబుతున్నాను అటువంటి అవకాశాన్ని ప్రభుత్వం వుపయోగించుకోవడం లేదు ఇంతకుముందు మిత్రులు పరశురామనాయుడు గారు కారల్ మార్క్స్‌ను కోట్ చేశారు రక్తపాతముతో కూడిన విప్లవం కాదు గాబట్టి కఠిన చర్యలు తీసుకోవాలి, యీ యంత్రాంగాన్ని సిస్టమేటిక్‌గా మార్చకపోతే ఫలితాలు రావని చక్కటిమాట చెప్పారు.

ఒక ప్రభుత్వ యంత్రాంగమే కాదు. ఈ సాంఘిక వ్యవస్థలో ఇప్పటికి 11-40 a. m.
గుదిబండగా ఉండి అన్నిరకాల అభివృద్ధికార్యక్రమాలను ప్రతిఘటిస్తూ ముందుకు పోనీయకుండా, ఫలితాలు రానీయకుండా, ఎన్నివందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా నిష్ప్రయోజనం చేసేడటువంటి విధానాలను కాపాడుకొంటూ ఉండడంవల్ల ఈ ప్రభుత్వం ఇన్నికోట్లు ఖర్చుపెట్టినా జయప్రదం కాలేదని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు విద్యావిధానం తీసుకోండి. ఎందుకు విద్యా విధానం మీద ఇన్ని కోట్లు ఖర్చు పెడుతున్నాము ఈనాడు ఎన్ని వందల కోట్లు విద్యా విధానంమీద ఖర్చుపెడుతున్నామో దానిలో ఆమూలాగ్రమైన మౌళికమైన మార్పులు లేనిదే, సాంఘిక ప్రయోజనాలకు, ఉత్పత్తి ప్రయోజనాలకు, ఉత్పాదక శక్తుల అభివృద్ధికి దానిని ముడిపెట్టకపోతే ఆ డబ్బు అంతా నీళ్ళలో పోసినట్లే అవుతుంది. దానివల్ల సాంఘిక ప్రయోజనాన్ని సాధించడం లేదు. ఇలాంటి విధానాన్ని మార్చడానికి ప్రభుత్వం ఎందుకు సిద్ధంగా లేదు? ఎందుకు కాలయాపన చేస్తున్నది? ఎందుకు స్టాటస్కో విధానానికి పాల్పడుతున్నారు, ఎందుకు బండిదొర్లించుకొని పోదామనే విధానానికి పాల్పడుతున్నారు? మనం ప్రజల తరపున ప్రజాసేవలో వుండలకు బాధ్యతలు తీసుకోలేదా? వాగ్దానాలు చేయలేదా? అందరికన్నా ఉత్తమమైన అగ్రస్థానంలో, శాసనసభలో కూర్చొని ప్రజల సమస్యలను పరిష్కరించే ధర్మకర్తకు చేతిలో పెట్టుకొని విస్మరించడం ఉంతవ్యం కాదుకదా; మన్నించడానికి వీలులేదు కదా? డబ్బుతో ఖర్చు లేనటువంటి, డబ్బు ఖర్చుతో ప్రమేయం లేనటువంటి విధానాల మార్పు విషయంలో ఈ ప్రభుత్వం బాధ్యతగా ప్రవర్తిస్తున్నదా? ఈ ప్రభుత్వానికి విధాన మార్పు గురించి బాధ్యతలేదని, పాత విధానాలను కొనసాగించే పాత పద్ధతులలో కార్యక్రమాలు సాగించే పాత విధానాల వెనక ప్రయోజనాలు పొందుతున్న

భూస్వామ్య వర్గానికి, పెట్టుబడిదారీ వర్గానికి, మధ్యతరగతి వర్గానికి, దోపిడి వర్గాలకు, ఇంకా జీవనాన్ని, ప్రాణాన్ని కొంత కాలం తమ ఆధ్వర్యంలో, తమ నాయకత్వంలో కొనసాగించడానికి పూనుకొంటున్నారు తప్ప మౌళికమైన చర్యలకు ఈ ప్రభుత్వం సంసిద్ధంగా లేదని నేను స్పష్టంగా మనవిచేస్తున్నాను. తరువాత లాండ్ రిఫారమ్స్ గురించి చెబుతాను. లాండు రిలేషన్సుకు ఎన్నో వందల కోట్లు అక్కరలేదు. నేను ఇదివరకు మనవిచేసాను. శాసనసభలో ముఖ్యమంత్రి గారు ఇదివరకు వాగ్దానం చేసారు. మేము అవసరమైన అధికారాలను తిరిగి కేసులు పునర్విచారణ చేయడానికి, మళ్ళీ భూములు సంపాదించడానికి కలెక్టర్లకు ఇస్తామని అన్నారు. అది పాక్షికమైన ఎస్యూరెన్సు మాత్రమే. ఈనాడు భూసంస్కరణల చట్టానికి మీరు ఖచ్చితంగా తిరిగి సవరణలు చేయండి ఆ సవరణలు చేయడానికి మీ లా డిపార్టుమెంటుకు చేత కాకపోతే ఈ భూసంస్కరణల మీద నమ్మకమున్నటువంటి పార్టీల నాయకుల్ను, బాధ్యతగల సాంఘిక కార్యకర్తలను కూర్చోబెట్టి సమిష్టిగా ఆలోచించిఅవసరమైనసవరణలు శాసనసభనుపిలచి చేయండి. అవసరమైతే ఇది నాన్ జస్టిషియబుల్ చేయండి. ఢిల్లీలో ఉన్న అధికార పార్టీని, ఢిల్లీలో ఉన్న పార్టీ వారిని అడగండి. కోర్టులలో పెట్టి విమర్శించడానికి వీలులేకుండా భూసంస్కరణల చట్టాలను నాన్ జస్టిషియబుల్ చేసి ప్రజాస్వామ్య పద్ధతులలో ప్రజా ప్రతినిధులు చేసిన నిర్ణయాలను అమలుపరచే విధంగా ఉండేట్లు చేయండి. అందులో రాజ్యాంగానికి భిన్నంకాదు, ప్రాథమిక హక్కులకు భిన్నం కాదు. డైరెక్టివ్ ప్రిన్సిపుల్సును పూర్తిగా తుచ తప్పకుండా అమలుపరచే పద్ధతిలో ఉన్నప్పుడు, సావధానంతో కూడినటువంటి సక్రమమైన చర్యను ఈ ప్రభుత్వాన్ని తీసుకోమంటే తీసుకోవడం లేదు దానికి సిద్ధంగా లేరు. మేము ఒత్తిడి చేసినప్పుడు తప్పించుకోజాలక, గత్యంతరం లేక అక్కడక్కడ కొన్ని వాగ్దానాలు చేస్తున్నారు. వారే ప్రజలకు బాధ్యతగా వాగ్దానంచేసి అధికారంలో కూర్చున్నారు. వారు రోజుకు ఒకసారి వాగ్దాన భంగం చేస్తున్నారు. ఈ వాగ్దాన భంగాలు చేసే ప్రభుత్వానికి ఇన్ని కోట్ల డబ్బు ఇచ్చి ఈ సంఘాన్ని, ఈ దేశాన్ని పరిపాలించమని చెప్పడం నాకు మాత్రం చేత కాదు. నేను మాత్రం దానికి దోహదం చేయను. ఖచ్చితంగా మళ్ళీ ఈ అవకాశాన్ని పురస్కరించుకొని ఈ ప్రజా స్వామ్యవాదులకు మనవిచేయదలచుకున్నాను. చట్టాన్ని మార్చడానికి వీలులేదని, మార్చడానికి ధైర్యంలేని ఈ ప్రభుత్వానికి ఇంత పెద్ద డబ్బు ఇచ్చి, ఇంత అధికారం ఇచ్చి ఈ బాధ్యతలు అప్పగించడం అక్రమం, అన్యాయం అని మనవిచేస్తున్నాను. ఇళ్ల స్థలాల గురించి మంత్రిగారు చెప్పారు. ఇది చర్వితచరణమే కావచ్చు గాక, కాని మంత్రులు చెబుతున్నారు. మేము 50 వేల ఇళ్లు గ్రామాలలో, 50 వేల ఇళ్లు పట్టణాలలో కడతామని చెబుతున్నారు. పట్టణాలలో 5 వేల రూపాయలతోను, గ్రామాల లో ప్రతివాడికి 500 రూపాయలనుంచి 1,000 రూపాయలవరకు ఇచ్చి ఇళ్ళు కట్టిస్తామని అంటున్నారు. అది కూడా మేము 200 రూపాయల చొప్పున ఇస్తాము, 200 రూపాయలు ఫుడ్ ఫర్ వర్కు క్రింద ఇస్తాము, మిగతాది బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు నుంచి వస్తుందని అంటున్నారు. ఇన్ని

పద్ధతులలో చేస్తున్నారు, చేయండి. మీరు కష్టపడి డబ్బు సంపాదించడంలో నాకు అభ్యంతరం లేదు. కాని ఈ డబ్బు సంపాదించడానికి మీ దగ్గర ప్రణాళిక ఉండాలి. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో 20 లక్షల నుండి ఇళ్ళు లేనటువంటి నిర్భాగ్యులు ఉన్నారు. కనీసం 5 సంవత్సరాలలో ఆ 20 లక్షల ఇళ్ళు కట్టించడానికి ప్రణాళిక వేసుకోండి. దానికి 400 కోట్లు రూపాయలు అవసరం. ప్రతి సంవత్సరానికి 70, 80 కోట్లు పెడతాము. అందులో 20 కోట్లు ప్రభుత్వం వారు పెట్టండి. మిగత 60 కోట్లు ఇన్స్యూరెన్సు కంపెని కాని సహకార సంఘాలు కాని వేరే ఏజన్సీలు ద్వారా కాని సేకరించండి. సేకరించి ఒక బృహత్తరమైన పథకాన్ని రూపొందించి అన్ని పక్షాల సహాయం తీసుకొని మీరు ఈ కార్యక్రమం చేయండి. కాని ఏదో 500 రూపాయలు ఇస్తాము, 200 రూపాయలు ఫుడ్ ఫర్ వర్కు క్రింద ఇస్తామని చెప్పడం బాగుండలేదు. ఆ విధంగా చెప్పడం లాంఛనప్రాయంగా చెప్పడమే అవుతుంది. మొక్కుబడి క్రింద చెప్పడం అవుతుంది కాని ఈ బృహత్తరమైన సమస్య శాశ్వతంగా పరిష్కరించే వైఖరి కాదని మనవి చేస్తున్నాను. తిరిగి ఆలోచించండి. తిరిగి ధైర్యంతో పెద్ద ఎత్తున ముందుకు రండి. అప్పుడు ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది తప్ప వేరే మార్గం లేదు మంత్రులు మనవి చేశారు భూశిస్తు విధానాన్ని సంపూర్ణంగా మార్చడానికి ఒక కమిటీ వేసాము, బహుశా ఆ కమిటీ రిపోర్టు ఈ శాసన సభ సమావేశం పూర్తి అయ్యేలోగా వస్తుంది. ఇప్పుడున్న లాండు రెవిన్యూ మార్చివేసి శాస్త్రోక్తమైన ఒక ప్రోగ్రెసివ్ లాండు టాక్సేషను విధానాన్ని ప్రవేశపెడతామని అన్నారు. అది ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో వేస్తారో, అమ్ముకునేప్పుడు వేస్తారో ఏ విధంగా వేస్తారో తెలియదు. అనేక రిపోర్టులు ఉన్నాయి రాజ్ కమీషన్ రిపోర్టు మొదలుకొని అనేక రిపోర్టులు మన దగ్గర ఉన్నాయి వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని భూమి పన్ను విధానాన్ని శాస్త్రీయంగా సంస్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది ఆ సమయం చేయిదాటి పోయింది ఇంక లాభం లేదు. ఇప్పటికైనా మీరు అతి వేగంతో, తొందరగా ఈ సమస్యను పరిష్కరించి భూమి శిస్తు విధానాన్ని శాస్త్రీయమైన పద్ధతులలో పేదవారిమీద ఏ విధమైన పన్ను భారం లేకుండా పెద్ద ఉత్పత్తిదారులపైన పన్ను పడేట్లు, రాష్ట్రి బొక్కసానికి తగు విధంగా డబ్బు వచ్చేట్లు సంస్కరించాలని మనవి చేస్తున్నాను.

పంచాయితీ రాజ్ ఎన్నికల గురించి నేను చెబుతాను. ప్రజలు నవ్వుతున్నారు. గ్రామాలకు వెళితే, జిల్లాలకు వెళితే ఎన్నికలు అవుతాయా, మీ మాటలు నమ్మకమేనా, ఏప్రిల్, మే, అయిపోయింది, జూన్ మాసం అయిపోతున్నది, వర్షాలు వస్తున్నాయి. ఇప్పుడు ఎక్కడైనా ఎవరైనా హైకోర్టుకు వెళితే, ఎవరైనా స్టే తీసుకుంటే ఆ కాస్త పుణ్య కాలం పోతుంది, ఈ సంవత్సరం పంచాయితీ ఎన్నికలు జరుగవని ప్రజలు అనుకుంటున్నారు. ఇది అంత దూరం పోయింది. అందుచేత పంచాయితీ ఎన్నికల గురించి, సమితి ఎన్నికల గురించి ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకొని ఈ వేళ, రేపటిలోగా ముఖ్యమంత్రి గారు ప్రకటన చేయాలని కోరుతున్నాను. అది వారి ప్రభుత్వానికి మంచిది,

మాకూ మంచిది. ప్రజలకు కూడా మనమొక్క స్థానిక స్వపరిపాలనా యంత్రాంగాన్ని త్వరగా నిర్మించుకుందామనే విశ్వాసం ఉండడానికి ఖచ్చితమైన నిర్ణయం ప్రకటించాలని మనవి చేస్తున్నాను.

తరువాత వ్యవసాయ శాఖ గురించి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ శాఖ ఉత్పత్తిని, పెంచడానికి, ఉత్పత్తి పెంచే రైతాంగానికి చేస్తున్న సహకారాన్ని నేను ఏమీ తక్కువ అంచనా వేయడం లేదు. కాబట్టి వారికి తప్పకుండా అభినందనలు తెలియజేస్తున్నాను. ఉత్పత్తి చేస్తున్నటువంటి లక్షల, కోట్ల రైతాంగంయొక్క కృషిని కూడా అభినందిస్తున్నాను. కాని వారు పండించిన పంటకు విలువకట్టిన నాధుడు లేడు వారు తమ స్వంత కాళ్ల మీద నిలబడి స్వావలంబన విధానంపైన ఉత్పత్తి చేసి గ్రామీణాభివృద్ధి కోసం లక్షల, కోట్ల విలువచేసే సంపాదన సృష్టిస్తూ ఉంటే దానికి విలువకట్టిన నాధుడు లేడు. దానిని రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ రైతులు అష్టకష్టాలకు గురి అవుతున్నారు అటువంటి సందర్భాలు కొనసాగుతున్నప్పుడు ఈ శాసన సభలో మనం చర్చించాము విమర్శించాము. అప్పుడు మంత్రులు వాగ్దానం చేసారు. కనీసం వచ్చే పంటనుంచి అయినా వారు మార్కెట్లో ఆమ్ముకోదగిన పంటలను అన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కేంద్ర సంస్థలతో కాకుండా రాష్ట్రసివిల్ సప్లయిస్ కార్పొరేషనుద్వారా కొంటామని, కొనే బాధ్యత తీసుకుంటామని అన్నారు. అవసరమైతే యంత్రాంగాన్ని ఎక్కువ చేయండి. గిడ్డంగులు సంపాదించుకోండి, ఇళ్ళు అద్దెకు సంపాదించుకోండి ఏదైనాచేసి ఒక యుద్ధ ప్రాతిపదికమీద రైతాంగం యొక్క పంటలను తప్పకుండా కొంటామని మౌఖికమైన వాగ్దానం చేసి ఆవరణలో రుజువుచేసుకుంటే తప్ప లేకపోతే ఈ రాష్ట్రంలో రైతాంగంయొక్క విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోతుందని హెచ్చరిస్తున్నాను.

తరువాత కనీస వ్యవసాయ వేతనాల గురించి చెబుతాను. వ్యవసాయ కార్మికులకు కాని చేనేత కార్మికులకు కాని ముఖ్యంగా దళిత వర్గాలుగా ఉన్న బడుగు వర్గాలుగా ఉన్న వారియొక్క సమస్యలను గుర్తించి కనీస వేతనాలు నిర్ణయించడం జరుగలేదు. జరిగిన నిర్ణయాలను, పాతనిర్ణయాలను సవరించడంలేదు. అమలుపరచడం అసలే లేదు. అమలుపరచే యంత్రాంగం లేదు. బాధ్యుడు లేడు అడిగేవారు లేకుండా ఉన్నారు. అనేకమంది తెల్లదుస్తులవారు, ఉద్యోగస్థులు, ఎన్.జి.ఓలు కోరికలు సాధించుకొంటున్నారు. సంతోషమే, వారికి నేను వ్యతిరేకిని కాను. అది సరిపోదు అంతకంటే అనేక రెట్లు గ్రామీణ ప్రాంతాలలో హీనంగా ఉన్నటువంటి సామాన్య ప్రజానీకానికి—వ్యవసాయ కార్మికులకు చేనేత మొదలైనవారికి కనీసవేతనాలు నిర్ణయించాలని మన విచేస్తున్నాను.

ముఖ్యంగా లా అండ్ ఆర్డరు గురించి చెప్పవలసి ఉంది. గత సంవత్సరం నుంచి మన రాష్ట్రంలో స్త్రీలపైన అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయి: అనేకసందర్భాలలో జరుగుతున్న అత్యాచారాలపైన, వేదపల్లిపైన జరుగుతున్న అత్యాచారాలపైన రాష్ట్ర ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకున్నదో చెప్పలేదు

వాటిని బాధ్యతగా కంట్రోల్‌లు చేయాడానికి, తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నది చెప్పలేదు. మేము చూసుకుంటాము మాకు పోలీసు సిబ్బంది ఉంది, మేము ఆలోచిస్తాము అని చేస్తాము అనే సామాన్యమైన పరిస్థితి కాదు అని మనవి చేస్తున్నాను, మీరు ఎంత వరకు అయితే ఇటువంటి నేరాలకు కారకులు అయినవారిని పట్టుకొని డిటరెంటు పనిష్‌మెంటు ఇవ్వరో, కచ్చితమైన చర్యతీసుకోరో, దేశంలో వాళ్ళు చేస్తున్న దుర్మార్గాన్ని ఖండించే టటువంటి అభిప్రాయంరాదో, లేక ఇలా చేస్తున్నప్పటికి కళ్ళు మూసుకొనికూర్చొని, చేతులు దగ్గర పెట్టుకొని కూర్చున్నటువంటి పోలీసు అధికారులపైనా మీరు ఖచ్చితమైన చర్యతీసుకోరో, పోలీసు డిపార్టుమెంటు పూర్తిగా స్ట్రీమ్‌లైను చేయరో అంతవరకు ఈ రాష్ట్రములో శాంతియుత పరిస్థితులు రావు. అందుకొరకు లా అండ్ ఆర్డరు భాగు పడాలి అంటే, ముఖ్యంగా దళిత వర్గాలు హరిజనులపైన అత్యాచారాలు తగ్గాలి అంటే అన్నిటికంటే ముఖ్యంగా స్త్రీ జాతి యొక్క గౌరవాన్ని రక్షించవలసిన అగత్యము ఉన్నది అంటే వెంటనే ప్రభుత్వం లా అండ్ ఆర్డరును స్ట్రీమ్‌లైను చేసి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య:— నేను ఈ బిల్లును సపోర్టు చేస్తూ కొన్ని అభిప్రాయాలు చెప్పదలచుకున్నాను, ముఖ్యంగా ఈ సంవత్సరం జరిగినటువంటి ఎసెంబ్లీ సమావేశాల గురించి యోచన చేసినట్లయితే చాలా విచిత్రమైన సంఘటనలు జరిగిపోయాయి. ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ఈ అసెంబ్లీ పైన ఏదో చక్కని చర్చలు జరుగుతాయని ఏవో కొన్ని మంచివి జరుగుతాయని కాని దురదృష్టవశాత్తు మనకు ఉన్నటువంటి కాలములో 50 శాతానికన్నా ఎక్కువ యదార్థముగా మనంవ్యర్థము చేసుకొన్నామని అభిప్రాయంనాకు ఉన్నది. ఏదీ చర్చ జరగకుండా మంచి విషయాలు చర్చ జరగకుండాఎప్పుడు చూసినా రేప్స్ గురించి గాని లేకపోతే ఒక కైర్తిమని గురించి గాని చర్చిస్తూనే మనం కాలాన్ని గడుపుకున్నాముగాని మనకు ఉన్నటువంటి సదవకాశాన్ని కూడ ఉపయోగించుకోలేక పోయినామని చెప్పి చింతిస్తున్నాను. మరి ఈ రేప్సుగాని, కైర్తిముగాని ఈ చెన్నా రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాతనే సృష్టించబడ్డాయా, అంతకుముందు లేవా మానవత్వంలో మన రామరాజ్యంలో గూడా చాకలి వాడు వేసినటువంటి నింద లేవా ?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— రేపు అనబడే అతిహీనమైన ఘోరమైన దుర్మార్గాన్ని గురించి ఒక విధమైన సమర్థించే ధోరణిలా మాట్లాడడం శాసన సభకు అవమానం అని గౌరవ సభ్యునకు మనవి చేస్తున్నాను. దయచేసి ఆ సబ్జెక్టు వదలి పెట్టండి.

శ్రీ కె. వెంకటరామయ్య :— ఇది ప్రభుత్వపరంగా జరుగుతున్నవిషయం ఇది విమర్శించడం మంచిది కాదు. మన దేశానికి మంచి కార్యక్రమాలు ఎన్నో ఉండగా వీటిని విమర్శించడం మాత్రమే మంచిది కాదు. అని నేను సపోర్టు

చేయడం కాదు. మానవత్వంపై నమ్మకం ఉన్న ఎవరూ వాటిని సపోర్టు చేయరు. పైమునె మనం ఏ విధంగా ఉపయోగించుకుంటున్నాము అని చెప్పేదానికి మాత్రమే ఇట్లా అంటున్నాను. ఏదీ ప్రగతి లేదు, ఎక్కడా ప్రగతి లేదు అని అంటున్నారు. ప్రతి విషయంలోనూ, ఎడ్యుకేషను గాని, సోషల్ ఎక్టివిటీస్ గాని బ్యాంక్ వర్కు వారి అభివృద్ధి కార్యక్రమంలో గాని కావలసినంత ప్రగతి ఉండగా ప్రగతి లేనే లేదు అని ఒకటే పాట పాడితే ప్రజలు ఏమాత్రం మెచ్చుకుంటారో నాకు మాత్రం అర్థం కావడం లేదు. ఇప్పుడు ఈ రాజకీయ విధానంలో మనం స్వేచ్ఛగాలులు పీలుస్తున్నాము అంటే మరి ఈ దేశం కోసం 1942 లో ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని బాధపడినవారి కృషివల్లనే. అటువంటి వారికి వెంగళరావు ప్రభుత్వము ప్రామిస్ చేసిందిగాని ఏమి చేయగలిగింది ? కాని చెన్నారెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత పొలిటికల్ పెన్షన్, ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ అనేవాటికి ఏలాంటి రిజర్వేషనులు లేకుండా, పీరియడ్ విషయంలోగాని, ఆదాయం విషయంలోగాని ఏమీ బాధలు లేకుండా అందరికి దేశంకోసం పాటుపడినవారందరికి వచ్చేట్టు చేసినటువంటి సత్కార్యం మరచిపోకూడదు. ఇట్లా చెప్పుతున్నట్లయితే చాల విషయాలు ఉన్నాయి, భూమి పంపిణీ విషయంలోగాని, ఇళ్ల స్థలాల విషయంలోగాని, సోషల్ ఎక్టివిటీస్ లోగాని ఎన్నో కార్యక్రమాలు అభివృద్ధికరం అయినవి జరుగుతూ ఉంటే, ఏదీ జరగలేదు, అని మాట్లాడడం అది కేవలం పేపరు పబ్లిసిటికోసము ఉపన్యాసములకు పనికి వస్తుందిగాని ప్రజలను మాత్రము మనం ఏమాత్రం, మోసం చేయలేమని ప్రతిపక్ష సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈనాడు మీరు సమాజంలోనికి వెళ్ళి చూసేవాళ్ళు ఏమి అనుకుంటున్నారో ఒకసారి యోచన చేస్తే తెలుస్తుంది. అందుచేత ఏమీ అభ్యుదయం జరగలేదు అని చెప్పి ఊహించడం చాలాపొరబాటు. ఇప్పుడు సిటీలో కన్‌జెషన్ తగ్గించడానికి వన్ వే ట్రాఫిక్ కొన్ని స్థలాలలో పెట్టారు. దానికి కూడా 15 లక్షల రూపాయలు ఇచ్చామని అన్నారు. ఎవరు ఇస్తారు, ఎందుకు ఇస్తారు ? బిజినెస్ పీపులు ఇస్తారా ? ఆపరేటర్సు ఇస్తారా ? బెగ్గర్స్ ఇస్తారా ? ఇటువంటి అపోహాలతో మనం సమయం అంతా వేస్టు చేస్తున్నాము కాని ప్రగతితో కూడుకున్న కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. I congratulate our Finance Minister for the progress- We are already going ahead with the progress, we are for domocracy.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడు 1275, 98, 95, 900 రూపాయలు మనం వోటు చేసేది 176, 16 40, 400 చార్జిడ్ మొత్తం కలిసి 1451, 55, 91 800 రూపాయలకు ఇప్పుడు మనం అమోదం తెల్పబోతున్నాము సుమారు 2 నెలలు బడ్జెట్ సమావేశాలు జరిగాయి. అన్ని అయిపోయినాయి. ఇప్పుడు ఎప్రొప్రియేషన్ బిల్లు ఆమోదించుకోబోతున్నాము ఈమొత్తం సెషనులో మనం సాధించిన విజయం ఏమిటి అనేది మనం కాస్త జాగ్రత్తగా చూడాలి. ముఖ్యంగా నేను మనవి చేసేది ఏమిటంటే ప్రజలకు సంబంధించిన పునాది సమస్యలు మీరుఏమైనా పరిష్కరించారా ? ఏమిటి? భూసంస్కరణల విషయంలో మనకు పునాది ఆలోచనే మార్పురావాలి శారీర

శ్రమ చేయనటువంటి వ్యక్తులకు భూమి అనేది లేకుండా మొత్తానికి మొత్తంగా తీసి పంచిపెట్టడం అనే కార్యక్రమం చేపట్టినప్పుడే, సమగ్రమైన భూసంస్కరణ అని చెప్పబడుతుంది. పోనీ అంత తీవ్రమైన సంస్కరణలు చేయకున్నా కనీసం మీ చట్ట ప్రకారంగా అయినా మీరు చేసినటువంటి వాగ్దానం-అది ఏమిటి? వెనువెంటనే సరిగా అమలు జరగడానికి-భూసంస్కరణలు వమ్ము చేస్తూ భూస్వాములు ఎక్కడైతే భూమి తీసుకున్నారో అటువంటి కేసులను అన్నిటినీ తనంతటతామ గాని లేకపోతే ఇతరులు ఎవరైనా ఫిర్యాయత్ చేస్తే గాని విచారణ జరిపే అధికారం కలెక్టరుకి ఇస్తూ మేము సవరణ చేస్తాము అన్నారు. అదే రకంగా తాలూకా, జిల్లా రాష్ట్ర స్థాయిలో అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేయండి. ఆ జరిగినటువంటి అవకతవకలన్నిటిని సరిదిద్దడంకోసం మీరు చట్టములో మార్పు తెస్తామని అన్నారు. ఎమెండుమెంటు తేవడానికి ఇప్పుడు అవకాశం లేకపోయింది. కనీసం ఆర్డినెన్సు ద్వారా అయినా తెస్తారా? అని నేను ప్రశ్నించాము. ఇప్పుడు కూడా అదే ప్రశ్న వేస్తున్నాను. కనీసం ఆర్డినెన్సు ద్వారా అయినా తీసుకురండి. అదే రకంగా ప్రభుత్వ భూములు మొత్తం ఈ మార్చి ఆఖరు వరకు పంచాలని హడావుడి చేస్తూ ఉన్నారు. నిన్న నర్సంపేట పోయేటప్పటికల్లా 692 కేసులు నా చేతికి కట్టకట్టి ఇచ్చారు. ఇన్ని రోజులు పండుకొని పండుకొని ఇప్పుడు హడావుడి చేస్తున్నారు. ఇయర్ ఎండింగు వచ్చింది కాబట్టి ఉన్న ఫండ్సు అంతా ఖర్చు చేయండి అని అంటే దానికి కొన్ని దీనికి కొన్ని అడ్డగోలుగా చేసినట్లుగానే దీనిని కూడా అదే రకంగా అవకతవకలుగా చేయబోతున్నారు. ఏది ఏమైనా ఇక్కడ ఇంకొకటి గమనించవలసి ఉంటుంది లోగడ పట్టా ఇచ్చినటువంటి వేదలకు భూములు ఇంకా కబ్జా ఇవ్వబడలేదు. భూములు ఇంకా ధనికుల క్రింద ఉన్నాయి. వీటిని తీసుకొనే కార్యక్రమాన్ని మీరు ఎప్పుడు ఏ రైము లోగా దీనిని పూర్తి చేస్తారు? నేను ఇది 5, 6 సంవత్సరాలనుంచి కంప్లయింటు చేస్తున్నప్పటికి ఈ రోజుకి కూడా అప్పజెప్ప బడలేదు అనే విషయాన్ని మరొకసారి మీ దృష్టికి 12.00.noon
తీసుకువస్తున్నాను. అనర్హులైనవారికి పట్టాలుఇచ్చారు. రద్దుచేయమని అంటున్నాం. నానియోజక వర్గంలో అనేక కేసులు ఇచ్చాను. జాయింట్ కలెక్టరు వాటి విషయంలో ఏమి శ్రద్ధ తీసుకోవడం లేదు. గత సమావేశంలో ట్రయిబల్సు, నాన్ ట్రయిబల్సుకు సంబంధించిన భూమి సమస్యలు తీసుకువచ్చినప్పుడు మంత్రి గంగా రెడ్డిగారు ఒక వాగ్దానం చేశారు. అది ఏమంటే ప్రభుత్వ భూమి అయిన పక్షంలో ట్రయిబల్ ఏరియాలోని నాన్ ట్రయిబల్సుకు మాగాణి అయితే 5 ఎకరాల వరకు, మెట్టకు 10 ఎకరాల వరకు వాళ్ళ స్వాధీనంలోకి ఉంచే విధంగా మారుస్తాము అన్నారు. ఇంతవరకు ఏ విధమైన మార్పు రాలేదు. అట్లాగే ట్రయిబల్స్ భూములు నాన్ ట్రయిబల్స్ కొన్న కేసులో ఆ నాన్ ట్రయిబల్స్‌ను తొలగించకుండా, నాన్ ట్రయిబల్స్ భూమి ట్రయిబల్స్‌కు యివ్వవలసి వచ్చినట్లయితే నాన్ ట్రయిబల్స్‌కు వేరే ప్రభుత్వ భూమిని చూపించి నిరాధారులుగా చేయకుండా ఉంచడం గానీ, లేకపోయినట్లయితే 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట కలిగివున్నటువంటి నాన్ ట్రయిబల్స్‌కు అంతకు

పైన ఉన్నటువంటి వారినుండి తీయడం గానీ ఏదో రకమైన సవరణ చేయిద్దాము అన్నారు. గత సమావేశంలో చేసిన వాగ్దానం ఇప్పటికైనా నెరవేర్చుకోవాలని కోరుతున్నాను. అట్లాగే ఇళ్ళ స్థలాల విషయంలో ఇళ్ళు కట్టుకోడానికి కనీసం రెండు వేలైనా ఇవ్వాలని చెబుతున్నాము. స్థలాలు ఎక్కువగా మంజూరు చేసి ఇవ్వాలి. యిప్పుడు కేటాయించిన డబ్బు చాలదు. దానికోసం తీవ్రమైనచర్య తీసుకోవాలని కోరుతున్నాను. పట్టణాలలోను, పల్లెలలోను వెన్వెంటనే చేయవలసి యుంటుంది. వ్యవసాయ కార్మికులకు వారి కనీస వేతనాల విషయంలో ఇప్పుడు వున్న చట్టం సవరించవలసి యుంటుంది. ఉన్న చట్టం అమలు జరపడానికి అవసరమైన యంత్రాంగం ఏర్పాటు చేయవలసి యుంటుంది. ఇప్పటి మాదిరిగా వేగ్ గా ఏజేల్, పట్వారీలకో, తాసిల్దారుకో అప్పగిస్తే అయ్యేపని కాదు. ఫారెస్టు భూముల విషయంలో పాత బేరూన్లు అన్నింటిని మెహసూరా నుంచి మినహాయించండి, రెవిన్యూ డిపార్టుమెంటుకు అప్పగించండి, భూములు అన్నీ పేదలకు పంచండి అన్నాము. ఆ పాలసీలో ఇప్పటికైనా మార్పు తెచ్చుకోవాలని కోరుతున్నాను. బాండెడ్ లేబర్ ఏక్టు పెద్దపెద్ద భూస్వాములు, జమీందార్లు ఉన్నచోట అమలు జరపడం లేదు. వారిని చూడడంతోనే మీరు బట్టలు తడుపుకుంటున్నారు. మామూలు రైతాంగం ఉన్న చోటనే అమలు చేస్తున్నారు. అది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర. కాబట్టి భూస్వాములు ఉండి, కట్టుబానిసల విధానం ఎక్కడైతే ఉందో ఆ గ్రామాలలో అమలు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా రైతాంగం పంటగురించి వచ్చినప్పుడు మా సుందరయ్యగారు స్పష్టంగా చెప్పారు. ప్రతి సంవత్సరం విత్తనాలు వేయకముందే, మీరు ఒక నిర్ణయం చేయండి, ఫలానా పంటకు క్వింటాలుకు ఇంత ధర అని. అప్పుడు రైతు తన అవసరాన్ని బట్టి ఎంత పంట వేసుకోవాలి, ఎంత పంట పండించుకుంటే ఎంత డబ్బు వస్తుంది, దానితో తన అవసరాలు ఎట్లా తీర్చుకోవాలో ప్లాను వేసుకుంటాడు. ఇది ఇప్పటికి చేయడంలేదు. ఇప్పటికైనా చేయండి. తొలకరిలో అట్లాగే దాళ్వా సమయంలో, ఖరీఫ్‌లో, రబీలో పంట విత్తనాలు వేయకముందు ఆ పంటకు ధర నిర్ణయించండి; ఆ ప్రకారంగా మార్కెట్టులో అది అమ్ముడు పోయేట్లుగా, రైతుకు ఆ ధర ముట్టేట్లుగా, ఏర్పాట్లు చేసి, బాధ్యత మీరే వహించవలసియుంటుంది. భూమిశిస్తు రద్దుచేయాలని మేము కోరుతూవచ్చాము. కనీసం సంత్సరానికి 5 వేల రూపాయలు ఆదాయం వచ్చే వారిమీద పన్నుల భారం పడకుండా చూడండి. అందువల్ల పర్చేజ్ చెక్‌ను ప్రవేశపెట్టండి. ఇది ఎలక్ట్రిసిటి బిల్లుల విషయంలో కూడా వర్తింప చేయాలి. పర్చేజ్ చెక్స్ ప్రవేశ పెట్టినట్లయితే చిన్న రైతులను మినహాయించడానికిఅవకాశం ఉంటుంది. అప్పటి వరకు 12 పైసలకు యూనిట్ చొప్పున రేటు తగ్గించాలని కోరుతున్నాను. పారిశ్రామిక కార్మికుల విషయంలో పారిశ్రామిక సంబంధాలు బాగాలేవు. లేబర్ డిపార్టుమెంట్ ఎలా ఉందంటే పులితోలు కప్పుకున్న మేకలాగా ఉంది. దాని చేతిలో అధికారాలు ఏమీ లేవు. పెత్తందార్లకు, పెట్టుబడిదార్లకు సలాం పెట్టడం తప్ప వేరుగా లేదు. ఫక్టరీలను సమూలంగా సవరించండి. పెట్టుబడిదార్లు కార్మికుల హక్కులకు భంగం కలిగించకుండా, వారిని అదుపులో పెట్టే విధంగా అధికారాలు మీ చేతిలోకి

తీసుకోండి. జరిగినటువంటి ఒప్పందాలు అమలు జరిగేట్టు అవసరమైన మార్పులు తీసుకురండి. ట్రేడ్ యూనియన్ హక్కులు గుర్తించండి, కాపాడండి. సీక్రెట్ బ్యాలెట్ ద్వారా యూనియన్ ఎన్నికలు జరిపించండి. మైనారిటీ యూనియన్‌కు కూడా రిప్రజంటేషన్ అవకాశాలు ఇవ్వన్నీ కూడా కలిగించాలని మనవిచేస్తున్నాను పోటీ యూనియన్‌లను ప్రోత్సహించి కార్మికులలో చీలికలు తెచ్చే విధానాలు ప్రభుత్వం విడనాడాలని కోరుతున్నాను. ప్రయివేటు రంగంలోని మేనేజిమెంట్లు కూడా యిటువంటి దుష్కృత్యాలకు దిగకుండా చూడాలి. వర్కు చార్జిడ్, ఎన్. ఎమ్. ఆర్. వర్కర్సు విషయంలో మీరు చేసిన నిర్ణయం సంతృప్తికరంగా లేదు. కంటింజన్సీస్ వర్కర్సు విషయం అసలు మీరు ఇంతవరకు తాకనేలేదు. ఆలోచిస్తాము అంటున్నారు వాళ్లకు కూడా మినిమమ్ వేజెస్ ఇవ్వండి. మినిమమ్ డేస్ పని గ్యారంటీ చేయండి. పని లేని రోజులలో వారికి రిజైనింగ్ అలవెన్సు ఇచ్చేఏర్పాటు చేయాలి. పారిశ్రామిక లేబర్‌కు అందరికి మినిమమ్ వేజెస్ ఏర్పాటు చేయాలి. నిరుద్యోగుల విషయం చాలా తీవ్రమైన విషయం. దాని విషయం సత్వర చర్యలు తీసుకోవాలి. పంచాయితీ ఎన్నికల విషయంలో పార్టీ టిక్కెట్ల మీద అన్నిటికి ఎన్నికలు జరపాలని కోరుతున్నాను. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేట్లుగా తగిన జాగ్రత్తలు తీసుకోవలసి యుంటుంది. పరిపాలనలో వికేంద్రీకరణ జరపండి. తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రజా కమిటీల అజమాయిషి ఉంచండి. అప్పుడే అదిచక్కబడుతుంది. హోరిజాంటల్ కోఆర్డినేషన్ ఉండాలి తప్ప వర్టికల్ కోఆర్డినేషన్ పద్ధతి రద్దుచేయాలని కోరుతున్నాను. శాంతిభద్రతలు అతి తీవ్రంగా క్షీణిస్తున్నాయని చెప్పక తప్పదు. ఒక వారం రోజుల క్రిందట కడప జిల్లాలో ఒక బస్సు మీద బాంబులతో దాడిచేసి అరుగురిని చావగొట్టారు, 12 మంది గాయపట్టారు. దాంట్లో ఉన్న హెడ్ కానిస్టేబిల్ కూడా గాయపడ్డాడు. వరంగలు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో కాంగ్రేసు ఐ, నక్సలైట్లు కలిసి ప్రతిపక్షాల మీద దాడిచేస్తున్నారు. మొన్న 18 వ తేదీన నేను, సుందరయ్యగారు నర్సంపేటలో బహిరంగసభ పెడితే ఆరోజున మా మీద దాడిచేయడానికి నక్సలైట్లు పూనుకున్నారు. కాంగ్రెసు-ఐ వారు పూనుకున్నారు, కాని చేయలేకపోయారు. నేను నిన్న రాత్రి నా నియోజక వర్గంలో వెంకటాపురంలో బహిరంగసభ జరుపుకొని వస్తుంటే దారి కాచుకొని ఉన్నారు. ఈ రకంగా ఈ రోజుకు కూడా బాంబులు, రివాల్వర్లు పెట్టుకొని కాపలా కాస్తున్నారు. నా కేసు విషయంలో ఏమి జరుగుతుందో నేను అడగ దలచుకోలేదు. కానీ గ్రామాలలో భూస్వాములు చేతి బాంబులు, రివాల్వర్లు పెట్టుకొని నక్సలైట్లను,

కాంగ్రెసు-ఐ వారిని కూడకట్టుకుంటున్నారు. దీని పరిణామాలు ఏరూపము దాలుస్తాయో అది జాగ్రత్తగాఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఎస్.సి,ఎస్.టి., పెట్టు నామ్‌కేవాస్తే ఉంటున్నాయి. వాటిని విచారించే దిక్కులేదు. దానికి ఉన్న ఆర్డర్లు అమలు జరిపేది లేదు. దానిని సరిగ్గా అమలు జరపాలి. పోలీసు విషయంలో అఖిల పక్ష కమిటీలు పెట్టండి. పోలీసు మీద ప్రజా అజమాయిషీ

ఈ విధంగా అఖిలపక్ష ప్రజా కమిటీల ద్వారా ఉన్నప్పుడే అది ఏమన్నా చక్కపడుతుంది. లేకపోతే లేదు. ఎసంబ్లీ ఎఫెక్టివ్‌గా పనిచేయాలంటే, డిమాండ్సు మీద చిన్న చిన్న కమిటీలు చర్చ జరపడం అవసరం అవుతుంది. అప్పుడే ఉపయోగపడుతుంది. ఇరిగేషన్, డ్రయినేజి విషయంలో డ్రవుట్ ప్రాన్ ఏరియాకు ప్రయారిటీ ఇవ్వాలి. అట్లాగే మీరు చేపట్టే స్కీములు కూడా ప్రయారిటీ బేసిస్ మీద తీసుకోండి. ఇప్పటికి చేపట్టిన వాటిని త్వరగా పూర్తి చేయడానికి దృష్టి కేంద్రీకరించండి గానీ వాటిని స్లోగా కొనసాగించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రి పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం నుంచి మనకు రావలసిన భారీ పరిశ్రమలు అవి తిరుపతిలో వచ్చే రైలు వేగన్ల ఫ్యాక్టరీ గానీ, భాజీపేటలో వచ్చే డీజిల్ లోకో మోటివ్స్ ఫ్యాక్టరీ గానీ అమలు జరిగేట్లు చూడండి. జిల్లాలలో కంప్లయింట్ సెల్సు ఎట్లా తయారయ్యాయంటే దొంగకు తాళముచెవ్వి జిచ్చినట్లు తయారయ్యాయి. ఎవరైతే కంప్లయింట్స్‌కు గురవుతున్నారో వారే కంప్లయిట్స్ సెల్‌కు అధికారులుగా ఉంటున్నారు. ఈ పద్ధతి మారాలి, దీనివల్ల ఏమీ ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను. రాష్ట్రి సమగ్రతకు భంగం కలిగే చర్యలు జరుగుతున్నాయి. నేను అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. వీటిని ప్రోత్సహించ కూడదు, నిరుత్సాహపరచాలని కోరుతున్నాను. రాష్ట్రి సమైక్యతను కాపాడాలి. కరప్షను అతి తీవ్రంగా జరుగుతున్నది. పేపర్లలో చూస్తున్నాం. గోకా రామస్వామిగారు ఒక ఆరోపణ చేశారు. రామస్వామిగారి మీద మరొక ఆరోపణ చేశారు. ఏమైనా ఇది చాలా తీవ్రమైన పరిస్థితిలోకి పోతున్నది. దీనిని చక్కబెట్టుకోవలసియున్నది. ప్రభుత్వం ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే భూస్వామ్య, పెట్టుబడిదారీ అనుకూల విధానం అంతా పూర్తిగా వదులుకుంటే తప్ప ఈ సమస్యలకు పరిష్కారం దొరకదని మనవిచేస్తున్నాను.

12-10. p.m.

శ్రీ బి. నిరంజనరావు:—అధ్యక్షా, పట్టాభి సీతారామయ్యగారు ఒకమాట ఎక్కడో చెప్పారు—న్యాయవాదికే కేసులు ఉంటే, ఉపాధ్యాయుల పిల్లలే పరీక్షలు తప్పితే, డాక్టరు ఇంటిలోనే రోగాలు ఉంటే ఆ కుటుంబాలు ఎట్లా ఉంటాయని చెప్పారు. అట్లాగే మొన్న ఎక్సయిజ్ డిమాండ్సు గురించి మాట్లాడినప్పుడు—ఈ ఎక్సయిజ్ శాఖా మంత్రి గంగారెడ్డిగారు యీ శాఖ తీసుకున్న తరువాత గంగాళములో పానకం పోసినట్లుగా రాజారాం గార్కి డబ్బు బాగా వస్తోందనే సంతోషము ఉన్నా ఇది ఎంత అధ్వాన్నముగా ఉంది అంటే, వాస్తవముగా జరిగింది ఏమిటంటే 18వ తారీఖు రాత్రి బందరులో ఒక వ్యాపారి. చాలా చిన్న వయసు వాడు సినిమా హాలు దగ్గర మర్డరు చేయబడ్డాడు. అక్కడ పబ్లిక్ స్ట్రీటులో ఒక 15 గజాల దూరములో సారా దుకాణము ఉంది. నేను ఎందుకు చెబుతున్నాను అంటే బందరులో మున్సిపాలిటీ వారి అనుమతి లేకుండా మున్సిపల్ మార్జిన్సులో ఇష్టము వచ్చినట్లుగా సారా దుకాణాలు పెట్టారు. బందరులో 8, 4 కాలేజీలు ఉన్నాయి. బందరు ఎడ్యుకేషన్ సెంటర్, ఇండస్ట్రియల్‌గా పెరక్కపోయినా విద్యలో పెరిగింది. ఈ సారా దుకాణాలు వారు ఇచ్చినవి 50 అయితే ఇంకొక 50 దుకా

చాలు మున్సిపల్ స్ట్రీట్స్‌లో, మున్సిపల్ మార్కెట్స్‌లో పెట్టారు. ఇవన్నీ నేను ఎక్సయిజ్ డిమాండ్స్ టైములో చెపితే ఈ గంగాళం రెడ్డిగారు అవి తీసేస్తామని చెప్పారు. 20వ తారీఖున మున్సిపల్ కమిషనర్ నాకు ఉత్తరం వ్రాశారు. When the Municipal authorities wanted to remove the shops the Excise Superintendent interfered in the matter యిప్పుడు ఆ మంత్రిగారికి చెపితే నేను రిమార్క్స్ తెప్పిస్తాను అంటున్నారు. ఈ విధంగా సారా దుకాణాలు ఇష్టం వచ్చినట్లుగా పెట్టేసారు. ఇప్పుడే ఓంకార్ గారు చెప్పారు. బందరులో ఇటీవల ఆరు మాసాలలో మూడు మర్డర్లు జరిగాయి. ఈ మూడు మర్డర్లులో ఎక్యూజ్డ్ ఎవరూ అంటే అందరూ కాలేజీ స్టూడెంట్సే. అరున్ కుమార్ అని ఎక్కడో నార్త్ కాలేజీలో చదువుతున్న వాడు పెలవులకు వస్తే అతను కూడా Whether he actually participated or not రంగా రెడ్డిగారు ఇక్కడి నుంచి వెళ్ళిపోయారు. ఆయన ఉంబారని చెప్పాను. రాజారాంగారికి సంబంధించినదికాదు అయినప్పటికి ఆర్థికమంత్రిగారు మున్సిపల్ ఏరియాలలో మున్సిపాలిటీల అనుమతిలేకుండా రోడ్లమీద, మార్జిన్సులో సారా దుకాణాలు పెట్టకుండా చూడాలి.కృష్ణదేవరాయలు రాజ్యం చేసేవప్పుడు వీధులలో రత్నాలు అమ్మారని విన్నాము ; ఇప్పుడు ఈ రాజ్యములో ఎక్కడ చూసినా సారా దుకాణాలే. ప్రభుత్వ సారా - ఒక సామేత ఉంది; మాంసము తిన్నవారు ఎముకలు మెడకు కట్టుకోరని. సారా దుకాణాలకు కూడా హద్దు ఉంటుంది. త్రాగేవారు రహస్యముగా పోయి త్రాగి వస్తారు. అంతేకాని కాలేజీల ముందు, బ్యాంకుల ముందు, ఇండస్ట్రియల్ సెంటర్సు ముందు, ఇవన్నీ ఓపెన్ చేయడం ఏమిటి? ఇవన్నీ చూడాలని రాజారాంగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి):— అధ్యక్షా, ఈ బడ్జెట్ మీద ఈవేళ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, ముఖ్యంగా ఈ బడ్జెటులో వారికి చాలా డబ్బులు మినహాయించారు. అయితే ఇవి ఖర్చు పెట్టడంలోనే, ఇవి తీసుకోవడంలోనే కొన్ని ఇబ్బందులు జరుగుతూ ఉన్నాయి. అందువల్ల ముఖ్యంగా గ్రామాలలో ఇళ్ళు కట్టడానికి ఎక్కువగా డబ్బు ఖర్చు పెట్టమని కోరుతున్నాము. పట్టణాలలో ఉన్నవారికి స్థలాలు ఇస్తే, వారికి డబ్బులు ఉంటాయి. వారు కట్టుకోగలరు, దీనిని పూర్తిగా మార్పుచేయమని కోరుతున్నాను. పల్లెటూర్లలో డబ్బులులేక బాధలు పడుతూ వారు నానా కష్టం అయిపోతున్నారు. వారికి ఎక్కువగా ఈ మినహాయించిన డబ్బులో ఇవ్వమని కోరుతున్నాను. రైతులకు ఈనాడు అన్యాయం జరుగుతోంది. ఏలక్ట్రిసిటీ వారు ఫలానా అప్పుడు డబ్బుకట్టాలని బిల్లు ఇస్తున్నారు. కాని ఈవేళ పన్ను కట్టడానికి ముందు రైతుకు డిమాండు నోటీసు ఇచ్చే పద్ధతి రెవెన్యూశాఖ వారు ఖచ్చితంగా అమలు జరిగేట్లుగా శాశ్వత స్వీకరించమని చెపుతున్నాను. దాని వల్ల ఎంత డబ్బు కట్టాలి అన్నది రైతులకు ముందు తెలుస్తుంది. వారు కట్టగలుగుతారు. కాబట్టి రైతులకు ఖచ్చితముగా ఈ డిమాండు నోటీసులు ఇచ్చే పద్ధతి ఏర్పాటు చేయమని నేను కోరుతున్నాను. అయితే దురదృష్టవశాత్తు భూ ఆక్రమణ విధానం కొంచెము అరాచకాన్ని సృష్టిస్తోంది; దానికి ఆల్టర్‌నేటివ్‌గా ఎవరైనా పెద్ద రైతులు ఆక్రమించు

కొన్నారన్నది యథార్థము అయితే గవర్నమెంటు వారిని బయట పెట్టాలి. అన్ని పార్టీల సహకారంతోటి బయట పెట్టాలి. ఇతర పార్టీలలో పెద్ద రైతులకు సహాయము చేసే వారు కొంతమంది వున్నారు. అంతా ప్రత్యేకంగా మా పార్టీ మీద పెట్టి ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద భూస్వాముల మీదపిటిషన్లు వచ్చినప్పుడు వాటిని విచారణ చేయడానికి ఒక ప్రత్యేకమైన కమీషనర్‌ను పెట్టి విచారించమని నేను కోరుతున్నాను. ప్రత్యేకంగా పల్లెటూళ్లలో రైతుకు ఎక్కువ బడ్జెను ఎవరు అంటే వ్యవసాయకూలీ. ఈ వేళ రైతు తన ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకుంటున్నాడు కాని వేదవారు బియ్యాన్ని ఎక్కువ ధరకు కొంటున్నారు. యఫ్ సి ఐ జరుపుతున్న అన్యాయాన్ని మేము రెండు మూడు పర్యాయములు చెపాము. దీనిని దృష్టిలోకి తీసుకొని ఖచ్చితముగా రైతు తన ధాన్యాన్ని మిల్లు పట్టుకొని కొన్ని బస్తాలు అమ్ముకొనేలా చేయాలి. రైతులు మిల్లు పట్టించుకోడానికి వీలులేని పద్ధతి సివిల్ సప్లయి వారి రూల్స్‌లో గట్టిగా ఉన్నాయి. అవి మార్చి రైతు తన ధాన్యం మిల్లు పట్టించుకొని, తన లేబర్ కి ఇచ్చే పద్ధతి ఏర్పాటు చేసినట్లయితే లేబర్ కి తక్కువ రేటుగా బియ్యం దొరుకుతుంది. నేను చెప్పిన ఈ నాలుగు విషయాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఘట్టం శ్రీరామమూర్తి :— ఆధ్యక్షా, ఇవ్వాళ రు. 1,451 కోట్లు ఈ రోజుతో ప్రభుత్వపరం చేస్తున్నాము. వారి చేతిలో పెడుతున్నాము, రాజారాంగారి చేతిలో పెడుతున్నాము. అతను రాముడే కాదు రాజుకూడాను ఇప్పుడు ఒకటే మాట చేప్పవలసి ఉంది. పిల్లకు పెళ్లి చేసిన తరువాత అమ్మాయిని అత్తారింటికి అల్లుడు తీసుకుపోతూ ఉంటే కంట తడిపెడుతున్న తలిదండ్రులకు ఉండే భావం మాత్రమే ఇవ్వాళ పడుతున్నాము. ఆమ్మాయిని సమంగా చూసుకుంటాడా, అవస్థ పెట్టడు కదా బాధ పెట్టడు కదా, కొట్టడు కదా, ఆ పద్ధతిలోనే ఇంత డబ్బు మీ చేతిలో పెడుతున్నాము, తీసుకున్న డబ్బును దుబారా చేయకుండా సద్వినియోగం చేయండి, అనుకొన్న ఆశయాల కోసం దీనిని సక్రమముగా వెచ్చించండి అనే మాట ఇప్పుడు వారికి చెప్పవలసి ఉంది. అది మొట్టమొదటి విషయం. అనేకమైన మాటలు ఇంతవరకు చెప్పినటువంటివి మరల చెపుతున్నారు అంటే ఎన్ని చెప్పినా చెవిటి వాడి ముందు శంఖము ఊదినట్లే ఉంది. కుంభకర్ణుడికి దోమ కుడితే లేస్తాడా? మేము ఎన్నో చెప్పాము. ఈ ప్రభుత్వం అన్నిటిని చేస్తుందని, ముందడుగు వేస్తుందని చెప్పాము. తనకు మద్దతుగా ఉన్నటువంటి మహా మనుష్యులు, మంత్రివర్యులు, ముఖ్యమంత్రి ఈ యంత్రాంగమును మేము మా మాటలతో కదిలించగలుగుతాము అనే నమ్మకం నాకు కలుగుతుందని నేనేమీ చెప్పలేను. మంత్రులు పదే పదే పత్రికలలో చేసిన ప్రకటనలు చూస్తూ ఉన్నపుడు అరచేతిలో వైకుంఠము పలుమార్లు చూపించారు. వైకుంఠము మాత్రమే కాదు. ఈ రీజనల్ కమిటీస్‌కు సంబంధించినంతవరకు, ఈ పేనల్స్‌కి సంబంధించినంతవరకు త్రిశంకు స్వర్గాన్ని కూడా ఒకటి సృష్టించారు. మార్చి 31తో అయిపోతోంది. వారు మీదకు రానివ్వరు. ప్రజలకు అరచేతిలో వైకుంఠము, ఈ

వెనకబడిన ప్రాంతాల హక్కుల రక్షణ, అభివృద్ధి కార్యకర్మాలకు వినియోగించే ఈ కమిటీలకు త్రికంకు స్వర్గం. ఇది ప్రభుత్వం చేసినటువంటి పనుల్లో ఒకటి; చెప్పవలసిన ముఖ్యమైన వాటిల్లో మొదటిది. నేను రాజారామ్‌గార్కి ఒకటి చెప్పవలసి ఉంది. వారు గతానికి వర్తమానానికి వారధివంటి వారు. ఇదివరకటి ప్రభుత్వములో, నేటి ప్రభుత్వములో ఉన్నతమైన పదవులలో ఉన్నటువంటి వ్యక్తి రాష్ట్ర సమగ్రత కోసం, రాష్ట్ర సమైక్యత కోసం ఎన్నెన్నో త్యాగాలు చేసినటువంటి మహానీయులను ఒకసారి మనము స్మరించుకోవలసి ఉంది ప్రపంచము మొత్తము మీద తెలుగు మహాసభ ఒకటి ఆ నాడు జరుపుకున్నాము. రెండవది 12-20 p.m.
మళ్ళా మేము చేసుకోవాలి అని వారు అడిగితే—జూన్ మాసములో అడిగితే, మలేషియా నుండి ప్రెసిడెంటు వచ్చి ఈ ప్రభుత్వాన్ని అర్థిస్తే మీరు ఇవ్వవలసినది ఏమిటి? రు. 6 లక్షలు గత జూన్‌లో అడిగారు. వారి సమావేశాన్ని వాయిదా వేయమని ఈ ప్రభుత్వం కోరింది. రు. 6 లక్షలు పోవైడు చేశారు కాదు. బాగుందా మీకు, న్యాయముగా ఉందా? మాకు పైము చాల లేదని ఆ మధ్య విద్యాశాఖ మంత్రిగారు అన్నారు. ఎంత పైము ఇస్తే సరిపోతుంది. ఒక జీవిత కాలం పాటు రైలు లేటయిందని ఎవరో అన్నారు—అలాగ ఉంది. మరల తిరిగి ఆలోచించండి. అంతేకాదు, హిస్టరీ అండ్ కల్చర్ ఆఫ్ తెలుగు స్పీకింగ్ పీపుల్—దీనికోసం కాంప్రహెన్సీవ్ గా దీనిని తయారు చేయడం కోసం మంచి ఉన్నతమైన, విద్యావంతులైన, ప్రతిభగల మేధావులతో, ప్రజ్ఞావంతులతో, చరిత్ర కారులతో ఒక కమిటీని వేసి రు. 2.50 లక్షల ఖర్చుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాము ఆ రోజున. మూడు సంవత్సరాలలో ఈ పని పూర్తి చేస్తామని అనుకున్నాము. వారు సోర్స్ మెటీరియల్ కూడా తయారుచేశారు. డాక్టరు రాయప్రోలు సుబ్బారావుగారు అధ్యక్షులు. అయితే తరువాత ఇంటర్ నేషనల్ తెలుగు ఇనిస్టిట్యూట్‌కి ఈ బాధ్యత అప్పగిస్తే బాగుంటుందని అనుకొన్నాము. వారు ఈ కార్యక్రమానికి ఉపక్రమించారు. ఈ డబ్బు మొత్తం ఖర్చయింది. రెండు వాల్యూమ్ సోర్స్ మెటీరియల్ తయారుచేయడానికి కావలసినది అంతా జరిగింది. ఇంకా పని కావలసి ఉంది. వారు ఒక విశాలమైన పథకం వేసుకొన్నారు. 20 వాల్యూమ్స్ ఏడు సంవత్సరాలలో సమగ్రమైన ఒక ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర తయారుచేయాలని. ఏది ఇప్పుడు? తయారు చేయడం కోసం ప్రయత్నం చేస్తూ ఉంటే అనేకమైన పేనల్స్ వేసుకుంటూ, కమిటీలు వేసుకుంటూ పోషల్ హిస్టరీ, పొలిటికల్ హిస్టరీ, లిటరేచర్ హిస్టరీ ఇవన్నీ వారు యూనిట్స్ క్రింద విభజన చేసుకొని పనులు సాగిస్తూ ఉంటే, మాకు డబ్బు కావాలని అడిగితే ఈ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తూ ఉంది. పని ముందుకు నడవకుండా అడ్డుపడుతున్నారు, డబ్బు ఇవ్వకుండా వెనక వేస్తున్నారు. ఎవరినో మీరు తీసుకు వచ్చారు ఏవో పదవులలో పెట్టారు ఫరవాలేదు. కాని, ఈ పనికి మాత్రం వాయిదా వేయకుండా, అడ్డుపెట్టకుండా ఎన్ని లక్షలు అయినా కానివ్వండి—ఈ రాష్ట్రానికి, ఈ ప్రజలకు ఒక చరిత్ర ఉందనేది శాశ్వతముగా ఒక గ్రంథస్తము చేయనివ్వండి. దానిని తిరిగి నేను మరల విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది వైండప్ చేయమంటున్నారు. భావన్స్ జర్నల్ వారు హిస్టరీ అండ్ కల్చర్ ఆఫ్ ఇండియన్

పీపుల్ 12 వాల్యూమ్స్ వ్రాశారు. ఈ భూమి ఉన్నంత కాలం, ఈ దేశం ఉన్నంతకాలం, ఈ చరిత్ర ఉండిపోతుంది. ఆ పని ఎందుకు చేయనివ్వరు. ఇంత కాలం కలసి ఉన్నటువంటి రాష్ట్రం తాలూకు చరిత్రను వ్రాయడములో బాధ ఏమయినా ఉందా? కష్టం ఏమయినా ఉందా? దయచేసి ఆలోచించండని కోరుతున్నాను. తెలుగు తూర్పు ఫేజెస్—యుగయుగాల తెలుగు సంస్కృతి అన్న పద్ధతిలో ఒక ఎగ్జిబిషన్. ఇదివరకు ప్రభుత్వములో రూ. 25 లక్షలు కేటాయించారు. భవన నిర్మాణం చేయడానికి కేటాయించారు. కొంత డబ్బు ఖర్చయింది 1977 నవంబరు నుంచి ఈ పని ఆగిపోయింది పని జరగడం లేదు. భవనం ఎక్కడ ఉంది ఏమిటి? డబ్బు కేటాయించినటువంటి మొత్తము ఉన్నది. ఈ పని జరగడం లేదు. మహాశయా, ప్రభుత్వం పడుకున్నా నాకు అభ్యంతరం లేదు. ఆ కార్యక్రమం మాత్రం పడుకోనివ్వకండి, ఈ చేత్తో పడుకోపెట్టకండి ఇదే మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎగ్జిబిట్స్ ఇందులో పెట్టడం కోసమని రూ. 25 లక్షలు సాంక్షను చేశారు. సంవత్సరానికి రూ. 5 లక్షలు—అయిదు సంవత్సరాలలో 25 లక్షలు ఖర్చు పెడతాము అన్నారు. ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసుకొన్నారు. వారు కావలసిన వస్తువులను అన్నిటినీ కూడా పరిశీలన చేశారు. 60 వేల రూపాయలు; అప్పుడే బేరం కూడా ఆడారు. కాని డబ్బు రిలీజ్ చేయరు. ఆ సరుకు తేవడానికి వీలులేదు. ఇదీ ఉన్నటువంటి పరిస్థితి. గోరా గారు చనిపోయారు పాపం. ఇది ఆయన ఇతర దేశాలకు అమ్మితే కొన్ని లక్షల రూపాయలు వస్తుంది, మనకు ఒక రూ. 60 వేలకే అమ్మారు. మనము నిర్ణయం చేసుకొన్నాము, పని మాత్రం జరగడం లేదు. ఇది బాగోలేదని వారికి మనవి చేస్తున్నాను.

ఇప్పుడు శాసన సభలో అనేకమైన విషయాల మీద చర్చలు వచ్చాయి. సామాన్యముగా శాసనసభ సమావేశము పూర్తి అయ్యేటప్పుడు ఎంత మంది మాట్లాడినది, ఎన్ని కాల్ అటెన్షన్‌లు, ఎన్ని ప్రివిలేజ్ మోషన్సు వచ్చినవి ఒక లిస్టు ఇస్తూ ఉంటారు. దయతో మీకు ఒక విజ్ఞప్తి. ఎన్ని ఉద్యమాలు ఈ శాసనసభ మీద ఆశ పెట్టుకొని బైలుదేరి ఇక్కడివరకు వచ్చి విఫల ప్రయత్నం చేశాయో. ఈ శాసనసభ చర్చల్లో ఎన్ని మోలెస్టేషన్సు, ఎన్ని రేప్ కేసులు, ఎన్ని మర్డరు కేసులు, ఎన్ని మానభంగాలు కేసులు వచ్చాయో వాటి తాలూకు లిస్టు కూడా ఒకసారి చదువుకుంటే వారు ఏమైనా కొంచెము తేస్తారేమో. సరే, సిగ్నేచర్ కాంపెయిన్ ఒక ప్రక్క, రిసిగ్నేషన్ కాంపెయిన్ ఇంకొక ప్రక్క—ఈ రెండూ నడుస్తూనే ఉన్నాయి. మాకు ఇచ్చినటువంటి ఎస్యూరెన్సెస్ గురించి కొంచెము జ్ఞాపకం చేయాలి. నాగార్జున యూనివర్సిటీలో అవినీతి గురించి ప్రస్తావన వచ్చినప్పుడు విద్యాశాఖా మాత్యులు మేము ఎంక్వయిరీ కమిటీ వేయబోతున్నామని మాకు హామీ ఇచ్చారు. ఆ విషయాన్ని ఈ శాసనసభలో ప్రకటన చేయమని చెప్పి మేము కోరాము. అయన ఒప్పుకొన్నారు. రేపటితో సమావేశాలు అయిపోతున్నాయి. మాకు ఆ విషయం గురించి ఏమీ తెలియజేయలేదు. సూపర్ బజార్లలో విపరీతముగా ధనం దుర్వినియోగం అవుతోంది, కోట్ల కొలది నష్టము వస్తోందని చెప్పినప్పుడు శాసనసభలో ప్రవేశపెడతాము అన్నారు. రేపటితో

అసెంబ్లి అయిపోతోంది, ఇంతవరకు మా దగ్గర పెట్టలేదు. కొంచెము గుర్తు చేస్తున్నాను. ఈ శాసనసభ మీటింగులను వెయ్యికళ్లతో దేశమంతా ఎదురు చూస్తోంది–ఏమైనా మనకు రావలసిన కొరక్కులను నెరవేరుస్తుందా, మన హక్కులను రక్షిస్తుందా అని. ఈ శాసనసభ ఏ మేరకు సక్సీడ్ అయిందీ, వారి శాలూకు ఆశలు ఏ మేరకు అడియాశలు అయ్యాయి మనము తిరిగి కొంచెము ఆలోచించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ధరల విషయములో రైతులు గోడు చెడుతున్నప్పుడు వారి సమస్యలు చెప్పాము. ఏమి పరిష్కారం చేశారు. కేంద్రానిది తప్పా, రాష్ట్రానిది తప్పా అంటే పరిష్కార మవుతుందా ? ఎవరిది తప్పు కానివ్వండి. పరిష్కారం ఏమిటి ? పొగాకు, మిరప కాయ, పొగాకు, బెల్లం వీటిని కొనే కుక్కలేదు. క్రాప్ ఇన్సూరెన్సు అమలుచేయండని కోరితే దాని గురించి ఏమైనా ఉందా, లేనేలేదు. అవినీతి గురించి ఎన్నో చెప్పాము అవన్నీ ఇప్పుడు నేను ఏకరువు పెడుతున్నానా ? అధ్యక్షా, పురుషసూక్తం చెపుతున్నప్పుడు "సహస్రశీర్షా పురుషహ అంటాడు, సహస్రాక్షు, సహస్రపాహు" అంటే వారికి వెయ్యి తలలు ఉన్నాయి, వెయ్యి చేతులున్నాయి. వెయ్యి కళ్ళు ఉన్నాయి. వెయ్యి పాహువులు ఉన్నాయి వెయ్యి పాదాలు ఉన్నాయి. మొత్తం భూమి ఆకాశము అంతా అవతరించి ఉన్న మహోన్నతుడు విశ్వరూపుడు మొత్తము ఆక్రమించారు. కరప్షను కూడా ఇక్కడ అలాగే ఉంది. ఆ పద్ధతి లోనే ఉంది ఎక్కడ లేదని చెప్పాలి దానిని రూపు మాపేందుకు ఏదైనా ఒక సొల్యూషను, ఒక చర్య, ఇది తీసుకొన్నామని ఇంత కాలములో ఆపుతామని ఈ ప్రయత్నం చేస్తున్నామని భైటపడిందా, వచ్చిందా అంటే రాలేదని మనవి చేస్తున్నాను. నిరుద్యోగ నిర్మూలనం కోసం ఏమయినా ఒక కార్యక్రమం ఉందా 15 వేల ఉద్యోగాలు–అంతే. ఆయిదవ పంచవర్ష ప్రణాళికలో అచీవ్‌మెంటు గురించి సెపరేట్‌గా చాప్టరు ఒకటి ఉంది. ఆరవ పంచవర్ష ప్రణాళికలో అసలు ఆ చాప్టరే తీసేసారు. దాని గురించి చాప్టరేలేదు. దయచేసి కొంచెము ప్లాన్ తిరగేయండి. మీరు చాప్టరు తీసేసినంత మాత్రాన నిరుద్యోగం చాప్టర్ పోవడం లేదు. ఇందులో బేసిక్ ఇన్యూన్ సాల్వు చేయగలమని ప్రజలకు చెప్పుకోడానికి అవకాశం లేకపోయిందా అని నేను మనవి చేస్తున్నాను. ఆఖరుకు మేము 10, 15 ఏళ్ళ నుంచి సర్వీసు చేస్తున్నాము మా సర్వీసెస్ రెగ్యులరైజు చేయమంటే ఎందుకు రెగ్యులరైజు చేయరు ? ఈ పని అయినా మీరు చేయండి. ఒక మాట చెప్పగలరా ? అసెంబ్లీలో మీరు సాల్వు చేసినది ఏమి ? సమస్య సాల్వు చేసినది ఏమిటంటే ఏమీ లేదు. మళ్ళీ కొంచెము ఆలోచన చేసుకోమని నేను అడుగుతున్నాను. కిరసనాయిలుకు కరువు, డీసెల్ ఆయిల్‌కి కరువు, కాల్ గేవ్‌కి కరువు, సిమెంటు దొరకదు. ఏ సమస్య పరిష్కారం చేశామని ప్రజల దగ్గరకు పోయి చెప్పుకుంటారు, కొంచెము ఆలోచన చేసుకోమని చెపుతున్నాను. ఇక్కడ మేము ఎన్నో ప్రశ్నలు వేశాము. ఎన్నో ప్రసంగాలు చేశాము. మేము ఒక గుణపాఠం నేర్చుకొన్నాము. పదేపదే సుందరయ్యగారు చెపుతూ ఉంటారు– అక్కడ ప్రజలలో ఉద్యమం రావాలి, ప్రజలలో చైతన్యం రావాలి.

వారిని సంఘటిత పర్చాలి, ఆ రోజు రావాలిఅప్పు మన ప్రసంగాలవల్ల ఎంత తీసుకురాగలము, నాకు అనుమానమే అనే ధోరణిలో వారు మాకు చెపుతూ ఉంటారు. నేను బాగా కన్విన్స్ అయ్యాను. నేను మెచ్చుకున్నాను. ఇక్కడ మేము ఎంత చేసినప్పటికి అది చాలదు. దీనికి సరిపడునటువంటి ఉద్యమం ప్రజలలో తీసుకొనివెళ్ళి మేము నిర్మాణము చేస్తే తప్ప ఈ శాసనసభ మీద మాత్రమే ఆశ పెట్టుకొంటే అది నిలవదు, కాదనే గుర్తింపుతో, ఒక చైతన్యముతో ఇక్కడనుంచి వెళుతున్నామని మనవి చేస్తున్నాను అదేరకంగా మంత్రివర్యులకు ఒకటి జ్ఞాపకం చేస్తున్నాను. మీకు మెజారిటీ ఉందనే ఉద్దేశముతో ఇక్కడ ఎక్కువమంది చేతులు ఎత్తుతారనే ఉద్దేశముతో తోసుకొనివెడితే ఏదైనా చేసుకోవచ్చు—కాని పాస్ చేసుకొన్నంతమాత్రాన ఆ ప్రజలతాలూకు ఆశయాలు, ఆకాంక్షలకు వ్యతిరేకముగా పనిచేసేటప్పుడు అక్కడ ఉద్యమం చెలరేగితే, ప్రజలు రెచ్చిపోతే ఈ ప్రభుత్వం నిలవదని, ప్రజల కోర్కెలకు మీరు చేస్తున్న పనులకు మధ్య అగాధం పెరగనివ్వవద్దని నేను మనవిచేస్తున్నాను.

12.30 p. m. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగంలో అనేక విషయాలతో పాటుగా యిం కొకటి కూడా చెప్పారు. హాస్పిటల్స్ గురించి, పీపుల్స్ కంట్రిబ్యూషన్ కావాలి అని లేకపోతే యీ పనులు జరగడం కష్టమని, చేయలేమని, చెయ్యబోము—అని. ఈ సిద్ధాంతం మంచిదే, బాగానే వుంది. కర్నూలులో ఒక కంటి ఆసుపత్రికి 80 లక్షల రూపాలు ఖర్చుపెట్టవలసివస్తే, పది లక్షలు మీరు రిలీజ్ చేసి, మిగతా పీపుల్స్ కంట్రిబ్యూషన్, లేకపోతే ఆపేస్తాం అన్నారు సర్కారు జిల్లాలలో ఒక కంటి ఆసుపత్రి కట్టమంటే—పీపుల్స్ కంట్రిబ్యూషన్ లేకపోతే ఆ ప్లేసే మేము నిర్ణయించము, అసలే ఎత్తము అని చెప్పారు హైదరాబాద్‌లో నిర్మాణం చేయబోతున్నప్పుడు, దాని కోసరకు ఎంత డబ్బు మీరు పీపుల్ నుండి తీసుకొచ్చి ముడుకు వెడుతున్నారు? అని నేను అడుగుతున్నాను, కె.జి. హాస్పిటల్ పురాతనమైనది. బ్రహ్మాండమైన వ్యవస్థ దిక్కులేని పరిస్థితిలో వుంది. మంచం మీద పడుకున్న పేషెంటు క్రిందకు పడిపోతాడు, గోతులుపడిపోయి వున్నది. దానిని బాగు చేసి పూచీ మీకు లేదా? అభివృద్ధి పరచే బాధ్యత మీపై లేదా? అక్కడకు వచ్చేటప్పటికి పీపుల్స్ కంట్రిబ్యూషన్ అంటారా! నేను అంటున్నాను—ఇది అనుమానాలకు, సందేహాలకు తావిస్తున్నది. ప్రతిఘటనకు దారితీస్తుంది. పరోక్షంగా కాదు, ప్రత్యక్షంగా కూడా మేము ఆలోచించవలసిన రోజు వస్తుంది. మీరు మార్చుకోండి. ఈ విధానాన్ని. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మీ బాధ్యత అని నేను మనవిచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారికి ఏ స్వాతంత్ర్యం ఏమైపోయినా వారికి ఆక్షేపణ లేదు, నల్లేరుపై బండి నడకలా వెళుతున్నారు. శాసనసభ్యుల హక్కులకు భంగం కలిగినా, పౌరుల హక్కులకు భంగం కలిగినా, చలనం లేదు, చీమ కుట్టినట్లయినా లేదు. దీనితోపాటుగా ఆయన తరచు విజ్ఞాన శూన్యం అందు వేలు చెడుతూ వుంటారు. ఆయన చేసిన ప్రకటన ఏమిటంటే—ఒక రోజున మేము ఆర్డినెన్స్ తేవడానికి కూడా వెనుకాడము అన్నారు; దేనికి? విశ్వవిద్యాలయంలో

విద్యావిధానాన్ని మార్చడం కొరకు, విశ్వవిద్యాలయాల విద్యావిధానాన్ని మార్చడానికి ఆర్డినెన్స్ జారీ చేస్తారన్నారు ఆయన, ఏమి ధోరణి ఇది? ఏమి అన్యాయం ఇది? ఏమి చేశారు? ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను—వారిని ఆలోచించమని నేను అడుగుతున్నాను—ప్రజల తాలూకు స్వాతంత్ర్యంతో బాటుగా, స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన సంస్థల తాలూకు స్వాతంత్ర్యాన్ని హరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే అది జయం పొందడం కష్టమని నేను మనవి చేస్తున్నాను. ఒకరోజు ఏదయినా దహనకాండ జరిగితే, హత్యాకాండ జరిగితే ఇంకా ఏదయినా, బస్సులను గాని, ఇతరత్రాగాని డామేజ్ చేస్తే 7 సంవత్సరాలు కఠినశిక్ష వేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఇది హత్యానేరం కంటే కూడా పెద్దది అని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు, సంతోషం : వారి కడుపులో యింత ఆవేశం కలగడం మంచిదే. కాని నేను చెబుతున్నాను—ఈ విషయం నేర్పింది మీరే. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది మీరే. వీటిని రెచ్చగొట్టింది మీరు ; మళ్ళీ అణచివేస్తాం, శిక్ష వేస్తాం అని మీరే అంటున్నారు మీరు ఏ పులిపై ప్రయాణం చేశారో ఆ పులిమీంచి మీరు దిగడానికి ప్రయత్నిస్తుంటే, ఆ పులి మిమ్మల్ని మింగడానికి ప్రయత్నిస్తున్నదని నేను ఇవాళ మీకు గుర్తు చేస్తున్నాను ఇవాళ దేశంలో శాంతిభద్రతలు కావాలని కోరేవారిలో మేము ఒకరం, అందులో మీకు మానుండి ఏమి సహకారం కావాలి ? దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బాగుపడాలని కోరేవారిలో మేమొకరం, ఇందులో ఏమి సహకారం కావాలి మీకు ? దేశప్రజల జీవన ప్రమాణం మెరుగుకావాలని కోరే వారిలో మేమొకరం, ఏ సహకారం కావాలి మీకు ? మేము ఎన్ని సహకారాలిచ్చినా, యీ ప్రభుత్వానికి తెలిసిందొక్కటే—ఆఖరికి రాజకీయమైన కక్షలతో, కుట్రలతో కొన్ని పార్టీల తాలూకు హక్కులను, అవకాశాలను, కొంతమంది మనుషులను దెబ్బతియ్యడం కొరకు మీ అధికారాన్ని వుపయోగిస్తున్నారు అనేది ఖచ్చితంగా తెలిపోయిందని నేను మనవిచేస్తున్నాను. ఉదాహరణకు—జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇచ్చారు—పంచాయతీ సమితులు, వార్డులు, కౌన్సిలర్లు-విభజన చేయడం కొరకు—ఎం.ఎల్ ఎస్‌ను కన్‌సల్టు చెయ్యమని. This is merely an eye wash, just a formality. మా వద్ద మాప్ వుండదు. మావద్ద వివరాలు వుండవు. మేము చెప్పింది వింటారు, వెళ్ళమంటారు. కేవలం లాంఛనంగా వింటారు రెండు నిమిషాలు, మళ్ళీ యథాతథంగా చేస్తారు, అంతేగాక, మీకు వ్యతిరేకంగా వున్న పార్టీలకు నష్టం చేకూర్చే విధంగా చెయ్యడానికి ప్రయత్నిస్తూ వుంటారు. ఎందుకు ఇది చెబుతున్నానంటే—మీకు వున్న అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని. ఇది మంచిది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సైదయ్య (గజ్వెల్) :—అధ్యక్షా, నేను ఈ డిమాండును బలపరుస్తున్నాను. మా మెదక్ జిల్లాలో రోడ్లు నిర్మించే కార్యక్రమం నడుస్తున్నది. కాని, అక్కడ లేబర్‌కు యిచ్చే బియ్యంగాని, గోధుమలు గాని-ముక్కిపోయినవి.

చెడిపోయినవి, తినడానికి పనికిరానివి యిస్తున్నారు. లేబర్ కూడా మంచి బియ్యం తినాలి. రోడ్లు వేసేది లేబరు, బావులు తవ్వేది లేబర్. ఏ పనులు కావాలన్నా చేసేది లేబర్. వారు కష్టపడేవారు. వారికి యిస్తున్న బియ్యం. గోధుమలు తీసుకుపోయే బీదార్లు వస్తున్నవి. అందువలన పంచాయతీరాజ్ ద్వారా యీనాడు చాలా మంచి పనులు జరుగుతున్నాయి. ఈ లేబర్‌కు మంచి బియ్యం గోధుమలు యిప్పించమని నేను కోరుతున్నాను.

12.40 p.m. ఇంక, మా గజ్వేలు తాలూకాలో 240 గ్రామాలున్నాయి. ఇద్దరు సూపర్ వైజర్లున్నారు. పంచాయతీ ఛీఫ్ ఇంజనీరుగారు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఆ 240 గ్రామాల ప్రజలకు పనులు కావడం లేదు కాబట్టి, యింకొక సూపర్ వైజర్‌ను వెయ్యవలసిందిగా కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను వదిలిపెడుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی :— جناب اسپیکر صاحب - جو تصرف بل ایوان میں پیش ہوا ہے اسکا اگر ہم جائزہ لیں تو معلوم ہوگا کہ کیسے تصرفات ہورہے ہیں - میں آپ کے سامنے چند مثالیں رکھونگا - آپ کو یہ معلوم کرکے شاید حیرت اور تعجب ہوگا اور ممکن ہے کہ آپ خود بھی اس بات سے واقف ہونگے کہ شہر حیدرآباد کے تعلق سے جو رقم بلدیہ کے بجٹ میں رکھی گئی تھی وہ صرف نہیں کیگئی - تقریباً چار برس سے اس قسم کا سلسلہ چل رہا ہے - اور عوام تکلیف میں مبتلا ہوگئے ہیں - پیسہ رہے کے باوجود یہ کارپوریشن خرچ نہیں کررہی ہے - اسکے برعکس ڈیڑھ کروڑ سے زائد رقم ملازمین پر صرف کی جارہی ہے - اور یہی ملازمین ہاتھ پر ہاتھ رکھہ کر دھرے بیٹھے ہیں - کوئی کام نہیں کیا جارہا ہے - نہایت افسوس کے ساتھ یہ کہنا پڑتا ہیکہ بہت سے منسٹر صاحبان شہر حیدرآباد سے تعلق رکھتے ہیں - لیکن وہ نہیں جانتے کہ یہاں کے لوگوں کو کس قسم کی تکلیف ہورہی ہے - مختلف بہانے بناکر چار برس سے رقم روک رکھے ہیں - چنانچہ کل ہی ایک میٹنگ میں اسپیشل آفیسر نے کہا کہ اب تک پندرہ فیصد کام بھی نہیں ہوا - پھر کیوں ایسے انجینیر اور سرنٹنڈنگ انجینیر کو نہیں نکال دیتے جنھوں نے اپنی نا اہلی کا ثبوت دیا ہے - جب کبھی توجہہ دلائی جاتی ہے چیف انجینیر مختلف قسم کے اعتراض کرتے ہیں کہ ڈانبر نہیں - پائپس نہیں ہیں - ممکن ہے کچھہ حد تک یہ اعتراض صحیح ہو لیکن جب ایسا ہے تو دوسرے کام کیوں نہیں کروائے جاتے - وہ کام بھی نہیں کرسکتے کیا - آپ جانتے ہیں کہ ایک زمانہ میں شہر حیدرآباد ہندوستان کے خوبصورت شہروں میں مانا جاتا تھا - لیکن اب یہی شہر سب سے زیادہ غلیظ اور گندہ شہر بن گیا ہے - البتہ شہر حیدرآباد گڑھے کے لئے مشہور ہوگیا ہے - یہاں گڑھے کے زیادہ سے زیادہ اڈے قائم ہوگئے ہیں - پینے کا پانی تو نہیں مل رہا ہے اس

لئے شاید حکومت عوام کو گڑھے پلانا چاہتی ہے ۔ جیسا کہ کسی شاعر نے کہا ہے ۔

"ساقیا گر مئے نہیں دیتا ہے تو پانی ہی پلادے"

شاید اسی لئے گورنمنٹ گڑھے خانوں میں اضافہ کررہی کہ لوگ پانی کی بجائے گڑھے پیئں ۔

جہاں تک حیدرآباد شہر کے مدارس کا تعلق ہے میں یہ عرض کرونگا کہ شائد آج سے کوئی دو سو برس پہلے ان کی حالت اچھی تھی ۔ اب تو نہایت خراب حالت ہے ۔ کہیں پر ٹیچر غائب ہیں تو کہیں پر بینچس کی بنچس غائب ہیں ۔ بعض مقامات پر بچوں کو بوریوں پر بٹھا کر پڑھایا جاتا ہے ۔ بعض مقامات پر جہاں اردو میڈیم کے اسکولس ہیں وہاں تلگو میڈیم کے ٹیچرس کو لا رکھا گیا ہے ۔ حسینی علم گرلس ہائی اسکول میں مرد پرنسپل اور ٹیچروں کو رکھا گیا ہے ۔ کیا لیڈی ٹیچرس نہیں مل سکے ۔ اس سے معلوم ہوتا ہیکہ نظم و نسق مفلوج ہوچکا ہے ۔ یہ دھاندلیاں محض اسوجہہ سے چل رہی ہیں کہ ان لوگوں کو شہو ہی میں رکھنا مقصود ہے ۔ بعض اسکولس کے لئے بلڈنگ نہیں وہاں پر بچوں کو دھوپ میں بٹھا کر پڑھایا جاتا ہے ۔ وہاں نہ کوئی بلڈنگ ہے اور نہ دوسری سہولتوں کا انتظام ہے ۔

ایک اور مسئلہ یہ ہیکہ گزشتہ ۱۲ دن سے آٹو رکشا ڈرائیوروں کی شہر حیدرآباد میں ہڑتال چل رہی ہے ۔ اس سلسلہ میں کوئی ایک تصفیہ ہونا چاہئے ۔ عوام کو سخت تکلیف ہورہی ہے ۔ اور پٹرول کی قیمتیں بھی بڑھ گئی ہیں ۔ اس لئے اس کا کوئی نہ کوئی تصفیہ ہونا چاہئے ۔ لوگ اس کی وجہہ سے سخت مصیبت میں مبتلا ہیں ۔ پرانے شہر کی حالت پر خصوصی توجہہ کی ضرورت ہے ۔ نہ وہاں مدارس ہیں ۔ نہ روٹس ہیں نہ ڈرینیج کا انتظام ہے ۔ نہ پینے کے پانی کا انتظام ہے ۔ اس علاقہ میں ایسے عہدہ داروں کو لاکر بٹھا دیا گیا جو کسی قسم کا کام کرنا نہیں چاہتے ۔

میں ایک اور مطالبہ یہ کرنا چاہونگا کہ جسطرح سے آر ۔ یس ۔ یس پر کرناٹک اور یو ۔ پی میں پابندی لگادی گئی ہے یہاں بھی آر ۔ یس ۔ یس پر پابندی لگانی چاہئے ۔ کرناٹک میں بھی تو کانگرس (آئی) کی ہی حکومت ہے ۔ یو ۔ پی میں اگرچیکہ جنتا پارٹی حکومت ہے لیکن وہاں پابندی لگائی گئی ہے ۔ اس طرح کی پریڈ کرنے اور لاٹھیاں چلانے سے کیا فائدہ ۔ تین مرتبہ پاکستان سے اور ایک مرتبہ چین سے جنگ ہوئی لیکن یہ پریڈ کرنے والے اور لاٹھی پھرانے والے وہاں تو نظر نہیں آئے ۔ اگر اس کو روکا نہیں گیا تو پھر اسکا کاونٹر ری ایکشن ہوگا اور اسکے خلاف ایک تنظیم کھڑی ہوجائے گی ۔ اور پھر ہندوستان کے مستقبل پر کیا نتائج برآمد ہونگے وہ کوئی نہیں کہہ سکتا ۔

اسکے علاوہ میں یہ بھی چاہونگا کہ آبادی کے تناسب کے لحاظ سے مسلمانوں کو ملازمتوں میں تحفظات دئے جائیں۔ اور معاشی طور پر انہیں پسماندہ طبقات کی فہرست میں شامل کیا جائے۔

(انٹرپشن)

اسپیکر صاحب میں اس پر سخت احتجاج کرتا ہوں ابھی ایک ممبر نے کہا آپ پاکستان جائیے۔ ہم تو کہیں بھی چلے جائینگے دنیا ہمارے لئے وسیع ہے۔ لیکن آپ کہاں جائینگے۔ سوائے بحیرہ ہند کے اور پھر جب بحیرہ ہند کے کھارے پانی میں آپ ڈبکیاں کھاتے رہینگے تو ہم ہی آپ کو نکالینگے۔

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) :—అధ్యక్షా, ఈ చర్చ సందర్భంలో నేను ముఖ్యంగా మనని చేయవలసింది ఏమిటంటే ఫలానా విధంగా జరిగింది, ఫలానా విధంగా జరుగలేదని ప్రజల వద్దకు వెళ్ళి చెప్పుకోవాలంటే, ప్రజలను ఎడ్యుకేట్ చేయాలంటే, రాజకీయ పార్టీలు బహిరంగ సమావేశాలు పెట్టుకోవలసి ఉంటుంది. ఫలానా సమయంలో ఫలానాచోట సమావేశం ఉందని మైకుల ద్వారా తెలియచేసే అవకాశాన్ని మూడు నెలలుగా ప్రభుత్వం తీసివేసింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఈ విషయం లచ్చన్నగారు తెలియచేసారు. మంత్రిగారు సమాధానంలో చెబుతారని అనుకుంటాను. మరల ఆ విషయం మీరు చెప్పనక్కరలేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—ఇంతవరకు ఇది మా దృష్టికి రాలేదు. గ్రామాలలో పోలీసువారు పట్టించుకోడం లేదు. బండి నడిచిపోతోంది. పట్టణాలలో ఇబ్బందిగా ఉంది. ముఖ్యమంత్రిగారికి రిప్రెజెంట్ చేసాము. ప్రజల రాజకీయ పార్టీల ప్రాథమిక స్వాతంత్ర్యానికి సంబంధించిన విషయం, రాజ్యాంగ పరంగా సభా స్వాతంత్ర్యం ఇచ్చారు. సమావేశం ఉందని ప్రజలకు తెలియచేయాలి కదా. దీనిని లోటరీ టికెట్ల అమ్మకం, సినిమా వాటికి చేసే దానితో పోల్చడం బేనబు అని మనవిచేస్తున్నాను. ఇందులో ప్రభుత్వం యొక్క కుటిల యత్నాలు ఉన్నాయేమో తెలియదు. ఆరేడు నెలలుగా ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు జరుపుతామని చెబుతూ వచ్చారు. ప్రజలకు ఈ విషయాలు తెలియచేయకుండా ఉండాలని ఇటువంటి ఇబ్బంది గలుగచేస్తున్నారా అని అడుగుతున్నాను.

12-50 p.m. అప్పుడే దాళ్వా ధాన్యం మార్కెటులోకి వచ్చింది. నిరుడు ప్రకటించిన రేటు కన్న రూ. 2 లు తక్కువకు ధాన్యాన్ని కొన్నారు. ఇప్పుడు రూ. 10 ల తేడాతో కొంటారు. దీనివల్ల రైతులు కొన్ని కోట్ల రూపాయలు నష్టపోయే యిబ్బంది వుంది. ఎంత దాళ్వా పంట వేశారు, ఎంత పండుతుంది, దీనిని ఏ విధంగా కొనాలి, ఎన్ని పర్చేజింగ్ సెంటర్స్ పెట్టాలి అనే ఆలోచనను ప్రభుత్వం చేసినదో లేదో అర్థము కావడంలేదు. ఇవ్వాల్టికీ దాళ్వా ధాన్యమును

కొనడానికి సెంటర్సు లేవు. యఫ్. సి. ఐ. కొనుగోలు తతంగం చూశాము. చెప్పగా చెప్పగా కుంభకర్ణుడు నిద్రలేచినట్లు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ తరపున కొనుగోలు కేంద్రాలను తెరిచామన్నారు కృష్ణా జిల్లాలో 6 కేంద్రాలను తెరిచారు. ఇప్పుడుకూడ ప్రభుత్వం ఇకాలములో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, ఒకవేళ ఆశ్చర్యమవ్వతుందనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున అయినా వెంటనే దాళ్వా ధాన్యమును కొనే ఏర్పాటు చేయకపోతే రైతులు కొన్నివందల కోట్ల రూపాయలు నష్టపోయే ప్రమాదముందని చెబుతూ తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ బి రామారావు (జగ్గయ్యపేట) :—అధ్యక్షా, చాల రోజులుగా బడ్జెటుపైన చర్చ జరిగింది. గౌరవసభ్యులు శ్రీరామమూర్తిగారు చెప్పారు వియ్యాలవారి కయ్యాలు కాకుండా వియ్యాలవారి బంధాలు, అను బంధాలు గురించి చెప్పారు. అంతేకాదు మేధావులు, బుద్ధిజీవులు విమర్శలు పొగడ్తలు జరిగాయి నేను ఒక చిన్నకథ చెబుతాను. దాశరథి కరుణాపయోనిధి మన ఆస్థానకవి దాశరథిగారు. వారు ఎక్కడ వున్నారో కన్పించడం లేదు వారికి వసతులు కల్పించబడినవా ? కల్పించబడితే ఏమైనా అనులుజరుగుతున్నవా ? అనులు జరగకుండా వుండడానికి కారణమేమిటి ? అనులు జరిగే ఆదేశాలు యిచ్చారా ? ఆదేశాలు యివ్వని అధికారులమీద చర్యలు తీసుకొంటున్నారా ? అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఆస్థానకవి దాశరథిగారిని గౌరవించలేని దౌర్భాగ్యస్థితి వుంటే ఎట్లా వుంటుందో ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. బి. సిద్ధయ్య —సెక్రటేరియట్‌లో ఏ డిపార్టుమెంట్‌లో ఏ సెక్షన్ ఎక్కడ వున్నదీ తెలియడంలేదు ఫలానా డిపార్టుమెంటులో ఫలానా సెక్షన్ ఫలానా అని తెలిసేవిధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది హాస్టల్‌లో ఒక లైబ్రరీ పెడితే సభ్యులకోసం వచ్చేవారు లైబ్రరీలో కూర్చొనడానికయినా కొంత పీలుగా వుటుంది. అదికూడ ఏర్పాటు చేయాలి.

(శ్రీ సి. జంగారెడ్డి:—అధ్యక్షా, గత సెప్టెంబరులో దసరా నాటికి బడ్జెటును పాస్ చేసుకుని ఇంటికి వెళ్ళాము. దసరా నాటికి ప్రభుత్వం ప్రజలకు ఏమి చేస్తుంది ఎదురు చూశారు. అట్లాగే రేపు సాయంకాలానికి ఇక్కడనుంచి బడ్జెటు సమావేశాన్ని పూర్తి చేసుకుని యింటికి వెళుతున్నాం. మరునాడు ఉగాది. యమ్. యల్. లు అంతా హైదరాబాదు శాసనసభ సమావేశాలకు పోయారు, ఏదో చేసుకుని వస్తారు అని ఎంతో ఆశ పెట్టుకుని వస్తారు. ఆశలు పెట్టుకున్నారు. మేము రిక్త హస్తాలతో, శుష్క ప్రగల్భాలతో వెడుతున్నాముఅని చెప్పడానికి సిగ్గు పడుతున్నాం. మేము ఇక్కడనుంచి గ్రామాలకు వెళ్ళేటప్పటికి ఏ ఒక్క సమస్యకూ పరిష్కార మార్గము కన్పించలేదు. నాకే కాదు, అటు పక్షములో వున్న వారికి కన్పించలేదనేది యదార్థము. పాలకపక్షములోని వారు వున్నది వున్నట్లు చెబితే బయట ప్రపంచం ఏమి అనుకొంటుందో అని భయం తప్ప వారికి కూడా ఇదే అభిప్రాయం వుంది. పిల్లవాళ్ళకు ఏ అరటి పళ్లు అయినా తీసుకువెళ్ళవచ్చు కాని

మా నియోజకవర్గ ప్రజలకు ఏమి తీసుకుపోతున్నామని ఆలోచిస్తే బాధగా వుంది ఆసలు ఉగాది పండుగకు మా ఇళ్ళకు వెళ్ళాలో లేదా అనే ఆలోచన వస్తున్నది ముందు పంట ధాన్యము రైతుల వద్ద నిల్వ వుండగా రెండవ పంట వస్తున్నది దీనిని ఎవరు కొంటారు? ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అంటారు. ఈ ప్రభుత్వం స్వీకరించాలంటే వీరిదగ్గర డబ్బు లేదంటారు. వీరు ఎడ్వాన్స్ పేమెంటు చేస్తే కేంద్రం ఎగదొబ్బుతుందేమో అని వీరప్పగారు చెబుతున్నారు, తన బాధ్యతనుంచి ప్రభుత్వం దూరము అవుతున్నది. ఇప్పుడు తెలంగాణాలో జమాబంది జరుగుతున్నది.

శ్రీ బి.టి.యల్ యన్ చౌదరి (అనంతపూర్):—పాయింట్ ఆఫ్ ఆర్డర్, ఎగదొబ్బడం అనే మాటను ఎక్స్‌పంజ్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:—నా ఉపన్యాసాన్ని ఇంటరప్ట్ చేయకుండా చూడాలని. కోరుతున్నాను. రికార్డు ఆఫ్ రైట్స్ ఆక్టు తీసుకువచ్చారు.ఇదివరకటి మంత్రిగారు తీసుకువచ్చారు. రికార్డు ఆఫ్ రైట్స్ ఆక్టు, సీలింగ్ ఆక్టు కాని, 88 (ఇ) కాని, ఒక్కొక్క సారి ఒక్కొక్క ఆక్టు కొన్ని పరిస్థితులలో తీసుకువచ్చారు. వీటిని గురించి మిత్రులు ఎ. లక్ష్మీనారాయణగారు చెబుతూ ఉండేవారు ఈ బిల్డింగు ఏమిటి అనేవారు. ఇది బ్రోకెన్ రైస్ బిల్డింగ్ వి.వి. రాజుగారు తప్పు ఆర్డరు యిచ్చేది. దానితో కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొనేవారు. బ్రోకెన్ రైస్ క్లెయింట్స్ ఆ బిల్డింగును కొని ఇచ్చేవారు. అట్లాగే ఈ బిల్డింగ్ ఎక్కడిది అంటే సీలింగ్ ఆక్టుది. అట్లాగే ఈ బిల్డింగ్ రికార్డు ఆఫ్ రైట్స్- అంటున్నారు దీనివల్ల గ్రామాలలో గ్రామాధికారులు వేల రూపాయలు వసూలుచేస్తున్నారు. దీని అమలు చేయడానికి స్టాంప్ డ్యూటీ కట్టాలని ప్రభుత్వం అంటున్నది. 1954 లో బూర్గుల రామకృష్ణారావుగారు భూస్వాములకు వ్యతిరేకంగా 88 (ఇ) తీసుకువచ్చారు. కానరా పహాని తీసుకువచ్చారు. గ్రామాధికారులు వసూలుచేస్తే హియరింగు పేరుతో అధికారులు బ్రతుకుతున్నారు. కానరా పహాని పెట్టి అమలు చేస్తారా? స్టాంప్ డ్యూటీ కట్టాలని అన్నారు. బూర్గుల రామకృష్ణారావుగారు ఆ విధంగా అనలేదు. 3, 4 సంవత్సరాలుగా ఎవరైతే దున్నుతున్నారో వారిని కాలం నంబరు 11 లో పెట్టాలని చెబితే ఇప్పుడు స్టాంపు డ్యూటీ కడితేతప్ప మేము చెప్పము అంటున్నారు, స్టాంప్ డ్యూటీ ఎందుకు? స్టాంప్ డ్యూటీ పే చేసే పరిస్థితే వుంటే ఆ నాడు భూస్వాములనుంచే రిజిష్టర్ చేసుకునేవారు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు మామూళ్లు యిచ్చే పరిస్థితి వుండదు. ఈ పరిస్థితులలో మీరు చేసే పట్టాలు ఎవరికి ఉపయోగపడతాయి అని అడుగుతున్నాను, భూసంస్కరణలను మీరు కార్యాచరణకు ప్రతిసారి సవరణ తీసుకువస్తామని, సువా మోటోగా ఎంక్వయిరీ చేస్తామని వారు చెబుతున్నారు. దొంగపట్టాల వ్యవహారంలో ఏమి చేశారని అడుగుతున్నాను. హైకోర్టు ఎడ్వకేట్లను ప్రతికించటానికి మీరు ఈ విధంగా చట్టాలు చేస్తున్నారు నిర్దిష్టమైన కొత్త చట్టం తీసుకురండి, ట్రిబునల్‌కు, హైకోర్టులకు వ్యతిరేకంగా కలెక్టరు ఏదైనా చేస్తే కంటెమ్ ఆఫ్ కోర్టు కిందకు రాడా అని అడుగుతున్నాను.

50 బి. సి తెరగతోడుతున్నారు. భూస్వామి మీద నా కేమీ దయాదాక్షిణ్యాలు లేవు. భూస్వామి తెలివిగలవాడు ఎప్పుడో చేతులు మార్చాడు. మంత్రిగారికి తెలుసు. వరంగల్లులో 14 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కోర్టులో గెలిచాడు. ఏ విధంగా మార్చాలో మంత్రిగారికి తెలుసు. పి. వి. నరసింహా రావుగారు ల్యాండు సీలింగు తీసుకువచ్చి పడిపోయారు. మీరు కూడా ఒక చట్టం తీసుకురండి పడిపోతారు. మరో ప్రభుత్వం వస్తే మాకు భూములైనా దొరుకుతాయి.

అధ్యక్షా, చాలా మంది మంత్రుల గురించి ఆరోపణలు చేశారు. నా వద్ద 1-00 p. m.
ఒక పుస్తకం వుంది. నా ముఖ్యమంత్రిపై ఆగౌరవంగా వ్రాసిన ఆ పుస్తకం గురించి ఎక్కడ చెప్పాలంటే నాకే అగౌరవం అనిపిస్తుంది. నూయలమారి మర్రి చెన్నా రెడ్డి ఏడాది ఏలుబడి అనేపుస్తకం వచ్చింది. దానిని చదువవలసిందిగా కోరుతున్నాను. దానిలో నిజం వుంటే విచారించండి. వున్న విషయాలు అశ్లీలంగా, అన్యాయంగా, అక్రమంగా వున్నాయి. పార్లమెంటులో కాంతి దేశాయ్ మీద ఆరోపణలు వచ్చాయి. కమలాపతి త్రిపాఠిగారు ఆరురోజులు రాజ్యసభను స్థంభింపచేశారు. మొరార్జిదేశాయ్‌గారు నాకు లిఖిత పూర్వకంగా ఇస్తే నేను సబ్‌మిట్ కోర్టు జడ్జికి పంపిస్తాను అని అన్నారు. ఆద్వానీగారు భరించ లేనని చెప్పినప్పుడు రాజ్యసభ ప్రొసీడింగ్సు పంపిస్తామని పంపించారు. కాంతి దేశాయ్ మీద ఆరోపణలు లేవు. చరణ్ సింగు కుటుంబం మీద ఆరోపణలు లేవు. ధైర్యం వుంటే రాజ్యసభ సభ్యులు సంతకాలు పెట్టి ఇవ్వండి, మేము విచారణ జరిపిస్తాం, జరిపిస్తాం అని చెబితే ఆదమ్ము లేక లొల్లి పెట్టి అల్లరి చేసి (ఇంటరప్షన్స్) తిరుమల వెంకట చలపతి ఒక పేపరు ఇచ్చారు నిన్న రామస్వామి గారు స్టేటుమెంటు ఇచ్చారు. ఈనాడు పత్రికలో వచ్చింది. కాకినాడలో మీటింగు జరిగినప్పుడు కుర్చీలకు చీటీలు పెట్టారు. ముఖ్యమంత్రిగారి ప్రక్కన రామస్వామిగారు కూర్చున్నారు. ముఖ్యమంత్రిగారు రామస్వామిని వద్దని సోషల్ వెల్‌ఫేర్ కమిటి చైర్‌మన్‌గారిని కూర్చోమన్నారు. సెక్రటరి ప్రభుత్వ్ కుమార్‌ను లేపి మరొకరిని కూర్చోమన్నారు. అది మంచి పద్ధతా! వాస్తవము అవునో కాదో చెప్పండి. ఇంగ్లీషు పేపరులో వచ్చింది. 15 డిమాండ్లతో మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఓపెన్ లెటర్ చరణ్ సింగుకు పంపారు. ఇందిరా కాంగ్రెస్ కోఆపరేటివ్ సొసైటి అని, రామస్వామి గారి సొసైటి అని ఎన్నో ఉన్నాయి. వాటిలో మంత్రులున్నారు. మంది భూములను ఆక్రమించుకొని గుడిసెలు వేయించటం, డబ్బు తీసుకోవటం జరుగుతున్నాయి. వాటికి సంబంధించి కాలెక్షన్ కూడా వస్తున్నది. మంత్రులపై ఆరోపణలను స్పష్టంగా వ్రాసి కాన్సిల్ సభ్యులు ఇచ్చారు. అయినా ఏమీ లేదని ప్రకటించారు. అటువంటి మీకు కాంతిదేశాయ్ గురించి అడిగే హక్కు ఎక్కడవుందని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మంత్రాలయం సంఘటన జరిగింది. ఆ వివరాలలోనికి నేను పోవటం లేదు. లాల్‌బహదూర్ శాస్త్రిగారు రైల్వే మంత్రిగా వున్న కాలంలో రైలు ప్రమాదం

జరిగితే రాజీనామా చేశారు. ఆయన డ్రైవరు కాదు, గార్డు కాదు, ఆ ప్రమాదంతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. అయినా నా మంత్రిత్వ శాఖ నిర్లక్ష్యం వుంది. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడారు. అది నా దోషం అని ఆయన రాజీనామా చేశారు. ఇక్కడ వెంకటనారాయణగారు రాజీనామా ఇవ్వాలి. బాగారెడ్డి ఇచ్చారు కాని ముఖ్యమంత్రిగారు ఒప్పుకోలేదు. అలహాబాదు హైకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత మానవుడుగా నైతిక విలువలు వున్నవాడు ఎవడైనా రాజీనామా ఇవ్వాలి.ఇందిరాగాంధి పార్లమెంటరి పార్టీని పిలచి నన్ను వుండమంటారా, పొమ్మంటారా అని అడిగితే పొమ్మని నిర్మొహమాటంగా ఎవరు చెబుతారు.

(ఇంటరప్షన్స్)

మీరు వుండాలని పార్లమెంటు సభ్యులు సంతకాలు పెట్టారు. బాగారెడ్డిగారు రాజీనామా ఇచ్చాక దానిని ఆమోదించటం, ఆమోదించకపోవడం చెన్నారెడ్డిగారి ఇష్టం, కాని సంతకాల సేకరణ విచిత్రంగా కన్పిస్తోంది. తమకు మద్దతువుంది; అని చెప్పుకోవటానికా ఈ సంతకాలు? బాగారెడ్డిగారంటే నాకు గౌరవంవుంది. పంచాయితీ రాజ్‌కు జీవం పోశారు. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము తీసికొన్నారు. కాని సంతకాలు మొదలు పెట్టి శాసన సభ్యులు ముఖ్యమంత్రిగారి అధికారంలోకి పోతున్నారు. ముఖ్యమంత్రిగారు ఆమోదించకపోతే అది వారి ఇష్టం. చెన్నారెడ్డి గారికి వారంతా చెక్క భజన చేస్తున్నారు. చెక్క భజన చేయించుకొన్న ఇందిరాగాంధికి ఏగతి పట్టిందో.....

(ఇంటరప్షన్స్)

ఇరాన్ షా కు ఏగతి పట్టిందో, భుట్టోకు ఏగతి పట్టిందో చెన్నారెడ్డిగారికి అదే గతి పడుతుందని మనవి చేస్తున్నాను మంత్రులు ఒక నాటకం ఆడించారు. దానిలో కృష్ణుడు పాత్ర వేసినవారు నేను వచ్చే జన్మలో ఆంధ్రరాష్ట్రాన్ని పరిపాలించుటకు చెన్నారెడ్డినై పుడతాను"అన్నట్లుగా ఆస్థానకవి దాశరథి వ్రాశారు. ఈవిధంగానా పొగడ్తలు చేయడం? బోయి భీమన్నగారు అబ్రహంగారు శ్రీకృష్ణుడు,చెన్నారెడ్డి సవ్యసాచి అన్నారు. రెండు చేతులా తింటాడు కాబట్టి సవ్యసాచి అన్నారేమో!

(ఇంటరప్షన్స్)

ఆంధ్రదేశంలో వుంటున్నానుకనుక నా బాధను వ్యక్తం చేస్తున్నాను. ఒక కవి వ్రాసింది చదువుతాను "అవినీతికి మారుపేరు ఆంధ్రప్రదేశ్ అంటుంటే ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలు కునిగిరి కునిగిరి. ఇటెక్కడి రాజ్యం బాబోయ్, వీరెక్కడి మంత్రులు బాబోయ్. నందో రాజ భవిష్యత్తని మందిని ముంచిరి వందిమాగధులు" అని ఆయన వ్రాశాడు.—నందోరాజ్య భవిష్యతి అని మందిని మంచారు వందిమాగధులు—ఇవన్ని వుంటే ఇలాంటివి చేయకూడదని చెపుతున్నాము. వారి యొక్క ఇష్టము వచ్చినవారిని మంత్రిగా పెట్టుకోవచ్చు. ముఖ్యమంత్రి గారికి మంత్రులు అన్నివిధాల సహకరించాలి మీ కిలులు వచ్చినప్పుడు తాళాలు కొట్టండి,

చప్పట్లు కొట్టండి కాని వారు ఎక్కడికి తీసుకుపోతున్నారో ఆలోచించుకోండి. ఇందిరా గాంధీకి ఏ పరిస్థితి పట్టిందో అదే పరిస్థితి...

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఈవేళ రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. హోమ్ మంత్రిగారు మొన్న ఇందిరా గాంధీగారు వచ్చినప్పుడు ముందు పెద్ద జవానులా టక్ టక్‌మని నడుస్తూ వెడుతున్నారు. మేము అటల్ బిహారీ వాజ్‌పాయ్‌గారు వెడుతూ వుంటే ఫర్ పోర్టులో చూశాము. మరి వారిని రక్షించడానికా, హరిజనుల పైన, గిరిజనుల పైన అత్యాచారాలు జరుగుతూ వుంటే, రేప్‌లు జరుగుతూ వుంటే—కేవలం మీయొక్క ఇందిరా గాంధీగారికి రక్షణ ఇవ్వడానికి వ్యతిరేకించడం లేదు. అటల్ బిహారీ వాజ్‌పాయ్‌గారి మీటింగులో రాళ్లు పడ్డాయి. ఇక్కడికి వచ్చిన మంత్రుల ఊరేగింపులలో రాళ్ళు పడ్డాయి. వారు మంత్రిగా వుండి ఆర్డర్సు ఇవ్వాలికాని పెద్ద జవానులాగ ముందు వెడుతూవుంటే అది వీరికు అవమానకరం కాదా, ఆంధ్ర దేశానికి అవమానకరం కాదా, అయిదు కోట్ల ప్రజలకు అవమానకరం కాదా?

(ఇంటరప్షన్స్)

ఆంధ్రరాష్ట్రానికి ఇలాంటి మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్ మెంటు ఇచ్చారు. గోకా రామస్వామిగారి స్టేట్ మెంటు వెనుక కొంతమంది అపోజిషన్ వారు, కాంగ్రెసువారు ఉన్నారని అన్నారు. అందుకే వారు స్టేట్ మెంటు ఇచ్చారని అన్నారు, ఒరిజినల్ స్టేట్ మెంటు వారిది కాదన్నారు. అయితే అలాంటి మంత్రులను ఎందుకు వేసుకొన్నారు? అలాంటి మంత్రులు ఇంకా ఎందరు ఉన్నారు. కమిషన్‌ను వేయడానికి ఇప్పటికయినా...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటి స్పీకరు:—కంక్లూడు చేయండి. 11-00 p.m.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి:—నేను యిక్కడికి ఇనీషియేట్ చేయడానికి వచ్చాను. ఇక పోతే రెండు విషయాలు చెప్పడానికి అనుమతించాలి.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెట్టినప్పుడు ఇందిరా కాంగ్రెసు నభ్యులు, ఇందిరా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి తమ ఉపన్యాసాలలో క్రిటిసైజు చేశారు. బీడి త్రాగేవాడు ఎవరంటే రిజావాడు. బీడి త్రాగేది ఎవరంటే మా గుమాస్తా, సిగరెట్ త్రాగేది ఎవరంటే మా సెక్రటేరియట్‌లో ఉన్న యల్. డి. సి. అయితే ఈ బీడిపైన, ఈ పొగాకుపైన, ఈ చుట్టపైన కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పన్ను వేయలేదా? రైతులు తాము పండించుకొన్న పొగాకుతో చుట్టలు చేసుకొని తాగేటి పరిస్థితి లేనప్పుడు వారు ఈపండించిన పొగాకును ఒక రూములో నుంచి ఇంకొక రూములోకి మారిస్తే, లేక ఇంకొకరికి అమ్మితే నానా ఇబ్బందులు పడ్డారు. ఆ బాధల నుంచి వారిని రక్షించినది మా చరణ్ సింగ్‌గారు. బీడిపైన కూడా పన్ను వేస్తారా అన్నారు. బీడిపైన పన్ను ఎంత వేశారు అంటే...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు :—జంగారెడ్డిగారు మా మొరార్జీగారు, మా చరణ్ సింగుగారు ఆయన టేబులో ఉన్నట్లుగా మాట్లాడుతున్నారు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :—ప్రైమ్ మినిస్టరు అంటే అందరికి ప్రైమ్ మినిస్టరే. చరణసింగుగారు he is the Deputy Prime Minister for everybody and Finance Minister for all-

శ్రీ సి హెచ్. జంగారెడ్డి:—అయితే నేను ఒక విషయం సభకు చెప్పదలచుకొన్నాను. రైతులకు మాత్రము ఈ రాతన పన్నుల నుండి విముక్తి లభించింది ఈవేళ వ్యవసాయ కార్మికుడు, రిక్షావాడు చుట్ట తాగుతున్నారు. కాని ఆ నాటి పరిస్థితి. రైతు తాను పండించిన పొగాకులో ఒక్క ఆకు కూడా ఉంచుకోకుండా, ఉంచుకుంటే లెక్క వాసి పెట్టాలి. కాని ఈ నాడు కేంద్ర ప్రభుత్వం దానిని తీసేసింది. ఒక కేజీ పొగాకు నాలుగు వేలబీడీలు అవుతుంది. బీడీలు తయారు చేస్తే రు.8 పన్ను. తరువాత రు.8 బీడీల పైన పన్ను. మొత్తం పన్ను రూ. 11. ఈనాడు నాలుగువేల బీడీలకు పన్ను రూ. 14-40 అయింది. అంటే మూడు రూపాయలు పెంచారు. అంతేకాకుండా వరంగల్‌లో పొగాకు పండించుకొన్న రైతు డైరక్టుగా గుంటూరుకు పోయి అమ్ముకోవచ్చు. గుంటూరులో వాడు విజయవాడకు పోయి అమ్ముకోవచ్చు, విజయవాడలో వాడు వార్ ఇండియాకు పోయి అమ్ముకోవచ్చు. ఇదివరకు ఎప్పుడు పడితే అప్పుడు పన్ను, కదిలిస్తే పన్ను, లైసన్సు కావాలి. వీడు పట్టుకొని, వాడు పట్టుకొని, ఎక్కడ కొన్నావు, ఎందుకు కొన్నావు, ఎక్కడ నుంచి వచ్చింది ఇవన్నీ అడుగుతూ ఉండేవారు, ఇవన్నీ తప్పాయి; ఎక్కడ పన్ను పెంచారు? అందుకే ఒక మిత్రుడు చెప్పాడు సేల్సు టాక్సు, ఇన్‌కమ్ టాక్సు విషయములు వచ్చినప్పుడు ఎక్సయిజ్ డ్యూటీ పెరిగింది కేవలం పొగడ్తను వాల్యూపైన పడుతుంది, సేల్సు టాక్సు రొటీన్ మనీ మీద పడుతుంది. Our people are reduced like this. అదే విధంగా టూత్ పేస్టు గురించి చాలా మంది చెప్పారు. 40 పైసలు రొటీన్‌గా ఉంటే, దాదాపు ఒక లక్ష టూత్ పేస్టులు తయారు చేస్తే ఆ కంపెనీకి అసలు పన్ను లేకుండా చేశారు. ఇది మంచిదంటారా, చెడ్డదంటారా? అదే విధముగా అగ్గిపెట్టెలు తయారు చేసే విమ్‌కో కంపెనీతో చెప్పారు. బిడ్డా నీవు ఊరుకో, నీ కార్కానా బంద్ చేసుకో, నీవు చేసుకోమంటే చేసుకోనన్నాడు. అయితే కుటీర పరిశ్రమకు సంపూర్ణముగా ఎగ్జెంప్షన్ ఇచ్చి ఈ విధంగా జనతా పార్టీ గారిమాల వైపు.....

Mr. Deputy Speaker, You are taking much time and it is not relevant here. This will not go on record.

శ్రీ జి. రాజారాం :—అధ్యక్షా, ఈ సందర్భములో ఒక మాట మనవి చేయదలచుకొన్నాను. గౌరవసభ్యులు, ప్రత్యేకంగా ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా దాదాపు రూ. 1400 కోట్ల చిల్లర ఖర్చు పెట్టడానికి అధికారము ఇస్తూ జాగ్రత్తగా ఖర్చు పెట్టాలి, వృథా ఖర్చులు చేయకూడదని సలహాలు ఇచ్చారు.

వారందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను. దురదా ఒక్కు చేయనియ్యను• వృథా ఖర్చులు జరగవు. అంతే కాకుండా ప్రత్యేకంగా వారు ఇచ్చిన మౌలిక మైన సలహాలను పాటిస్తామని ప్రత్యేకంగా మిత్రులు రాజేశ్వరరావుగారు, ఓమ్‌కార్ గారు ఈ భూసంస్కరణల విషయములో ఎంత పట్టింపుతో ఉన్నారో ఈ ప్రభుత్వం కూడా అంతే పట్టింపుతో ఉంటుంది, వాటిని అమలు చేయడానికి అవసర మైన అన్ని చర్యలు తీసుకుంటామని, అది మా ప్రభుత్వం యొక్క ఉద్దేశమని కూడా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలులో పెట్టడానికి దృఢ విశ్వాసములో కంకణము కట్టుకొని ఉంది కాబట్టి ఇందులో వారికి అనుమానం ఉండకూడదని మనవి చేస్తున్నాను. ఈ అపోప్రిపి యేషన్ బిల్లును పాస్ చేయాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఒక్క మాట తోటి ఇంత మూట పట్టుకు పోతున్నారు.

Mr. Deputy Speaker:—The question is:

"The Andhra Pradesh Appropriation Bill, 1979 be taken into consideration."

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:—I shall now put the clauses to vote:

The question is:

"Clauses 2, 3 and Clause I Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2, 3 and Clause I Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Rajaram:—Sir, I move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1979 be passed."

Mr. Deputy Speaker :—Motion moved

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు మేము భూసంస్కరణల గురించి ఇంకా ఇతర అంశాల గురించి చెప్పాము అన్నారు. మాకు అనుమానం 20 అంశాల మీద ఉంటే మా అనుమానం తీసివేయాలని అన్నారు. ఆచరణలో అన్ని అమలుజరగడం లేదు. ప్రతిబంధకం ఏర్పడి ఆగిపోయి ఉంది. సాంఘిక అభివృద్ధి సమస్య పరిష్కారం నిల్చిపోతూ ఉంది. వారు ఏ సమయంలో, ఏ రూపములో సవరణ తేవడానికి ప్రయత్నిస్తున్నారో చెపుతారా ?

శ్రీ జి. రాజారాం :—నేను జరుగుతున్నదనే మనవి చేశాను. వారు సహకరించాలని మనని చేస్తున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నేను తెలుగు మహాసభల గురించి చెప్పాను. యుగయుగాల తెలుగు సంస్కృతి గురించి చెప్పాను. కాంప్రెహెన్సివ్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గురించి చెప్పాను. వారు ఒక్కమాట కూడా వీటి గురించి చెప్పలేదు.

శ్రీ జి. రాజారాం :—పైము లేదని నేను మనవి చేయలేదు. మిత్రులు భాట్టం శ్రీరామమూర్తి గారికి నేను మనవి చేస్తున్నాను. తెలుగు యుగయుగాల సంస్కృతి గురించి, తెలుగు మహాసభల గురించి వారికి ఎంత శ్రద్ధాభక్తి ఉందో ఈ ప్రభుత్వానికి కూడా ఉంది. దానికి కావలసిన డబ్బు తప్పని సరిగా చేకూరుస్తాము.

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద తెలంగాణా జిల్లాలకు వచ్చే డబ్బు లాప్సు అవుతోంది పీరియడ్ ఖతమవుతోంది. దాని విషయం ఏమయినా చెబుతారా ?

శ్రీ జి. రాజారాం :—లాప్సు కాదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అలాట్ మెంట్సు జరగడం లేదు.

1-20 p.m.

శ్రీ సిహెచ్. శ్యామల రావు (చీపురుపల్లి) :—అధ్యక్షా, అన్ని పద్దులూ అయినాయి కాని నాకు ఒక సందేహం ఉండిపోయింది. గౌరవనీయులైన ప్రతిపక్ష సభ్యులు విరిచిన మైకుకు, తరువాత త్రోసిన బల్ల కు అయినటువంటి ఖర్చు ఏ పద్దు క్రింద జమ కట్టారు ? శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారి పలుకులు, లచ్చన్నగారి ములుకులు, జంగారెడ్డిగారి తోకులతో ఒక శతకం ఏమైనా అచ్చు వేయించి మాకు ఇస్తారా ?

Mr. Deputy Speaker :—The question is that the Andhra Pradesh Appropriation Bill, 1979, be passed.

The motion was adopted and the Bill was passed.

Supplementary Estimates of expediture for 1978-79.

Sri G. Rajaram :—Sir, I beg to move ;

"That the Government be granted a sum not exceeding Rs. 96,05,42,500 for further expenditure in the year 1978-79 as per the Heads of Demands shown below.";—

Demand Number	Service and Purpose	Sums not exceeding
(1)	(2)	(3)
		Rs.
II	Governor and Council of Ministers	14,33,000
IV	Elections	15,16,000
V	General Administrative Services	50,51,700
VII	Land Revenue Department	69,28,300
IX	Excise Administration	44,24,500
X	Commercial Taxes Administration	79,08,400
XI	Transport Department	8,45,000
XIII	Police Administration	3,00,42,500
XIV	Jail Administration	13,14,500
XV	Stationary and Printing Department	85,39,100
XVI	Public Works	82,07,000
XVIII	Pensions	42,700
XX	Education	60,90,700
XXI	Medical and Health Services	8,28,15,700
It is a known fact that nobody is allowed in the Garbhalayam of any temple, except Srisailam which is a Jyothirlingam where anybody can enter the Garbhalayam. Similarly, there are two Saiva temples where, by tradition and custom devotees might enter Garbhalayam to do abhishekam, but in all other temples except Archakas no one will be allowed to enter into Garbhalayam as per tradition and custom. Here in this temple also nobody is allowed since the time of construction,

(శ్రీ) డి. మునిస్వామి (కోడూరు ఎస్.సి.):—గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి ప్రకటన విన్నతరువాత చాలా ఆశ్చర్యంగా ఉంది. గంగారెడ్డి వగైరా నాన్—బ్రాహ్మిన్ కాండెట్ ఎస్.ఐ. లు వెళ్లారని అన్నారు. వారి వెంట హరిజన కేడెట్ ఎస్.ఐ. లు కూడా వెళ్లారు. వారి పేర్లు ఈ ప్రకటనలో కనిపించలేదు. వారిని లోపలకు రానివ్వకుండా తిరస్కరించారు. శివరాత్రి నాడు జరిగింది. ముఖ్యమంత్రిగారి ప్రకటన ప్రకారం బి. సి. క్లాసు వారిని కూడా లోపలకు రానివ్వడం లేదని అంటున్నారు. కష్టం, ప్రొడిషన్ అంటున్నారు. అన్‌టచబిలిటీ చట్టం ఉండగా ఆ విధంగా చెప్పారంటే ఆశ్చర్యంగా ఉంది. వారికి వచ్చిన రిపోర్టు తప్పు అని చెబుతున్నారు. హరిజనులు కూడా అప్పుడు అక్కడ ఉన్నారు. ముఖ్యమంత్రిగారు మరొకసారి విచారించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—నేను చెప్పాను—The allegation that 50 Harijans were prevented from entering the temple on Mahasivaratri day is totally false. శ్రీశైలం, ఇంకా రెండు దేవాలయాలలో తప్ప ఆచారం ఉమిటంటే గర్భ దేవాలయం లోనికి పూజ చేసే బ్రాహ్మణులు తప్ప మిగతా వారు పోరు. వీరో లిమిట్ పెట్టుకుంటారు. అంతవరకు కూర్చుంటారు. ఆచారం బట్టి హరిజనులని కాదు. ఎవరైనా అంతే. మిగతా కులాల వారిని పోనివ్వరు. పూజారులు మాత్రం పోతారు. ఆ ఆచారం మంచిదా కాదా అనేది నేను చెప్పడం లేదు. ఈ దేవాలయంలో జరిగింది అది.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు:—నాన్—బ్రాహ్మిన్స్ వెళ్ళడానికి లేదని జనరల్ ఇస్యూ రైజ్ చేసారు.

Mr. Deputy Speaker:—I am sorry Mr. Venkaiah Naidu. Under the provisions of the rules, you know very well, only the signatories are antitled to speak.

Sri M. Venkaiah Naidu:—Clarifications are allowed.

Mr. Deputy Speaker:—Even clarifications are not allowed.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు:—ఏమి స్టెప్స్ తీసుకుంటున్నారు? మీరు చెప్పింది పేపర్లలోనికి వెడితే క్రొత్త వివాదం రేకెత్తుతుంది.

Mr. Deputy Speaker:— The convention is that nobody is allowed in the garbhagudi.

(శ్రీ) డి. మునిస్వామి:—దేవాలయాలు ఎందుకు పెట్టారు? వాటిని మూసివేయండి.

(శ్రీ) పి. సుబ్బయ్య:—సెక్యులర్ స్టేటులో ఇటువంటి నియమ నిబంధనలు బట్టి పెట్టే పద్ధతి మీరు అనుసరిస్తారా? దీనివల్ల ప్రజానీకంలో వ్యతిరేక భావన వస్తుంది కనుక ప్రభుత్వం ఎట్లా ఆలోచిస్తున్నది?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—శ్రీశైలం దేవాలయంలో అటువంటిది లేదు. జనరల్ గా చెప్పాలంటే ఎండోమెంట్ డిపార్టుమెంటు వారిని ఎగ్జామిన్ చేయాలని చెబుతాను.

re: (5) The dangerous situation at Rahmatnagar, an urban area of Yousufguda, Hyderabad due to threats by anti-social elements.

6-00 p. m. Dr. M. Channa Reddy :—Sir, the Rahmatnagar locality is situated behind SIET Institute and Erragadda Sub-Station. The land in question originally belonged to Smt. Laxmi Devi Jagirdar. The land on which Rahmatnagar Society now exists, was sold to SIET Institute by the Pattadar Smt Laxmi Devi. Afterwards some persons in collusion with the Administrative Officer of SIET Institute disposed of the land to the present Residents of Rahmatnagar Colony illegally. These persons also sold a part of the same Survey No. to Kalyan Nagar Co-operative Housing Society. The Kalyan Nagar Co-operative Housing Society people did not construct houses so far and the land is vacant.

These persons were prosecuted for the shady deal, and were convicted in Cr. No. 190/73 under Section 448, 324 IPC registered at Punjagutta P.S. on 23-9-73 vide CC. No. 7118/73 on 11-2-76 by IV M.M. Hyderabad and sentenced for one month R.I.

Recently about 15 days back, some of the workers of Meter Factory, some hut dwellers of Rahmatnagar erected temporary sheds on the open land of Kalyan Nagar Co-operative Housing Society. The Kalyannagar Co operative Housing people approached the Court and brought injunction order against the intruders, restraining them from entering the land. But the orders of the Court were not implemented since huts were already erected. Seeing this illegal encroachment, some other hut dwellers of Rahmatnagar led by an opposing group also tried to erect their huts. In this connection there was quarrel between the two groups on 14-3-1979. As both the parties had no right. two counter cases were registered at S.R. Nagar P.S. vide Cr. Nos. 50 and 51/79 under Sections 147, 324 IPC, Jani Mian, G. Satyanarayana and two others were arrested from one group and in other case David and two others were arrested. Investigation in these two cases is in progress.

A picket of one platoon of APSP is stationed at Rahmatnagar and regular patrolling is being done. At present there is no breach of peace. The D.S.P., C.B. C.I.D. S.T. & S.C. Cell has also visited Rahmatnagar and cause enquiries. Both the groups have no right to ereet huts on the vacant land belonging to Kalyan Nagar Co-operative Housing Society.

re: Dangerous situation at Rahmatnagar, Yousufguda, due to anti-social elements.

It is not correct to say that the situation in the localities of Rahmatnagar and Urban Area of Yousufguda is very dangerous and people of that area are afraid of goondas and other unsocial elements. As and when such cases are brought to the notice of Police by the people, stringent action is being taken against the persons concerned and they are being booked under the appropriate sections of law i.e. City Police Act, or I.P.C.

Instructions have since been issued to the patrolling parties to intensify night patrolling in the Division V. area in general and the above mentioned localities in particular to the activities of the goonda elements and to maintain Law and Order.

The Senior Officers during their night rounds have also been specifically asked to check the night beats by the subordinate officers in the patrolling cars in the above areas to infuse confidence in the general public.

శ్రీ డి. మునిస్వామి;— గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు నేను ఇచ్చిన నోటీసుకు సరైన సమాధానం ఇవ్వలేదని ఛార్జి చేస్తున్నాను. రహమత్ నగర్‌లో శాంతి భద్రతలు లేవు. అక్కడ ఉండే హరిజనుల మీద మైనారిటీ కులాల మీద అన్యాయాలు జరుగుతున్నాయి. వారికి ప్రాణాపాయం ఉందని నోటీసులో చక్కగా చెప్పాను. ముఖ్యమంత్రి గారు లాండ్ తగాదా గురించి ఎక్కువగా చెప్పారు. అది కూడా ఒక భాగంగా ఉందని చెబుతున్నాను ఒక సంవత్సరంగా ఈ ప్రాంతంలో విపరీతంగా గూండాతనం పెరిగిపోతోంది. వారే కల్లు, సారా అంగళ్లు ఏర్పాటు చేసుకున్నారు. వేదలకు భయపెడుతూ డబ్బు లాగుతున్నారు. అక్కడ ఘోర కృత్యాలు జరుగుతున్నాయి 14-3-1979న రాత్రి నిమ్న జాతులకు సంబంధించిన వారందరూ కలిసి తమ సమస్యలు చర్చించుకోడానికి మీటింగు పెట్టుకుంటే గూండాలు వారిపై దాడి చేశారు. ఈ దాడిలో హరిజన క్రైస్తవుడు ఐజాక్ పాల్ గాయపడి ఈ రోజున హాస్పటలులో ఉన్నాడు. ఆర్థియోపెడిక్ హాస్పిటలులో ఉన్నాడు. తల బ్రద్దలైనది. 12 ఎక్స్-రేలు తీసారు. ఇంకా బ్రతుకుతాడో లేడో అనుమానంగాఉంది. ఆ విషయం గురించి ముఖ్యమంత్రి ఒక మాట కూడా చెప్పలేదు. ఈ రోజు వరకు ఆ ప్రాంతంలో నివసించాలంటే చిన్న కులస్తులు బాధపడుతున్నారు. గూండాలలో ఒకరి పేరు మాత్రమే చెప్పారు. గూండా బాలకృష్ణ, జానీ మియా, డ్రైవర్ మల్లేష్, సత్యనారాయణ, నారాయణ, సలీం, బాబా ఖాను, పాల్ వీరందరూ రెగ్యులర్ గూండాలు ఆ ఏరియాలోని వారు. ఆ ప్రాంతంలో కల్యాణనగరు సొసైటీ ఏర్పాటు చేసుకున్నారు. సర్వే నెం. 146 లో 36 ఎకరాల భూమి ఉంది. ఇండ్లు కట్టుకోడానికి ఏర్పాటు చేసుకుంటే దానిని దొంగతనంగా అమ్ముకున్నారు. ఎందుకు అమ్ముకున్నారంటే ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు. పోలీసు కంప్లయింటు యిస్తే గూండాతనం ఎక్కువగా చేస్తున్నారు. పోలీసు

వారు తమకు ఎదో ముట్టిన తరువాత హాయిగా పట్టించుకోడం లేదు. The local Tahasildar by name Narahari, the Patwari Narasimha Rao and some other revenue officials and Officers have joined there and they are encouraging this goondaism there పోలీసు వారు పోతున్నారు, ఇంక్వయిరీ చేస్తున్నారు, ఏమీ లేదు ప్రశాంతంగా ఉంది అంటున్నారు. మేము ముఖ్యమంత్రి గారిని కోరేది ఏమిటంటే—కూలి పని చేసుకునే పేద ప్రజలు, వారిని హాయిగా బ్రతకనివ్వండి, రు. 10లు సంపాదిస్తే గూండాలకు రు. 5లు ఇచ్చి వారు సంసారం ఎట్లా గడుపుకుంటారు? పేదవారికి సహాయం చేస్తున్నాం అంటున్నాం, హరిజనులను సహాయం చేస్తున్నాం అంటున్నాము. ఈ ధోరణి ఏమిటి? ఇంత విపరీతంగా జరుగుతుంటే శాంతి భద్రతలు మెయింటేయిన్ అవుతున్నాయంటే మనస్సుకు చాలా బాధగా ఉంది. వారికి తగిన పోలీసు రక్షణ ఇవ్వండి. జాగ్రత్తగా చూడండి. చేసే సహాయం చేయండి. చేసిన సహాయం వెనుకకు తీసుకోకండి. హరిజన క్రైస్తవుడు ఐజాక్ పాల్ గురించి చెప్పలేదు. మొదట గాంధీ హాస్పటలులో ఎడ్మిట్ చేశారు. ఎక్స్-రే తరువాత ఆర్థోపెడిక్ హాస్పటలుకు వచ్చాడు. 12 సార్లు ఎక్స్-రే తీశారు. ఆ ప్రాంతం ప్రజలు ఒక వినతి పత్రం నాకు పంపారు. దానిని తమకు పంపుతున్నాను, దానిపై చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.చెన్నా రెడ్డి:— నేను చెప్పిన గూండాల పేర్లలో జాని మియా సత్యనారాయణ అండ్ టూ అదర్స్ అన్నాను. Jhani mia, Satyanarayana and two others were arrested from one group and in another case David and two others were arrested. The Deputy Inspector General of Police, Crime has visited the spot on 23rd. తరువాత డి.ఎస్.పి., సి.బి.—సి.ఐ.డి.; ఎస్.సి., ఎస్.టి.,-సెల్ వెళ్లడంజరిగింది. పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రశాంతంగా ఉంది అంటే పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం వల్లనే ప్రశాంతంగా ఉంది. ఇద్దరిని అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేశారు. పోలీసుకు సంబంధించి హాయ్యస్టు ఆఫీసరు వెళ్ళే ఏర్పాటు జరిగింది. ఇంకా ఏమైనా ఉంటే విచారణ చేయిస్తాను.

శ్రీ బి. మచ్చిందర్ రావు:— ఐజాక్ పాల్ కండిషన్ గురించి చెప్పలేదు.

Dr. M. Channa Reddy:— I am sorry. I don't have that information. I will check it up.

Sri B. Machinder Rao: – This is a serious matter. All these attroeities are committed on Harijans only. Chief minister should take serious action.

re : (b) The establishment of Railway Wagon-cum-Coach Repairing Factory at Warangal.

శ్రీ జంగారెడ్డి (శ్యామ్‌పేట):-వాగన్స్ రిపేర్సు ఫ్యాక్టరీ గురించి గతసమావేశంలోవచ్చింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి గారు ప్రకటన చేశారు. బాధాకరమైన విషయం ఏమిటంటే—మూడుచోట్లు చెప్పారు, గుంతకల్లు, రేణిగుంట,

ఖాజీపేట. ఎక్స్‌పర్టు కమిటీ వారు రేణిగుంట మాత్రమే విజిట్ చేసి వాపస్ వెళ్ళినట్లు ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి మూడు స్థలాలు వారికి చూపించి వాటిలో అనుకూలమైనది సెలక్టు చేయండి అని చెప్పవలసిన బాధ్యత లేదా? ఇంతవరకు సెలక్టు కానట్లు ఉంది. ప్రతిపక్షనాయకులు లచ్చన్న గారికి నిన్ననే ఉత్తరం వచ్చింది. కన్నడ రేషనులో ఉంది. తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదులో తప్ప మిగతా తొమ్మిది జిల్లాలలో ఏ పరిశ్రమ లేదు. వరంగల్లులో కూడా అజాం జాహి మిల్లు లేదు. స్వరాజ్యం వచ్చిన తరువాత వేరే ఏమీ అక్కడ పెట్టలేదు. మరిపీకుంట వద్ద ఎకరం రూ. 250 లకు వచ్చే భూములున్నాయి. నీటి వసతి కల్పిస్తాం అన్నారు. ముఖ్యమంత్రి గారికి వరంగల్లు తెలియనిది కాదు. ఎన్నో సార్లు వచ్చారు. అక్కడ వచ్చే ఏర్పాటు గట్టిగా చేయాలని కోరుతున్నాను.

Dr. M. Channa Reddy:—Sir, In responce to the statement made by the Union Minister for Railways that a Railway Coach Repairing Workshop of South and South Central Railway was set up, the State Government requested the Union Minister for Railways in June, 1978 to consider the location of the proposed Carriage Repair Workshop at Renigunta, Khajipet or Guntakal. Minister for Railways was informed that Government will provide requisite land, water and power for this purpose. I have explained in my detailed statement in this House on 21st February 1979 in responce to a notice under Rule 329 of the Rules of Procedure of Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly by Sri M. Umkar how the Committee, constituted by the Railway Ministry to conduct a detailed survey of the project including selection of site for the location of the Carriage Repair work shop, visited a site near Tirupathi in Andhra Pradesh, in the context of a press report about the decision to locate the workshop near Salem in Tamil Nadu instead of at Tirupathi in Andhra Pradesh. I have also mentioned the recommendation of the above Committee which has not yet given its final report and that we have taken up this matter with the Union Minister for Railways pressing for the location of the Carriage Repair Workshop in AndhraPradesh which has several operational advantages by several times over Tamil Nadu. As the Committee set up by the Railway Ministery did not take Warangal into consideration for studying the feasibility of locating the Carriage Repairing Workshop eventhough we have suggested Khajipet also besides Renigunta, the question of seeking location for the Carriage Repair Workshop at Warangal does not arise. 6-10 p.m.

అధ్యక్షా, పోయినసారి గౌరవసభ్యులు ఇదే మాట చెప్పారు. టీమ్ వున్న మెటీరియల్ అంతా తీసుకున్న తరువాత వారు సెలక్ట్ చేసుకున్న సైట్‌కు పోతారు కాని ఆ కలెక్టరు టెలిఫోన్‌లో చెప్పడంవల్ల అక్కడకు పోయారని వరంగల్లు కలెక్టరు చెప్పినందువల్ల ఇక్కడకు పోలేదనేది నిజం కాదు. తమిళనాడులో అయినదన్న మాట పత్రికలో వచ్చినప్పుడు మేము ప్రొటెస్ట్‌గా ఉత్తరం వ్రాశాము. ఇది రైల్వే బోర్డులో డిసైడ్ కావాలి. మినిస్టరుగారు స్వయంగా కల్పించుకుంటున్నారన్నారు. అపొజిషన్ లీడర్ గారు కాజీపేట ఆలోచనలో

వున్నట్లుగా తమకు తెలిసినట్లు చెప్పారు. వారికి అలాంటి హామీ రావచ్చు. కాజీపేటలో వస్తే నాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు సైట్స్ చూపించాము. ఆ మూడింటిలో ఎక్కడ వచ్చినా మాకు సంతోషమే.

(శ్రీ) సిహెచ్. జంగారెడ్డి :—వారికి కావలసింది నీరు, భూమి, విద్యుచ్ఛక్తి. ఆ మూడు కాజీపేటలో ఇస్తామని చెప్పినప్పుడు రేణిగుంటకు వచ్చి కాజీపేటలో లేకపోవడం ఏమిటి? కాజీపేట హైదరాబాదుకు దగ్గరగా వుంది గంటన్నర ప్రయాణం. మెటీరియల్ కాజీపేటలో కంటే రేణిగుంటలో ఎక్కువ ఏమి దొరికింది? కాజీపేటను వదలి రేణిగుంటకు ఎందుకు పోతున్నారు?

డా. ఎం. చెన్నారెడ్డి:—ఇది స్టేటు సబ్జెక్ట్ అయితే నేనేమైనా చెప్పగలను. ఇది కేంద్రానికి సంబంధించింది. మేము ప్రతిపాదన పంపిన తరువాత పుంది మూడు ప్రదేశాలలో ఎక్కడైనా పెట్టండి అన్నాము. ఇంకా నిర్ణయం కాలేదు. ఎక్కడ పెట్టాలో వారే నిర్ణయిస్తారు. స్టేటు గవర్నమెంటుకు సంబంధం లేదు.

re: (7) Non-implementation of Rules of Reservation for BCs.. SCs., and S.T.s in Public Undertakings.

(శ్రీ) బి. సమ్మయ్య :—అధ్యక్షా, దీనిలోవున్న ముఖ్యమైన విషయం పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో పని చేసే హరిజన గిరిజనులకు 750 రూపాయల పరిమితి దాటిన వారికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాలో కాకూడదని గవర్నమెంటు జి. వో. ఇస్యూ చేసింది. ఈ రోజుల్లో 750 రూపాయలు మామూలు గుమాస్తాకు దొరుకుతున్నది. అయిదారుగురు పిల్లలు, భార్యతో 750 రూపాయలతో బ్రతుకటమే కష్టంగావున్న రోజులు ఇవి. కనుక ప్రభుత్వం దీనిని పునరాలోచించి అటువంటి రిస్ట్రిక్షన్స్ లేకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు జరపాలని కోరుతున్నాను.

Dr. M. Channa Reddy:—The rule of special representation has been made applicable for appointment by direct recruitment to the posts in Public Sector Undertaking through a draft directive with a view to ensure the representation of S.Cs, S.Ts and B.Cs.

To satrt with, this was limited to the posts carrying a scale of pay, minimum which does not exceed Rs. 750 p. m. or a consolidated pay of Rs. 750 p. m. keeping in view of the provisions of the Bonus Act. This restriction has since been removed in respect of all Undertakings and Corporations under the administrative control of Industries and Commerce Department in G.O. 256 Industries and Commerce Dated 20-3-1979. Similar orders will be issued from other Departments also in respect of Undertakings, Corporations etc., under its administrative control.

(శ్రీ) బి. సమ్మయ్య :—దీనికి ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను.

re : Death of Sri Pocha Goud in Police custody in Luxettipet Police Station, Adilabad.

శ్రీ గొతు లచ్చన్న :—ఇది 28-3-79 న ఇచ్చింది. దానిని ఎక్స్‌పీడియేట్ చేసి ఈ నెలాఖరులోగా మిగిలిన అన్ని డిపార్టుమెంటుల ద్వారా అన్ని పబ్లిక్ అండర్ టేకింగ్స్‌కు జి వో. అందేటట్లు చూస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :—మంచిది.

re : (8) Death of Sri B. Pocham in the Police custody in Luxittipet Police Station Adilabad Dist.

Dr. M. Channna Reddy:—Sir, On a complaint given by Baddi Venkata Narsaiah of Ootukuru village to the Sub Inspector of Police-Luxettipet that B- Pocham S/o. Mallaiah, aged 20 years and one Mogali had come to his house on the night of 11-3-1979 and had attempted to commit theft. Sri B. Pocham was brought to the Police Station on the night of 12-3-1979 for interrogation. On 14-3-1979 at about 5-40 p.m., Pocham S/o. Mallaiah, R/o Chandram h/o Jaggayyapet village of Luxettipet found hanging in the police lockup by the sentary. P C. 295 immidietly informed H.C. 389 who in turn informed the S.I. The S.I. came to the police station and registered a case under 174 Cr. P.C. in page 30/79. The deceased found hanging by means of his lungi tight to one of the bars of the loc cup. Since no case was registerd for his illegal custody, the Superintendent of police, Adilabad placed the Sub-Inspector of Police Luxettipet under suspension and registered a case in case no. 31/79 against the S. I. of Police. The Circle Inspector of Police. Luxettipet investigated the case under the principal supervision of the Superintendent of Police Adilabad. As a precautionary measure, Sec. 144 Cr.p.C. was promulgated by Taluk Megistrate, in Luxettipet Town for a period of 15 days. The Jt. Collector has been ordered to couduct a magisterial enquiry into the death of B. Pocham under police custody. On 14/15 March, 1979, on reciept of information, the Collector, Adilabad reached Luxettipeth along with the Superintendent of Police and visited the police station.

On a requisition given by the Circle Inspector of Police Luxettipet the Tahasildar-Lxettipet conducted inquest over the dead body and sent it for postmarthem to Mancherial. The postmartem was completed on 14-3-1979 night and the deadbody was handed over to the relatives of the deceased for cremation at Chandram. Some P.D.S.U Members instigated the villagers of Chandram and the father of the deceased to take the dead body to Luxettipet with a plan to take out a procession with the dead-body. When the procession was coming towards Luxettipet along with the dead-body, it was intercepted at the outsprits of Luxettipet and the processionists were

warned to dispeise. Three leaders belonging to C.P.M (L) and P.D.S.U who instigated the crowd were arrested under section 151 Cr.P.C. Thereafter, the deadbody was cremated on the banks of river Godavari, by the relatives and the family members of the deceased. On the orders of the District Collector, Adilabad educational institutions were closed to avoid further flarend of the situation. Bundh was observed to Luxettipet by closing shops and hotels etc. Police bondobust was arranged and the situation is under control. An amount of Rs. 500/— was sanctioned to the father of the deceased as an exgratia financial assistance. A Magisterial enquiry into the incident is under progress.

6.20 p. m. (శ్రీ డి. నరసయ్య(అశీఫాబాద్):— అధ్యక్షా, 12 మార్చినాడు పోనయ్య మరి యిద్దరిని అగ్రకులాలవారితో యిల్లీగల్ కనక్షన్ వున్నాయనే వుద్దేశముతో పోలీసులకు లంచాలు యిచ్చి అరెస్టు చేయించడం జరిగింది. అందులో యిద్దరిని ఎస్. ఐ. కి చెరి రెండు వందలు యిచ్చిన తరువాత విడుదల చేయడం జరిగింది. పోచయ్య తండ్రి రూపాయలుదొరకక పోలీసులకుకట్టి విడుపించుకోలేకపోయాడు 14-3-79 మార్నింగ్ పోలీసు స్టేషనులో ఆయన హ్యాగింగ్ వేసుకొని చనిపోయాడని పోలీసులు గనుగొన్నారు. పోలీసులకు లంచం యివ్వకుంటే కష్టడినుండి విడిపించబడ లేదు. అందుకని తనకు బయట ప్రపంచముతో సంబంధం లేదని తనకు అన్యాయం జరిగిందని, తనను బయటివారు హీనంగా చూస్తారనే వుద్దేశముతో హ్యాగింగ్ చేసుకోవడం జరిగిందనే ఒక కథనం వుంది. అక్కడ 144 సెక్షన్ అమలు చేయడం జరిగింది. బ్రాసెషను తీశారు. లాఠీచార్జి చేశారు. టియర్ గ్యాస్ చేశారు. అక్కడ వాతావరణం బాగా లేదు. వెంటనే యీ కేసులో పోలీసువారికి జరిగిన దానికి ఏమి సంబంధం వుందో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

(శ్రీ యం.వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇది రూటిన్ బ్రాసెస్‌లాగా తయారు అయింది. దురదృష్టమైన సంఘటన. పోలీసు స్టేషనుకు తీసుకొపోబడిన వారు ఎవరు వచ్చే పరిస్థితి లేదు. అమరావతీలో జానకీరామాచార్యులు చనిపోయారు, శాండూరులో మురుగప్ప పోలీసు స్టేషనులో చనిపోయాడు. లక్సెట్టిపేటలో పోచయ్య పోలీసు స్టేషనులో చనిపోయాడని చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పాలి. 12 వ తేదీన తీసుకుపోతే 14 వ తేదిన చనిపోయినట్లు కనుగొన్నారు. ఉరిపోసుకు చచ్చాడా, ఎవరైన పొడిచి చంపారా, ఏ కారణాలవల్ల చనిపోయారనే విషయం వున్నప్పటికి 12 వ తేదీ నుండి 14 వ తేదివరకు యిల్లీగల్‌గా ఒక వ్యక్తిని స్టేషనకు తీసుకువచ్చి లాకప్‌లో పెట్టడం ఏమిటి ? ఇంటరాగెట్ చేయడం కొరకు అయితే లాకప్‌లో పెట్టవలసిన అవసరం లేదు. రెండు రోజులు లాకప్‌లో పెట్టి నానా రకాలుగా హింసించి గౌరవసభ్యులు చెప్పినట్లు - యిదేదో దొంగతనంకు సంబంధించింది గాదు - కేవలం కొంతమంది వ్యక్తు

లకు సంబంధం వుందనే అనుమానముతో కొంత మంది కుట్ర పన్ని బెదిరించడానికి భయపెట్టడానికి పోలీసులకు లంచం యిచ్చి పోలీసు స్టేషనుకు తీసుకువచ్చి నానా రకాల హింస పెట్టారు. యిద్దరు డబ్బులిచ్చి తప్పించుకున్నారు, ఒకతను డబ్బులు యివ్వనందున చనిపోయాడని అతని తండ్రి ఫిర్యాదు చేశాడు. పి.డి.ఎస్.యు, ఆర్ యస్.యు. వారు యినిస్టగేట్ చేశారని ముఖ్యమంత్రిగారు చెప్పింది పోలీసులు పంపించిన రిపోర్టు. అది పొరపాటు అయినటువంటి స్టేటుమెంటు తండ్రి యిచ్చిన రిపోర్టునుబట్టి రెండు రోజులు పోలీసులు యిల్లీగల్‌గా డిటేన్ చేయడం మోటివ్‌గా కనబడుతుంది. 12 నాడు రాత్రి పోలీసు స్టేషనుకు తీసుకు రావలసిన అవసరం ఏమి వచ్చింది? దొంగతనం జరిగితే ఎక్కడైనా రాత్రిపూట యింటరాగేట్ చేస్తున్నారా? రెండు మూడు రోజులు అయినా పట్టించుకునే గతి లేదు అటువంటి సమయంలో యీ పర్టిక్యులర్ కేసులో అతనిని తీసుకురావలసిన అవసరం ఎందుకు వచ్చింది? పోలీసు స్టేషనుకు తీసుకు పోబడిన వ్యక్తులకు రక్షణ లేదనే భయం ఏర్పడింది. తాండూరు వ్యవహారములో అనుమానం నివృత్తి చేయడానికి ఒప్పుకోలేదు. ఈ కేసులో అయినా కనీసం, ఒక మామూలు కుటుంబములో నుండి వచ్చిన యువకుడి నిండు ప్రాణాలు అన్యాయంగా తీశారుగాబట్టి, జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించండి. ఎందుకు అరెస్టు చేశారు, ఎప్పుడు తీసుకు వచ్చారు? ఎప్పుడు చనిపోయాడు, కారణాలు ఏమిటి? కొట్టి చంపారా? డబ్బు అయినా లేకపోతే అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడా? ఎస్.ఐ రెండవవాడిదగ్గర డబ్బు తీసుకుని పదిలి పెట్టాడా? యివి అన్ని మెజిస్టీరియల్ ఎంక్వయిరీలో బయటకురావు. ఎస్.ఐ ని సస్పెండు చేసినా మిగతా ఆఫీసర్సు జోక్యం వున్నప్పుడు నిజం బయటకురాదు. ఈ సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వము పోలీసు డిపార్టుమెంటును సమర్థించే అవకాశం లేకుండా నిజానిజాలు బయటకు తియడానికి జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయవలసిన అవసరం వుంది అలా చేయకపోతే మరి రాష్ట్ర వ్యాపితంగా పునరావృత్తం అయ్యే ప్రమాదం వుంది. ఒకటికాదు, రెండుకావు మూడు కావు. ఈ శాసనసభ జరుగుతున్న సమయములో చాలా సంఘటనలు ఇక్కడ వచ్చినవి ముఖ్యమంత్రిగారు అన్నట్లు యిదేదో పి.డి.ఎస్.యు సమస్యకాదు. అక్కడ వున్న కాంగ్రెస్ యువకులు కూడ దీని మీద విచారణ జరిపించాలని ఒందును రిపోర్టు చేశారు. అన్ని పార్టీల వ్యక్తులు కలసి పొరపాటు అని చెప్పినప్పటికి కొంత మంది మీద పెట్టి ఏక్స్‌స్ట్రీమిట్స్ అని పోలీసులు ఇష్యూను సైడ్ ట్రాక్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందుకని జ్యుడిషియల్ ఎంక్వయిరీని వేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

(శ్రీ బి. నర్సింగ్యా :—అధ్యక్షా, పోచగౌడు మరణం విషయములో ప్రభుత్వం తగిన చర్య తీసుకున్నట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. అక్కడ పోలీసు అఫిషియల్‌ను సస్పెండు చేయడం జరిగిందని చెప్పారు. లా అండ్ ఆర్డరు కంట్రోలు చేయడానికి తగిన చర్య తీసుకున్నట్లు చెప్పారు. రెండు విషయాలు

వున్నని. పొంగతము నేరం క్రింద అరెస్టు చేయడానికి తగిన [illegible] నుండి ఏమైన దొంగ వస్తువులు రికవరీ చేసినట్లు [illegible] పోలీసు స్టేషనులో ఉరి తీసుకొని చనిపోయినట్లు వుంది. అది అసహజమైన చావుగా వుంది. దాని విషయములో పోలీసు [illegible] ఏమి పెట్టలేదు. ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

డాక్టరు యం. చెన్నారెడ్డి :— అధ్యక్షా, దానిలో No case was registered against the deceased for illegal possession of any article వుంది. దానిపైన స్టూడెంటు చేసి పోలీసు [illegible] చేయడం జరిగింది. అతనిని ప్రాసిక్యూట్ చేశారు. ఎ పోలీస్ వారు [illegible] అతని ఎందుకు తీసుకు పోయారనే దాని మీద గౌరవసభ్యులు ఎప్పుడూ అడిగారు. అది నిజమనే ఎస్. పి. కూడా ధృవీకరించారు. తరువాత పోస్టుమార్టం గురించి It was sent to postmortem to Mancherial and it was completed on 14—3—1979. The dead body was handed over. [illegible] దాని రిపోర్టు రాలేదు. కెమికల్ రిపోర్టు కోసరం [illegible] రిపోర్టు వచ్చి [illegible] అయింది. మూడవ విషయం, [illegible] మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేశాడు. దాని బదులు జ్యుడిసియల్ ఎంక్వయిరీ అంటున్నారు. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ పబ్లిక్‌గా జరుగుతుంది. అది చేసుకుంటే బాగుంటుంది. అందులో పెట్టడం తప్ప అని పోలీసు సీనియరు అధికారు కనుగొన్నారు. అందుకని నిజం కప్పి పుచ్చడానికి ప్రయత్నం చేస్తున్నట్లు కన్పించలేదు. సి. పి. ఎం., సి.పి.ఎం.ఎల్ పార్టీల [illegible] ఎక్కడ [illegible] అంటే వాడి [illegible] క్రిమేషను చేద్దామనుకున్న తరువాత తిరిగి గ్రామములోనుండి వచ్చేప్పుడు దాడి చేశారు అన్నారు. ఒకవేళ వారు చేయని చేసారు పోనీ మొత్తానికి [illegible] తీసినవారు These leaders belonged to the P. D. S. U. and R. P. M (L) party instigated the crowd. అన్నారు. వారిని అరెస్టు చేసుకుండా [illegible] కోర్టు కేసులు పెట్టారు. అవి కోర్టులో తేల్చాలి. వారి [illegible] మధ్యలో ఆపి ప్రశాంతంగా చేసి శాడీని క్రిమేషను చేయించడం జరిగింది.

(శ్రీ గౌతు లచ్చన్న :— 14వ తేదీన జరిగిన సంఘటన అయితే, ఇవాళ [illegible] తేది 12 రోజులు అయినా పోస్టుమార్టం రిపోర్టు రాకుండా వుండడానికి ఏమైనా బలవత్తరమైనటువంటి కారణాలు తెలపనక పుండాలనే విషయములో ముఖ్యమంత్రిగారు పరిశీలించవలసి వుంటుంది. మొత్తం మీద [illegible] మీద న్యాయ విచారణకు అంగీకరిస్తే ప్రభుత్వంలో ఒక విశ్వాసాన్ని [illegible] అవకాశం వుంటుందన్న విషయం ముఖ్యమంత్రిగారు గమనిస్తారా?

డాక్టరు యం. చెన్నారెడ్డి:—ఈ రిపోర్టు మూడు రోజులు ముందే ఇక్కడకు వచ్చింది. పోస్టుమార్టం రిపోర్టు చాలా పొట్టకు సంబంధించింది. పీసీరా చూచి నప్పుడు ఏమైనా పాయజన్ తీసుకున్నారా లేదా అనేది తన అభిప్రాయం తేలేవరకు సామాన్యంగా డాక్టర్లు ఆపుతారు. అది కెమికల్ ఎగ్జామినేషనుకు పెడ్డ

ఆఫీసుకు పంపిస్తారు దానిలో ఆలస్యం అవుతుంది. మెడికల్ డిపార్టుమెంటు నుండి రిపోర్టు వస్తే దానిని దాచిపెట్టవలసిన ప్రయత్నం చేయడం లేదు

శ్రీ యం, వెంకయ్యనాయుడు:— కెమికల్ ఎగ్జామినేషనులో ఆలస్యం చేయవచ్చు అర్థం చేసుకుంటాము యిచ్చింది అలు బాడీ మీద దెబ్బలు వున్నాయా? డాక్టరు రిపోర్టు వుంటుంది దెబ్బల విషయం చెబితే తరువాత కాజ్ ఆఫ్ డెత్ విషయం చూస్తారు. పైన దెబ్బలు వున్నవని తాండూరు విషయములో మన్ మంత్రిగారు చెప్పారు. అలాంటి రిపోర్టు వచ్చినా పోస్టు మార్టంలో వేరే కారణాల వల్ల తేలితే జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఇవ్వరా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— [illegible] 1-4-1979న ఒరిజినల్ రిపోర్టు వచ్చినపు. ఒక ప్రక్క కోర్టులో కేసు జరుగుతుంది, రెండవది ప్రక్క మెజిస్టీరియల్ ఎంక్వయిరీ కూడా జరుగుతుంది. ఆ రెండూ జరుగుతున్నప్పుడు ఈ ప్రక్కనుంచి ప్రభుత్వం ఏమైనా చేయవలసిన అవసరం ఉందని అనిపిస్తే తెప్పించుకొని అప్పుడు ఏమైనా చేయవలసి ఉంటే ప్రభుత్వం ఆలోచిస్తుంది. 6-30 p. m.

Business of the House.

Sri M. Venkaiah Naidu. Sir, I would like to draw your attention what I have given notice under 329 in the morning, which is a matter of urgent public importance. The Hon'ble Speaker has said that he has already admitted the motion also.

Mr Deputy Speaker: He must have written to the Minister to prepare. It was already communicated to the Minister it seems.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, నేను భాట్టం శ్రీరామమూర్తిగారు, శ్రీనివాసులు రెడ్డిగారు—మేమంతా కలసి. .

Mr. Deputy Speaker: I don't know whether the Chief Minister is prepared

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:— మనకు ఒక ఆచారం కూడా ఉంది. చీఫ్ మినిష్టరుగారు సిద్ధముగా లేకపోయినా మనకు ఒక ఆచారం ఉంది. మీరు పెట్టినటువంటి ప్రాక్టీసు ఉంది. ఎప్పుడైనా అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు అది శాసనసభ దృష్టికి తీసుకొని రావచ్చును. నేను ఉదయం ఈ విషయం చెప్పగా చీఫ్ మినిష్టరుగారు సాయంత్రం వస్తారు అని అధ్యక్షులవారు అంటే నేను గమ్మున ఉన్నాను. శాసనసభలో శాసన సభ్యుడైన ఈరన్నగారి మంత్రాలయం ఉదంతం రావడం జరిగింది. తరువాత రాష్ట్రవ్యాపితంగా దానిమీద పెద్ద అలజడి చెలరేగడం, దానిమీద శాసనసభా సంఘాన్ని నియమించడం జరిగింది. దానిమీద ఎన్నో వాదోపవాదాలు జరగడం, మంత్రులు రాజీనామాలు చేయడం మనం చూస్తున్నాము. ఆంధ్ర ప్రజానీకం ఈ విషయం గురించి స్పష్టమైన అవగాహనకు వచ్చి అది తప్పు అని ఖండిస్తున్న సమయంలో 17వ తేదీతో ఒక రిజిస్ట్రర్డు కవరు ఈరన్నగారికి ఒక మఠాధిపతినుంచి వచ్చినది నీవు ఈ విధంగా మాయొక్క మంత్రాలయం దేవాలయంలోకి ప్రవేశించడం తప్పు, నీవు హరిజనుడవు అయినప్పటికీ, ఇంకా పెద్దవాడివి అయినప్పటికీ నీకు దేవాలయంలో

పర్యవేక్షించే హక్కులేదు. ఏ వైష్ణవ కల్టును పుచ్చుకుంటే అప్పు ఆ దేవస్థానికి వచ్చే అవకాశం లేదు, నీవు పోవడం తప్పు, రాష్ట్ర విధాన సభలో మా మఠం పైన, మా మఠాధిపతిపైన కొన్ని ఆరోపణలు చేసావు లేదా పోతే వానిపైన కమీషన్ క్రియేట్ చేసావు కనుక నీవుణమే అపాలజీ చెప్పవలసి పోతే, పశ్చాత్తాపం పడవలసి పోతే, మేము లీగల్‌గా పొసిడ్ అయ్యే పరిస్థితి ఉందని వార్నింగ్ ఇవ్వడం జరిగింది లీగల్ నోటిసు వారే పెర్సు చేసారు. వారి పేరు శ్రీ వెంకటేశ్ బాలాచార్య పర్యుమ్నాచార్య బల్కుర్గర్ గారు, పండరిపురం పోస్టు, షోలాపూర్ డిస్ట్రిక్టు, మహారాష్ట్ర వారు అక్కడ ఉన్నటువంటి పీఠాధిపతి అధికారిగా ఉన్నారు వారు హిందీలో ఒక నోటిసును జారీ చేసారు. అందులోని లిస్టును నేను చదువుతాను "Few days back you were desirous of visiting Sri Raghavendra Swamy Temple of our Madhva Tradition at Mantralayam' threatening Sri Sujendrathirtha Swamy, Head of Sri Ramakrishna Mutt, that he would be punished according to law for not allowing you to enter into the Mutt in the name of untochability and you created a commotion in this connection in Vidhan Sabha. As a consequnce, our Swamiji had to make a statement that this temple is open for all, irespective of religion and caste, i.e, Harijan, Muslim and Cristian. We came to know that he was asked to do so.

We would like to ask you through this notice:—(1) whether all this, is true. (2) Do you know that this Mutt is specially the seat of Madhava Vyshnava Cult of Orthodox Vedic Dharma: (3) If you do not know this earlier, you should know this now through this notice: (4) if you know it, are you the follower of Chathurvarna and also of Madhava Vyshnava Cult, which are accepted as Shruthi Smruthi and Pranama Veda Dharma; (5) did you or any one of your ancesters happened to receive the Thaptha Mudhra from the Sawmiji of the Mutt. (6) if you do not get this, whether you are a Harijan or a big a shot, you have no right to enter Mantralayam: (7) you have tried to enter into the Garbha Gruha ..

(Interruptions) (Bell)

Sri K. Venkat Ramaiah;—Sir, if you permit him....

Mr. Deputy Speaker:—I am told that the Hon'ble Speaker has already permitted him to raise the matter and the Chief Minister also was kind enough to agree to say something.

Dr. M. Channa Reddy:—Sir, I want to clarify that this was really mentioned to me, but at the same time, I told the Secretary, Legislature about this that "I do not have any idea of the notice". The man who has given this is not concerned i.e, he is a man from outsaid the State. He is not concerned.

If this Matthadhipathi of Manthralayam has made any statement, this Government and this Assembly would have taken certainly, a very serious notice, but somebodyelse that too, some outsider, a non-entity giving this kind of notice, nothing will be one that.

Sri M Venkaiah Naidu:— Sir, whether a non-entity ot entity, if the Government enquires into the matter, truth will come out.

Mr. Depaty Speaker:— That is alright, but at the same time, the Chief Minister says that he is not aware of it and he is not in a position to give the particulars and the details about the statement.

(some members from Opposition benches were on their legs saying Let him (Sri M. Venkaiah Naidu) makethe statement completely Sir.)

Mr. Deputy Speaker:=When you have made a refrence, Mr. Venkaiah Naidu, you can pass it on the Chief Minister, or you read out the entire thing .so that he (the Chief Minister) may make a Statement if necessary.

Sri M. Venkaiah Naidu:—Sir, the same was brought to the notice of Chief Minister and the members also, More oevr he (The Chief Minister does not want to interfere in to any controversy, More over when it happened in the Legislative Assambly ...

Mr. Depuy Speaker:—Mr. Venkaiah Naidu, will you please agree with me that the Chief Minister just now said that he is not prepared to make a Statement and ther is no point in trying to get further details' you kindly pass it on to the Hon'ble Chief Minister,

Sri M. Venkaiah Naidu:—Sir, the Chief Minister can maye a Statement tomorrow or may reply to-morrow, but let it be recorded as a practice'

(Interruptions)

(శ్రీ పి. వెంకట్రావు :—ఈ విషయం నిన్ననే మా దృష్టికి వచ్చింది.

Mr. Deputy Speaker:— That is allright.....

(Interruptions)

Mr. Deputy Speaker:— No, no please I am not allowing any thing on the very point. I close this.

Sri P. Venkat Rao (Nuziveedu) :— Sir, if you are going to close it, I am not discussing about it..

Mr. Deputy Speaker:— When it was just raised by him (Mr. Venkaiah Naidu) I have left it to the Chief Minister that whenever he wants he can make a statement and also as and when the Hon'ble Speaker admits it unders 329. At this stage it is better to close the issue and that is better I think. Otherwise I have to allow others also.

Sri M. Venkaiah Naidu wanted to seek the permssion of the Chair to speak .) (interruptions)

Mr. Deputy Speaker:— Mr. Venkaiah Naidu, you should know very well regarding the provisions of 329..

Dr. M. Channa Reddy :— Sir, I would like to make a clarifications, here. As I said earlier, this notice is said to have been given by somebody who is nothsng to do with the State, When Manthiralaya Samaj or the Manthralaya Guruji or some other person, who has already issued a statement, it has been considered inthis House on number of occasions.But somebodyelse from Pandaripuram, Sholapur is giving it and only appears as if it is only one individual writing to another individual, who is our legislature, we do not recognise it. The bes, thing is, if you consider necessary and proper, the same can be passed on to me. and I can pass it on to the Maharastra Government to take action, because that is from their jurisdiction.

Mr. Deputy Speaker:—It is better.Let us pass it on the Hon'ble Chief Minister and I think he will take neccesary action.

Sri M. Venkaiah Naidu :—Sir, there are several occasions where you have taken action on the

Mr. Deputy Speaker:—No Iam not allowing anybody to speak on this particular issue and this.

(Sri M. Omkar Sri P. Janardhan Reddy and others were trying to draw the attention of the Chair)

Mr. Deputy Speaker:—Mr. Omka please resume your seat. See if this is under 329 you have to take permission of the Hon'ble Speaker atleast half an hour before just to raise any immediatle and urgent matter. But naturally, he has brought to the notice of the Chief Minister. What else you want? And he is not in a position to give further detils on that. There is no point and nothing will be served on this issue. Now we shold not waste any more time on this and as such I do not allow anybody to say anything on this particular point

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మహారాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలా, ఆంధ్ర ప్రదేశ్ గవర్న్మెంటు చర్య తీసుకోవాలా?

(Interruptions)

"Once again we warn you that you are not being a Taptamudra
6-40 p. m. Follower of Madva-Vishnava harma, you have absolutely no right to enter into the special Mutt and whoever stopped from allowing to enter cannot be found guilty of practice in untouchability. According to the Law you please refer to the Jain Mandir case of Air-1938/

Madhya Pradesh page No: 362. Once again we are asking you to send a letter of apology within eight days of receiving this letter. If you don't respond to this a case will be filed against you in the court and you have to face the consequences.—Date of issue of Notice No: 12-3-1979—Pandaripuram"

అదే విధంగా వైష్ణవ కల్టులో నమ్మకం ఉన్న ఈ స్వామీజీ మా యొక్క కల్టుకి అగౌరవం జరిగే విధంగా నీవు ప్రవర్తించావు కాబట్టి నీమీద ఎందుకు సూట్ కాకూడదు అని నోటీసులు వారు ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు వారు ఎవరో మాకు తెలియదు అంటున్నారు. వారు మాకు తెలుసు అని మేము చెప్పడంలేదు. ఇలాంటి సంఘటన జరిగింది. ఈ నోటీసు ఇవ్వడం ద్వారా he any person aggrieved by the action by another individual, can prefer a case and issue notice also. He has committed certain contempt of this House. Because he has quoted certain proceedings of this House

Mr. Deputy Speaker.—I am sorry Mr. Naidu, in that case you have to obtain the permission by way of a Motion. . . .

Sri M. Venkaiah Naidu:—Sir, secondly he has committed a breach of privilege because he wanted to obstruct a Member, Thirdly even according to th Constitution, which he has quoted under article 26, gives freedom to all people to enter into the temple, irrespective of their faith. Here a person who is already a Hindu, entered the temple. This is none of the business of this man.

Mr. Deputy Speaker:—Les us not go into the merits of this case . . . . .

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు —ఇతనిని దేవాలయంలోనికి రానియ్యక పోవడం ఎంత తప్పు అని మనం తీవ్రంగా ఎంత ఆందోళన చెందామో దీనిని చూసిన తరువాత ఈ 20వ శతాబ్దంలో కూడా ఇంకా ఇలాంటి వ్యక్తులు ఉండడం ఈ విధంగా నోటీసులు జారీ చేస్తే వారిని మన సభ ముందుకు పిలిచి సభ ద్వారా వారిని పనిష్ చేయవలసిన అవసరం ఉంది.

Mr. Deputy Speaker:—No, Mr. Venkaiah Naidu, I told you that if you have any such things, kindly give a particular motion, or notice. Then definitely we will takeup and if there is any privilege issue, definitely we will take action and definitely we will consider. If there is any such thing against the House and if there is any contempt of the House or privilege to a member. Certainly we will take it up. But it is not like this. You are getting up and asking under 329 and going on for other things. .

శ్రీ గౌతు లచ్చన్న —చీఫ్ మినిస్టర్ గారు ఇచ్చిన సమాధానం వల్ల ఒక ప్రత్యేక పరిస్థితి ఏర్పడింది వారు ఎవరో మాకు తెలియదు అంటున్నారు కాబట్టి మనం ఏమి చేస్తాము అనే భావము వ్యక్తపరిచారు. కాని మన ఎసెంబ్లీ ఈ విషయమై చర్చించడానికి

పరిశీలించడానికి ఒక హౌసు కమిటీ వేసింది. ఆ హౌసు కమిటీ వేసింది అని తెలిసి కూడా మన భారత దేశంలో ఉన్న పౌరుడు, దీనిమీద పరిశీలించే హక్కు లేదు అని, వాళ్ళు వ్యక్తిగతంగా ఎవరో ఒక వ్యక్తికి ఇచ్చిన నోటీసు అయినా హౌసుకి చాలంబగా అది పరిణమిస్తుంది అని నా మనవి. అందుచేత ముఖ్యమంత్రి గారు నేను ఏమి చేస్తాను అందులో చేయగలిగేది ఏమీ లేదు అన్న అభిప్రాయం వ్యక్తపరచడం ధర్మంకాదేమో అని నా మనవి. ఇది ప్రివిలేజ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద కంటెప్టు ఆఫ్ హౌసును క్రింది పడ్డే అవకాశం ఉంది కాబట్టి దీనిని గురించి ప్రత్యేకమైన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను

శ్రీ ఎం. శంకర్ :—మన దగ్గర ఎస్.సి., ఎస్.టి. సెల్ ఒకటి ఉంది. దాని ఉద్దేశము ఏమిటంటే మన రాష్ట్రంలో ఉన్న ఏ హరిజనుడికో గిరిజనుడికో అన్యాయము జరిగితే ప్రభుత్వంగా అతనికి అన్నివిధాల సాయం ఇచ్చి అతనిని రక్షించాలి. ఆ ప్రొవిజన్ క్రింద అయన మీరు ఎక్కడ నుంచి నోటీసు ఇచ్చినా చర్య తీసుకోడానికి అవకాశం ఉంది. హౌసు యొక్క సభ్యుని హక్కును రక్షించవలసిన బాధ్యత సభానాయకుని మీద ఉన్నది అన్ టచ్ బిలిటీ పక్షం సెంట్రలు గవర్నమెంటు పక్షం. "It is applicable to all the States, irrespective of any part of our country." అటువంటప్పుడు ఈ చట్టాన్ని ఎవరు ధిక్కరించినా రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దగ్గర కూడా ఈ ఇష్యూ మీద ఏమన మైన చర్య తీసుకోడానికి అవకాశం ఉంది. ఇప్పుడు కూడా మన చీఫ్ మినిస్టరుగారు తీసుకోవలసి ఉంటుంది. ఎవరో ఇచ్చారు, ఏమీ చేయలేము అనడం భావ్యం కాదు కేటగారికల్ ఎస్యూరెన్సు ఇవ్వాలి

శ్రీ పి. వెంకటరావు:— అధ్యక్షా, ఈ విషయం వినగానే నాకు తోచింది. ఈ విషయాన్ని ఇక్కడ ఎక్కువగా చర్చించినందువల్ల దీని సెన్సిటివ్ డిఫీట్ అవుతుందేమో అని నా ఉద్దేశము, ఇందాకా కేసు ప్రపంచమూ మొత్తం ఎట్టెన్షిట్ కాలేదు. అసలు అది ఆయన సంతకమేనా ఏదైనా ఆధారాలున్నాయా ఉన్నాయా అనేది నిర్ధారణ చేసుకోవడం కూడా ఇక్కడి హౌసులో డిస్కస్ చేసే ప్రమాదం ఉంది, దీనివల్ల మన సోదర సభ్యుడికి తగిన న్యాయం జరగదేమో అని నా అనుమానం అందుకని దీనిని Let the action be taken through the Central Government or through the Maharashtra Government. First of all let us establish the fact of his signature. ఎందుకంటే ప్రివిలేజ్ వస్తుంది. హౌసు కమిటీ ద్వారా గాని, ప్రివిలేజ్ కమిటీ ద్వారా గాని మనకు అన్ని రైట్సు వస్తాయి దీని దృష్టిలో పెట్టుకొని ముందు ఆ లెటరుని కనఫర్మ్ చేసుకోవలసిన అవసరం ఉంది, ఇది మనం డిస్కస్ చేస్తే అంతటి వ్యక్తి తప్పించుకు పోయే మార్గం ఆలోచిస్తాడు

Mr Deputy Speaker:— I fully agree with what Sri P. Venkat Rao says.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— అది ఏమిటో నాకు తెలియదు. నేను కావలసివస్తే మహారాష్ట్ర గవర్నమెంటుకి పంపిస్తాను అని అన్నాను.

re: Wells dried up in Coastal belt 'Uddanam', Mandasa P. S., Srikakulam dist.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇది కరెక్టు అని మేము చెప్పడంలేదు, దీనిమీద మీరు ఏమి చర్య తీసుకోబోతున్నారు అని అడుగుతున్నాను.

డా. ఎం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, మీరు ఉచితం అనుకుంటే ఆ కాపీ నాకు పంపించమనండి. నేను వెంటనే రాష్ట్ర ప్రభుత్వ పరంగా మన చీఫ్ సెక్రటరీగారికి పంపించి దానిపైన విచారణచేసి వివరాలు తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తాను.

Mr. Deputy Speaker:- Now let us take Calling attention on motters of urgent public importance please .

Calling Attention to matters of Urgent Public Importance,

re: 1) Wells dried up in Coastal Belt 'Uddanam Mandasa Panchayat Samithi Srikakulam district.

(శ్రీ ఎం. భాగారెడ్డి:— మందసా సమితిలోని ఉద్దానం ప్రాంతంలోను సెక్కలి నియోజకవర్గంలోను మంచినీటి సౌకర్యం కల్పించే నిమిత్తం శ్రీకాకుళం జిల్లా కలెక్టరు ఒక ప్రపోజల్ నివేదిక తయారుచేశారు. దానికి 26 లక్షలు ఖర్చు అవుతుంది. దానివలన 58 గ్రామాలకు మంచినీటి సదుపాయము లభిస్తుంది. మందసా పంచాయతీ సమితి సెక్కలి నియోజక వర్గంలోని గ్రామాలు అన్నిటికి మంచి నీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది. మధ్య కాలిక ప్రణాళికలో పై పథకములోని 29 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. మిగతా 29 గ్రామాలకు తరువాత ప్రణాళికా కాలంలో అదనపు నిధులు లభ్యత పై ఆధారపడి మంచినీటి సౌకర్యాలు కల్పించే విషయం పరిశీలించబడుతుంది. మందసా సమితిలోని ఉద్దానం ప్రాంతంలో తిమ్మారావు, నీలగంగువాడ, గుడ్డిభద్ర, మక్కువంపల్లి, మందసలోని ఎర్రముఖం గ్రామంలో మంచినీటి బావులు త్రవ్వకం పూర్తి అయింది. ఈ బావులలో మంచినీరు పడింది. మరొక నాలుగు గ్రామాలలో అనగా, 1) జగన్నాధపురం, బొడ్డుపాడు శివారు అయిన సువర్ణపురం శివారు అయిన ఉగ్రాణిపేట, డొంకూరు గ్రామాలలో నుంచినీటిబావుల త్రవ్వకం కొన సాగుతున్నది. అది ఒక నెల రోజుల లోపల కాగలదు. 1978 మే నెలలో కమిటీ ఉద్దానం గ్రామాలకు నీళ్ళ ట్యాంకులద్వారా మంచి నీరు సరఫరా చేశారు. కాని సరి అయిన రవాణా సౌకర్యాలు లేని మూలంగా ఈ పథకం విఫలమయింది అందుచేత మంచి నీరు కొరకు ఆ ప్రజలు 2 నుంచి 4 కిలోమీటర్లు స్థానికంగా అక్కడక్కడ ఉన్న ఊట బావులు మంచి నీటి బావులకు వెళ్ళవలసి వస్తుంది. ఈ గ్రామాలకు రక్షిత నీటిసరఫరా పథకం ద్వారా మాత్రమే మంచినీటికొరత శాశ్వతంగా పరిష్కరింపబడుతుంది ఇప్పుడు నీరు 75 మీటర్ల లోతులో లభిస్తున్నది ఈ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరా లేదు లోతులోనుంచి నీరు పోదడం అన్నది చాల కష్టమైన పని. విద్యుచ్ఛక్తి లేని కారణంగా పంపు సెట్ ఏర్పాటు చేయడానికి వీలు కాదు ఈలోగానే సెక్కలి నియోజక వర్గంలో రక్షిత నీటిసరఫరా పథకం దర్యాప్తుకి ఆదేశాలు జారీచేయబడ్డాయి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— ఫోటోస్టేట్ కాపీ ఇస్తే మీరన్నవారికి వచ్చింది కూడా ప్రింటెడ్ వన్ ఆయన్ని ఎట్లాగో పంపించేస్తాను మీరు అదేం ఇస్తే పంపిస్తాను.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి:— అసలు తీగలో పీనియర్ తీసుకొని మహారాష్ట్ర అయ్యగారికి జవాబు చెప్పి పోయినట్లుంది.

Mr Deputy Speaker:— We have already discussed. Let us not reopen the issue

6-50 p. m.

డాక్టర్ యస్. చెన్నారెడ్డి:— ఉప్పుపు మీరు అక్కడ ఇచ్చేదానికన్నా అసలు ఎవరో కనుక్కుంటే గ్రామాలలో తాగునీటి సమస్య చెప్పుకుంటారు అంటున్నారు. అది వాళ్ళకి ఇచ్చేస్తున్నాను అని [illegible] లో చెప్పండి.

శ్రీ గొడ్డు అచ్చన్న:— అధ్యక్షా, నియోజకవర్గానికి తమరు గత 20,25 సంవత్సరాల నుంచి ప్రభుత్వ స్థాయిలో [illegible] ఎక్కడ చూసినా నీటి సరఫరా పథకం నుంచి మంచినీరు [illegible] ఎక్కడా లేదు. వేసవి [illegible] ప్రాంతాలైన ప్రథమ దశలోనే గ్రామాలలో ఉన్న [illegible] ఎండిపోయి మంచినీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనే [illegible] మంత్రి నివేదికలో స్పష్టపరిచి ఉన్నారు. అందుకని నేను మనవి చేసేది ఏమంటే మీరు సరఫరా అవడానికి రివాల్వింగ్ ఫండ్స్ లేవు కాబట్టి టాంకుల ద్వారా సరఫరా క్రిందటి సంవత్సరం [illegible] అన్న మాట మీ నివేదికలో చెప్పబడింది. ఆ ఆర్గ్యుమెంట్ ను రిపీట్ [illegible] మీరు కావాలి కావులు తవ్వి మీరు సరఫరా [illegible] మీకు ఇచ్చే తగినది మీరు [illegible] అని అనవద్దు అనడం వల్ల తగలబడుతుంటే బావి తవ్వుదామన్నట్లు, తర్వాత మీరు చెప్పి ఆర్డర్ చేస్తాము అంటే చలిగా ఉంటుంది ఆర్డర్ ఈ వసంతం యొక్క సారాంశం కూడా అదే. ఇప్పుడు నేను నోటీసులో చెప్పిన దాని కొక్కటి నుండే కారు శ్రీకాకుళం కోస్తాంధ్ర అటు ఇచ్చాపురంలో ఉన్న పొలాకు మండలం వరకు ఈ ప్రమాద పరిస్థితి ఉంది వెంటనే రిలీఫ్ మెజర్స్ తీసుకోవాలి అని చాలా వెంటనే మంచినీరు అందించే ఏ కార్యక్రమం ఈ రిపోర్టులో చేయలేదు. అందువల్ల ఈ రిపోర్టు ఏమీ సంతృప్తికరంగా లేదు. రివాల్వింగ్ ఫండ్స్ పదేపదే ఏర్పాటు చేయలంటే వార్షిక బడ్జెట్ లో నిధులు పెట్టడం మనకు కష్టం. [illegible] ప్రాంతం అంతా అనేకమంది ప్రజలు మంచినీరు లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వారికి మంచినీరు సరఫరా చేయడానికి వార్షిక బడ్జెట్ లో ఒక స్కీము తీసుకొని రహదార్లు ఏర్పాటు చేసి, టాంకుల ద్వారా మంచినీరు సరఫరా చేయడం ఎంతో అవసరం. రచిత నీటి సరఫరా పథకం [illegible] మనకు శాశ్వతమైన పరిష్కారం ఉంటుంది బావులు తవ్వినా ప్రజలు [illegible] ఉంటుంది, మళ్ళీ ఏడాదికి నీరు ఇంకిపోయి ఆ బావులు పూర్తిగా ఎండిపోవడం తప్ప ఒక్క నీటిబొట్టు కూడా ఉండని పరిస్థితి అక్కడ ఉంది.

అందువల్ల రక్షిత నీటి సరఫరా పథకం ద్వారానే నీరు సరఫరా చేయడం ఆవేరి శాశ్వత–పరిష్కారానికి చర్య తీసుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

(ఆ) వి. నారాయణస్వామి (శ్రీకాకుళం):— అధ్యక్షా, కలెక్టరు ఒక ప్లాను తయారు చేసి 26 లక్షల ఖర్చుతో ఈ మంచినీటి ఎద్దడి నివారించే దుకు, రవాణా సౌకర్యాలకు పంపించారని మంత్రి చెప్పారు. నాకు ఆ మాస్టరు ప్లాను ఈరోజే పోస్టులో వచ్చింది, కానిఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలు తప్పశ్రీకాకుళం నియోజకవర్గంలో ఉన్న పలాసా, శ్రీకాకుళం తీర ప్రాంతాలకు సంబంధించి గానీ ఉద్దానం సంగతి గానీ ఆ ప్లానులో లేదు పైగా ఆ ఎలిమినేట్ చేయబడ్డ ప్లాన్‌లో లేని ప్రాంతంలో 12 మైళ్ల పొడవు, 4 నుంచి 6 మైళ్ల వెడల్పుతో కూడిన తీరప్రాంతంలో ఉన్న 46 గ్రామాలు ఉన్నాయి. ఇందులో సుమారు 30 వేల జనాభా ఉన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న బలహీనవర్గాలు వెనకబడ్డ కులాలవారు చాలాకాలం నుంచి మంచినీటికి ఇబ్బందిపడుతున్నారు. తిన తిండిలేక, కట్టుకో డానికి బట్టలు లేక జీర్ణవస్త్రాలతో ఉన్నారు, రోజుకు ఒక్కసారైనా గంజి. గటకో తాగుదామన్నా తాగడానికి మంచినీరు లేచి పరిస్థితిలో వారు ఒక బిందె నీళ్లకు నాలుగు మైళ్ల రాతిగుట్ట లేచి వెళ్లవలసిన పరిస్థితి ఉన్నది. దారిలో ఎలుగుబంట్లు కాచివుండి అనేక ప్రమాదాలు జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చే ఉంది. ఈ నెల 11వ తేదీన ఈ తీర ప్రాంతంలో ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ, జనతా పార్టీ, వర్కర్లు ఇతర ప్రజలకు సంబంధించిన కార్యకర్తలు అందరు కలిసి ఒక మహాసభ ఏర్పాటు చేసి ఒక పెద్ద కమిటి ఒకటి ఏర్పాటు చేశారు. ఆ కమిటి ద్వారా ప్రభుత్వం నీద వత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. మాస్టరు ప్లాను తయారు చేసిన విధానం మాత్రం చాలా తప్పుల రిపోర్టుగా ఉన్నది. అవసరమైతే ప్రతి గ్రామానికి సంబంధించి ఏ ప్రాతిపదిక చేస్తే ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా ఈ కార్యక్రమం సక్రమంగా అమలు అవుతుంది డిటైల్డుగా రిపోర్టు ఇచ్చారు. ప్రతి సంవత్సరం కూడా మీరు డబ్బు ఖర్చు పెట్టలేదు అనడానికి వీలులేదు. 40 వేలు ఖర్చు పెట్టి చిన్నగడ అనే గ్రామంలో గత సంవత్సరం 126 అడుగుల లోతుగల బావి త్రవ్వారు. ఆ సంవత్సరం ఆ బావిలో నీరు లేదు. అనవసరంగా ఈ బావులు త్రవ్వి ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసేకంటే వేరే మార్గం ఆలోచించాలి. ప్రభుత్వం తీసుకున్న లెక్కలు తప్పు. ఇప్పుడు మంత్రిగారికి ఆ రిజల్యూషన్, అక్కడి కార్యకర్తలు సేకరించిన లెక్కలు అన్నీ ఇస్తున్నాను. వీటిని ప్రాతిపదికగా తీసుకుని అయినాసరే అక్కడ శాశ్వతంగా రక్షిత నీటి పథకం ద్వారా మంచినీటి సరఫరా చేయడం, విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం. రోడ్లు నిర్మాణం చేయడం చేపట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను ప్రత్యేకించి మంత్రిగారు ఆ తీరప్రాంతంలో ఒక్కసారైనా ఈ ఏప్రిల్ నెలాఖరు లోగా పర్యటన చేసి అక్కడి ప్రజల బాధలు తెలుసుకొని, వారికి సరైన హామీ ఇవ్వకపోతే అక్కడ వెంటనే ఉద్యమాలు ప్రారంభం కాబోతున్నాయని

మనవిచేస్తున్నాను. ఆ ప్రాంతంలోని ప్రజలు నవోదయం కోల్పోతున్నారు కావున మంత్రి ఆ ప్రాంతంలో వెంటనే నర్వటన చేసి ప్రజలకు వైన పోమీ ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ ఎమ్. భాగారెడ్డి :— మీరు రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో వరి ఉద్దానం ప్రాంతంలో నీటి కొరత ఉండడం ప్రభుత్వ దృష్టికి వచ్చిన విషయమే. ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా ఈ సమస్యను రెండు విధాలుగా తీర్చాలని యుంటుంది. మొదటి పెంటనే ప్రత్యామ్నాయ పద్ధతులు చేయడం, రెండవది శాశ్వతంగా రక్షిత నీటి పథకాల ద్వారా పి. డబ్ల్యు. ఎస్ ఎస్. స్కీము ద్వారా ఆ సమస్య నివారించడం. ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేయాలి. ఆస్ ఫ్ డెవలప్ మెంట్ గానీ రక్షిత నీటిపథకాలు గానీ చేయాలంటే ఎంప్రొవైన్సిస్ స్కీము అమలులో ఉంది. ఎందుకు పంచాయితీ సమితిలోనుంచి గ్రామాలలో నాలుగు వచ్చిన రిజర్వేషన్ పెట్టి ఆ గ్రామాలకు మాత్రం ఎలక్ట్రిసిటీ ఉంది. మిగిలిన గ్రామాలకు ఎలక్ట్రిసిటీ లేదు. కొన్ని స్థలాలలో బోర్లు వేసినా కూడా..

శ్రీ జి. లచ్చన్న :—మంత్రిగారు ఎస్సార్ మేపస్ ఎక్కడ చెబుతున్నాను. ఇప్పుడే లోస్ ఎమ్మోటో కూడా ఎడాప్షన్ను చేసింది కేంద్ర ప్రభుత్వం. 120 గ్రామాల్లో మందసా బ్లాకు పరిధిలో ఎలక్ట్రిసిటీ సప్లయి చేసే ఆర్ ఎస్ ఎస్ స్కీము మంజూరు అయింది. డబ్బు కూడా రిలీజ్ అయి వచ్చింది ఇప్పుడు మంజూరు వచ్చింది. కాంట్రాక్టు, డబ్బు కూడా వచ్చింది కాంట్రాక్టు ఇది అటు కలిపి ప్రభుత్వం ఆ స్కీము కొనసాగించవచ్చునని నా మనవి.

శ్రీ యం. భాగారెడ్డి:— చాలా సంతోషం. ఆ గ్రామాలకు వచ్చిందని నేను భావపడుతూ వుంటిని. ఇప్పుడు చాలా గ్రామాలకు కరంటు పోతోన్నది. ఎలక్ట్రిసిటి, రోడ్స్, వాటరు సప్లయి, యీ మూడింటికి సంబంధించి కాంప్రెహెన్సివ్ స్కీమ్ను వున్నవి. కలక్టరుగారు ప్రభుత్వానికి ఒక నివేదిక పంపించారు. ఆ నివేదిక ప్రకారము ఒక కోటి 81 లక్షల రూపాయల ఖర్చులో— 75 లక్షలు వాటరు సప్లయికి మిగతా ఎమ్మోటు రోడ్సు, ఎలక్ట్రిసిటీకి కావాలని పంపించారు. వెంటనే వారు చెప్పినట్లు చేయవలసింది వాటరు సప్లయి. మొత్తానికి ట్యాంకు ద్వారా, బావిగడానికి వాటరును పంపించాలి. లాస్ట్ యియరు ప్రయత్నం చేసి కొన్ని గ్రామాలకు పంపించడం జరిగింది. నేను చూడలేదు. మిత్రులు చెప్పినట్లు తొందరగా ప్రోగ్రాం వేసుకొని చూడాలనే వుద్దేశం వుంది. ట్యాంక్స్ పోగలిగే అన్ని గ్రామాలకు పంపించాలని ఆదేశాలు యిస్తాము. ట్యాంకు పోని గ్రామాలకు ఏ విధంగా పంపించాలని ఆలోచిస్తున్నాము. 80వ తేదీన ప్రశ్న వచ్చిన తరువాత నాలుగైదు రోజుల క్రితము నిర్ణయం చేశాను. అక్కడి నుండి ఎస్.ఇ ని రమ్మని చెప్పాను. 80 వ తేదీ యింజనీరింగు వారిని కూర్చోబెట్టి ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు పార్ట్ టర్మ్

(విద్యా శాఖా మంత్రి తరపున పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు):--1978-79 విద్యా సంవత్సరం నుండి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడాని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఆ పరీక్షలు వర్షకం ప్రకారం, ఒక్కొక్క రోజు ఒక పేపర్ను మాత్రమే వుంటుంది. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం జంతు శాస్త్రాలలో పరీక్షలను వేరు వేరు రోజులలో విడిగా నిర్వహించాలని కూడా నిర్ణయించడం జరిగింది. అందువల్ల విద్యార్థులు ఏ సబ్జక్టులోనైనా మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కావడానికి ఎట్టి ఇబ్బంది వుండదు.

(శ్రీ కె. బాపిరాజు : విద్యార్థులు అడిగిన ప్రకారం ఎడ్యుకేషన్ మినిస్టరు గారు నిర్ణయం తీసుకున్నందుకు [illegible] వారికి నేను విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏసీ సబ్ ఎగ్జామినేషన్ ఉంటే అడిగేవాళ్ళకి ఉత్సాహం ఉంటుంది. అదేవిధంగా మరొక నిర్ణయం తీసుకోవలసిందని ఎడ్యుకేషన్ మినిస్టరుగారిని కోరుతున్నాను. రిటర్డ్ అయిన టీచర్లు పెన్షన్ కోసం పోరాటం అప్లికేషన్లు పెట్టుకున్నారు. వారిలో చాలామంది చనిపోయారు. కాబట్టి రిటైర్ అయిన టీచర్లకు వెంటనే పెన్షను వచ్చే ఏర్పాటు చేయాలి. ఆ విధంగా చేస్తే వారికి న్యాయం చేసినవారవుతారు. లేకపోతే ఈ పెన్షను వారు చని

re : Non-payment of Money by the Gadde Rataiah and the Radhika Companies for the tobacco purchased in Kandukur and Nandigama.

పోయిన తరువాత వస్తున్నది. కాబట్టి దీనిమీద మంత్రిగారు ఒక స్టేట్‌మెంటు చేయాలని కోరుతున్నాను.

Sri N. Bhaskar Rao :— Sri, I will convey the feelings of the Hon'ble member.

re (14) Non-Payment of Money by godda Rattiah and Radhika Companies, for the tobocco purchased.

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ యడ్లపాటి వెంకటరావు — మెస్సర్సు రాధిక ఎంటర్ ప్రైజెస్ వారు 1977-79 సంవత్సరంలో రూ 18,85(00/-ల విలువగల పొగాకును కొనుగోలుచేశారు. ఈ సంస్థ డబ్బు చెల్లించలేదని ప్రకాశము కృష్ణా జిల్లాకు చెందిన దాదాపు 187 మంది పొగాకు రైతులనుంచి పొగాకు మండలికి ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులు అందిన మీదట మండలి, సదరు సంస్థ బ్యాంకుతో సంప్రదించిన మీదట, వారి సహకారంతో రూ. 1,82,905-05 ల మొత్తాన్ని నిలుపుచేసి, ప్రకాశం జిల్లాలోని 74 మంది ఉత్పత్తిదారులకు 50% చెల్లింపు క్రింద అకౌంటు పేయి చెక్కుల ద్వారా చెల్లింపుచేసింది మిగిలిన రైతులకు సంబంధించి, కొన్ని సందర్భాలలో 50% మరికొన్ని సందర్భాలలో 25% చెల్లింపులు చేసినటం జరిగింది పొగాకు మండలి కార్యాలయంలో జరిగిన సమావేశాన్ని బట్టి మెస్సర్స్ రాధిక ఎంటర్ ప్రైజెస్ వారు, మండలికి ఫిర్యాదులు చేసిన రైతులకు దాదాపు రూ. 5,25,000/- మొత్తాన్ని చెల్లించారు. సదరు సంస్థ ఇంకా రూ 12 80,000/-ల పైకాన్ని రైతులకు చెల్లించవలసి వుంది పొగాకు మండలి, 1979 సంవత్సరానికి సదరు సంస్థకు రిజిస్ట్రేషను మంజూరు చేయలేదు.

మెస్సర్స్ గద్దె రత్తయ్య అండ్ కంపెనీ చెల్లింపులు చేయలేదంటూ పొగాకు మండలికి ఫిర్యాదు లేవీ రాలేదు.

(శ్రీ బి రామారావు :—మంత్రిగారి సమాధానంలో 12 80,000 రూపాయలు రాధిక ఎంటర్ ప్రైజెస్ వారు రైతులకు బాకీ ఉన్నారని చెప్పారు. నేను మొన్ననే మనవి చేశాను. ఏద్దాక పాడిందే పాడరా పాపపళ్ళ దాసరా అని గోరసభ్యులు చెప్పినట్లు రాధిక అను పదములోని ధికి ఉన్న వత్తు తీసివేస్తే రాధిక అవుతుంది. అంటే అది ఒక రాదు అని మేము రైతాంగానికి చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఈ విధంగా ఇంకా చాలా కంపెనీలు ఉన్నాయి. నవభారత కంపెనీ, మద్ది లక్ష్మయ్య కంపెనీ, గద్దె రత్తయ్య కంపెనీ మొదలైన కంపెనీలు ఉన్నాయి. గద్దె రత్తయ కంపెనీ గురించి క్లియింటులు రాలేదని మంత్రిగారు అన్నారు. వాటిగురించి నా దగ్గర రశీదులు ఉన్నాయి. తరువాత మనవిచేస్తాను. కంపెనీలు చేసిన మోసాలు, తగాదాలతో ఈ బోర్డుకు కూడా సంబంధం ఉందని నేను ఆరోపణ చేస్తున్నాను వారే ఈ పొగాకు బోర్డులో

మెంబర్సుగా ఉన్నారు. వారు ఈ బోర్డులో మెంబర్సుగా ఉండి రైతాంగానికి న్యాయం చేకూర్చలేదు. సభాపతి గారి వీరు చాలా బాగుంది. కొన్న రెండు సంవత్సరాలకు కాని డబ్బు ఇవ్వలేదు. ప్రతిసారి వేలం పాటలు వేస్తున్నారు. మనిషి చచ్చిపోయాడని, దిండు ఇస్తే తీసుకొని వెళ్ళిపోయాడని చెప్పి చేస్తున్నారు. వారి ఆస్థులను జ్యూడిషల్ అటాచ్‌మెంట్ చేసి, వారికి లోన్సు ఇప్పించి రైతులకు ఇప్పించాలి. ఆర్.డి.ఓ. వారు మే నెలలో, ఎలక్షన్ కోడ్ లలో, మతిమెత్తని మనుషులు దొర్లినట్లు దొర్లుతూ ఉన్నారు కాని రైతుల పరిస్థితి అర్థం చేసుకోలేదు. 87 రోజులను చిన్న మాట అంటున్నది. ఈ 87 రోజులనుంచి నాలుగు మిల్లుల ముందే ప్రదర్శనం విచారణ జరిగింది. రమీజాబీ, ఎసాల, గోటుబాబు, మస్తాపురం ఈ మిల్లులలో మీద జరిగింది. అంత కన్నా ఏమీ నిరూపించలేదు. దీని వల్ల ప్రయోజనం లేదని అనిపిస్తున్నది. రైతుల డబ్బుతో ఆ కంపెనీలవారు ప్రభుత్వంలతో సంబంధాలతో నిలబడుతున్నారు. ఈ రైతులను డబ్బు చేసే పరిస్థితి చేయాలి. రెవిన్యూ రికవరీ యాక్టు ఒకటి ఉంది. కొంతమంది పెద్ద మనుషుల పేర్లతో ఆస్థులు లేకుండా బినామీ చేస్తున్నారు వారిని చట్ట ప్రకారం ఎలాగ వసూలు చేస్తారు. ఈ ఆర్డినెన్సు నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం అయిన తరువాత మీ పూర్తి కాపీలు మీకు ఇచ్చి వేస్తాము, చదివి తెలుసుకొని మాట్లాడాలని అన్నాము. ఈ రైతు తెచ్చుకొని ఏమి చేసుకుంటారు. కాబట్టి రెవిన్యూ రికవరీ యాక్టు లాంటి యాక్టు పెట్టి వసూలుచేసి రైతులకు ఇవ్వాలని మనవి చేస్తున్నాను అటువంటి వారు టుబాకో బోర్డులో మెంబర్సుగా ఉన్నారు నేను, డబ్బులు ఇవ్వనివారు బోర్డులో మెంబర్సుగా ఉన్నారు కనుక అటువంటి వారు అందులో మెంబర్సుగా ఉండడానికి తగరు. వారు రిజైన్ చేయాలని నేను అభిప్రాయపడుతున్నాను. కాబట్టి మంత్రిగారు రైతులకు డబ్బు ఇవ్వని కంపెనీల మీద గట్టి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

8-10 p. m

శ్రీ యడ్ల పాటి వెంకట్రావు: అధ్యక్షా ఈ వ్యాపారం మీకు కొత్తయినది కాదు 85% పెద్దపెద్ద వ్యాపారస్థులచేతులలో ఉంది 15% స్మాల్ గ్రేడర్సు చేతులలో ఉంది. అందుని మీమీ ఇష్టం వచ్చిన గ్రేడ్ ఇస్తున్నారు. వారి దయా దాక్షిణ్యాలతో ఇస్తున్నారు రైతులు మీకు అప్పుడప్పు కాని డబ్బు వ్యాపారస్థులు ఇచ్చినప్పుడే తీసుకొంటున్నారు. ఇంచుమించు, కొంచెము ఇస్తూ వస్తున్నారు. గత సంవత్సరం ఒకరు సిస్టం ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది ఆ సిస్టం ప్రకారం 50% అప్పుడే పేమెంటు చేయాలి, మిగిలిన 50% 10 రోజులలో పే చేయాలని ముందు పెట్టారు కాని అక్కడినుంచి 150 రోజులకు తీసుకొని వెళ్ళారు. అప్పుడు 14% ఇంట్రెస్టు ఇవ్వాలని ఇంట్రడ్యూస్ చేశారు. ఇప్పుడు గౌరవనీయులైన రామారావుగారు చెప్పినవి చాలావరకు యదార్థాలు రెవిన్యూ రికవరీ యాక్టులాగ రికవరీ చేయడం వీలుపడదు. టుబాకో బోర్డు ప్రయివేటు వారిది. ప్రయివేటు క్రెడిట్‌మీద మనకు పెద్ద కంట్రోలు లేదు

:: Demolition of houses of B.C. S. Warnakars in Nellore by Municipal Commissioner Nellore.

ుబాకో బోర్డు పర్ప్యూలోకి తీసుకొనివచ్చి ఈ రిజిస్ట్రేషను చేయకుండా వారి ఎద యాతను ఇనిషియేట్ చేసి సప కుండా రైతులకు ఇప్పించే ఏర్పాటు ిస్తాము. ఏ విధంగా వసూలు చేయడానికి వీలుంటుందో ఆలోచించి తగు లహాలు ఇమ్మని టుబాకో బోర్డుకు చెప్పడం మాత్రమే జరుగుతుంది

(శ్రీ బి. రామారావు:—రైతుని మోసము చేసేవారిమీద 420 క్రింద ిటింగు కేసు పెట్టి వారిమీద చర్యను తీసుకోవాలి. రైతులు మోసపోతున్నారు. రైతులు దగా పడుతున్నారు తిరగడానికి చార్జీలు లేక, కాళ్ళకు చెప్పులు లేక రైతులు నడిచి తిరుగుతున్నారు అందుచేత వారికి పైసలు ఇవ్వనటువంటి వారి కొగాను జప్తు సి గవర్నమెంటు తీసుకొని వారిమీద క్రిమినల్ కేసులు పెట్టమని చెప్పండి.

(శ్రీ వై. వెంకటరావు:—అటువంటి మోసము ఇంకముందు చేయకుండా ఉండడానికే రిజిస్ట్రేషను ఆపుచేశారు. వారి మీద చర్యను తీసుకోడానికి ప్రొసిక్యూషన్ లాంచి చేస్తారు. Nothing prevents them to prosecute the Traders also. గవర్నమెంటు లెవెలులో టొబాకో బోర్డు ప్రొసిక్యూట్ చేస్తారు.

(శ్రీ వెంకటరావు: టొబాకో బోర్డు కాంపొజిషన్ మొత్తం ఈ వ్యాపారస్థులతో ఉంది. మీరు సెంట్రల్ గవర్నమెంటుతో మాట్లాడితేనే - -

Sri M. Venkaiah Naidu :—Sir, Point of Order..We are discussing the issue to pay back the money which is due to ryots. The discussions must be confined to that issue only. Is this the time to discuss about other matter and issues ...

Mr. Deputy Speaker :—Please resure you seat. There is no ooint of order.

Sri Paladugu Venkatrao :—Sir, when you have given me permission, why should Mr. Venkaiah Naidu bother for himself.

ఆ కాంపోజిషన్ మార్చడానికి ఏమైనా రైతులకుఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చి చేసి మన స్టేటు గవర్నమెంటుకి కూడా డిఫెనిట్ గా ఉండేదానికి కాంపొజిషన్ మారిస్తే ఏదైనా చేయడానికి వీలుంటుంది.

(శ్రీ వై. వెంకటరావు:—రైతు నుంచి కొంతమందిని, కొంతమంది వ్యాపారస్థులనుంచి కొంతమందిని, ఎక్సపర్టైజు ఉన్నవారిని కొంత మందని రకరకాలుగా తీసుకుంటున్నారు. వారు చెప్పిన సలహాలు దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వానికి సలహా ఇస్తాము.

(Mr. Speaker in the Chair)

re:—(15) Demolition of Houses of Swarnakars (B.C.) in Nellore Town by the Municipal Commissioner and Special Officer, Nellore.

మునిసిపలు పరిపాలనశాఖ మంత్రి తరపున (శ్రీ ఎన్. భాస్కరరావు) :- నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన కార్యస్థానపు పాత అసుపత్రి ప్రక్కనగల

సి.ఎస్. సెంటర్లో, చుట్టుపక్కల దుకాణాలవారు పూలషెడ్లు నిర్మించడానికి ప్రయత్నించారు. మొదటి సర్వే, పెరుగు [illegible] జరిగాయి. కొన్ని నిబంధనలు కూడా అమల్లోకి వచ్చాయి. సర్వే రిపోర్టుల ప్రకారం ఆ స్థలం రోడ్డు పోరంబోకుగా ఉన్నది. అందుచేత అక్రమమైనవిగా కనుగొనబడ్డాయి. అందువల్ల 1965 అంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1920వ విభాగం ప్రకారం, ఈ ఆక్రమణలను [illegible] నెల్లూరు మునిసిపాలిటీ కమీషనరు ప్రత్యేక అధికారులచే [illegible] చేయబడ్డాయి. ఈ తరలింపు సమయంలో పాట్టిపాలెం మొత్తం సుమారు ప్రజలు గ్రామాలు పోయే పాదచారులకు ఇబ్బంది ఏర్పాటు చేసినట్లు [illegible] అయింది.

శ్రీ కె. సుబ్బారెడ్డి (నెల్లూరు): మంత్రివర్యులు ఉన్నది దీనికి సరిఅయిన సమాధానం ఇచ్చినట్లు లేదు. ఇది కేవలం అక్కడ నుంచి వచ్చిన అధికారులు ఇచ్చిన ఒక పచ్చిఅబద్ధము. ఇది మొత్తం మీద ఆఫీసుకి మూడు గజాల దూరములో ఉన్నది. ఆ ప్రాంతంలో రోడ్డుకి ఇరువైపులా అందరి నుంది వారి పాకలు వేసుకున్నారు. చాలా మంది వారిలోనుండి పర్మిషన్ తీసుకొనే వ్యాపారము ఉంటున్నారు. ఎవరికి ఇవ్వబడింది చెప్పండి. ఎవరికి ఇవ్వబడింది స్థలములో వారు ఉన్నారు; పర్మిషను తీసుకోకుండా వేరుకు ఉండవచ్చును, కాని వారు అక్కడ కాపురాలు ఉంటున్నారు. మీరు ఇప్పుడు అదంతా కూల్చి వేసే పర్వాల్లు చేస్తున్న ఈ గారుంలో అది సాధ్యమయ్యేది కాదు. అని రాత్రికి రాత్రి వేసినవి కావు. ఒక రోజులో వచ్చినవికావు. అది ఒక దురుద్దేశంతో, కక్షతో చేసిన పని తప్పితే ఏమీ కాదు. అని నేను వీరికి [illegible] ఇచ్చాను. ఇప్పుడు నెలా 5 రోజులు అరిస తరువాత ఇప్పుడు వచ్చింది. వారికి అల్టర్‌నేటు సైటు ఇవ్వాలి. [illegible] వెళ్ళినప్పుడు వారికి కలెక్టరుగారికి చెప్పుకుంటే దాని మీద ఏ చర్య తీసుకోకపోగా వారు ఎక్కడో ఒక స్థలములో సమారు 5 వందలు ఖర్చుపెట్టి వేసుకుంటే కనీసం వారికి నోటీసు కూడా ఇవ్వలేదు. ఒక వారము రోజులు నోటీలు ఇవ్వకూడదా? అట్లాకాకు డా వారంతా పనిపోయి ఉంటే ఒక దురుద్దేశముతో పీకి వేసి వారిని నిరాశ్రయులను చేశారు. వారికి కనీసం వేరే స్థలం చూపి చేసారు అయినా అక్కడ ఉండనిచ్చి వారికి ప్రస్తుతం ఉండేదానికి తావు చూపించేదానికి మంత్రి గారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ సిహెచ్. వెంకటశేషారెడ్డి (సర్వేపల్లి):—అధ్యక్షా, మొరార్జీదేశాయ్ గారి పుణ్యమా అంటూ గోల్డు నియంత్రణ చట్టము క్రింద వారు వృత్తిని పోగొట్టుకున్నారు. ఈ కమిషనరు పుణ్యమా అంటూ వారికి ఉన్న ఇల్లు కూడా తీసివేశారు. వారికి పునరావాసం కల్పించడానికి ఏమైనా ఆదేశాలు ఇస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు:—అధ్యక్షా, ఇళ్ళ స్థలాలు లేకపోతే కొన్ని ప్రాంతాలను కేటాయించడం అక్కడ ఇళ్ళ స్థలాలు ఇవ్వడం ప్రభుత్వం నిర్ణయం చేసి ఉంది. కాని ఖాటలకు అడ్డముగా బండ్లు వారికి అడ్డముగా ఉండి వాటిని

తీసివేస్తే దానికి ఆక్షేపణ ఉండడములో అర్థములేదు అయితే ఇద్దరు శాసన సభ్యులు అక్కడ సాధక బాధకాలు చెప్పారు. తప్పకుండా ఆ విషయాలు ఆ మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది. ఒక్క విషయం మాత్రం నాకు అర్థం అవుతూ ఉంది. స్థలాలు ఇవ్వడం ప్రభుత్వ కార్యక్రమం కనుక, ఆలాంటి లోపము ఏమీ జరగదు, అందరికీ ఇంకోచోట ఇళ్ళు ఇప్పించడానికి అవకాశాలు ఏర్పడతాయి. ఇది నేను వారికి మనవి చేస్తాను.

(శ్రీ కె.వి. సుబ్బారెడ్డి :—ఇది ఒక ముఖ్యమైన విషయం. వారిని బయట పడవేసి వీళ్ళల్లో వారు బయట వర కొంపలలో కాపురం చేస్తూ ఉంటే ఎట్లా? దీనిని నేను ముఖ్యమంత్రిగారికి స్వయంగా చెప్పాను. తప్పనిసరిగా నేను హామీ ఇస్తాను అన్నారు. అక్కడ బాటలకు అడ్డము లేదు. అందుచేత వారిని అల్టర్ నేటు స్టెటు చూపించిన వెంటనే వారికి ఒక వారము రోజులు టైము ఇచ్చి చేయాలి రోడ్డుకి నూరు గజాల దూరములో ఉన్నాయి. మీరు హామీ ఇచ్చి ఆ మంత్రిగారికి తెల్పండి. 8-20 p. m.

(శ్రీ ఎన్. భాస్కరరావు :—నోటీసు ఇచ్చి తీయాలి అనడంలో చాల అర్థము ఉంది కాని ఇక్కడ ఇంకా వ్యర్థంగా దీనిని గురించి డిస్కస్ చేయడం అవుతుంది కారణం ఏమిటంటే గుడిశలు ఇప్పటికే తీసివేసినారు. గ్రామంలో పోయే పాదచారులకు బాట ఏర్పాటు చేయడానికి అవసరమయిన గుడిశలు తీసివేయడం జరిగింది. వారికి నోటీసు ఇప్పి వారికి వేరే ప్రాంతాన్ని చూపించి ఏర్పాటు చేయమని ఆ మంత్రిగారికి చెబుతాను

(శ్రీ కె.వి. సుబ్బారెడ్డి —వారికి వేరే స్థలం చూపించేంతవరకు అక్కడ ఉండేదానికి మీరు ఆర్డరు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అక్కడ అన్నీ తీసివేశారు.

(శ్రీ ఎన్. భాస్కరరావు :—గౌరవ సభ్యులు ఇప్పుడు తీసివేశారు అనే చెబుతున్నారు. మరల అక్కడే వేయించడం పాదచారులకు అడ్డము.

(శ్రీ కె.వి.సుబ్బారెడ్డి :— అది బాటకు దూరముగా ఉంది. అక్కడ 200 గిరిజన ఫామిలీస్ కూడా ఉన్నాయి. పర్మిక్కన కల్లు అంగడి ఉంది. దారికి అడ్డము అంటే హత్యాస్పదం. ఈ రిపోర్టు కాకుండా దానిమీద మీరు ఏమైనా చర్య తీసుకుంటారా?

(శ్రీ ఎన్. భాస్కరరావు :—గౌరవ సభ్యులు ఇద్దరు తప్పకుండా అట్లా చెబుతున్న పుడు అది అలాగే బాటకు అడ్డము అది ఏమిటో ఎంక్వయిరీ చేయించి అలోచన చేసి ప్రభుత్వం తగురీతిగా చేస్తుంది. అక్కడ స్థానిక సభ్యులు చెబుతున్నారు కనుక తప్పకుండా ఎంక్వయిర్ చేయిస్తాము.

మిన్టర్ స్పీకర్ :—మీరు చెప్పేది అబద్ధం అనడం లేదు చాలా సీరియస్ మేటరే. 200 మంది ఇళ్లుతీసేయడం అనేది తప్పు. కానీ వారు చెప్పేది

పమంత్రి విచారించి నిజం ఏమీ ఇస్తుంది రేపు దా ంటే —They will be continued. అని చెబుతున్నారు.

re: (16) Frequent failure of Water Supply System in Guntur.

మునిసిపల్ పబ్లిక్ హెల్త్ శాఖ మంత్రి తరపున (శ్రీ ఎన్. భాస్కరరావు) :— గుంటూరు పట్టణానికి నీరు సరఫరా చేయడానికి ంటుంది ... ... ప్రస్తుతం డి 2/4 వ మైలురవ్ద 37 అంగుళాల పంపు మరియు ... ... ట్ ద్వ నీరు కారడంవల్ల, 1979 మార్చి 1వ తేదీ నుండి ... ... లేదు. అయితే, 1979 మార్చి 3వ తేదీన మూడు పంపులు ... ... యి కలుగ లేదు. నీరు కారుతున్న ప్రదేశాన్ని 1-3-79 నాడు ... ... సాయంకాలం 4 గంటలకు పంపింగును పూర్తిగా ... ... జామున పట్టణానికి మామూలుగానే నీటి సరఫరా జరుగుతుంది.

కొత్త పంపు సెట్లు హెవీ ఎలక్ట్రికల్స్ ఇండియా లిమిటెడ్ వారి 8 అంగుళాల పంపింగు మెయిను నీరు కారడంవల్ల పట్టడానికి 28-1-79 నుండి ... ... లేదు. 30-1-1979 ఉదయం 6 గంటలనుండి ... ... నీటి సరఫరా జరిగింది. ఈ ఫిబ్రవరిలో 1-1-1979 నుండి ... ... నీటి సరఫరాలో ఏవిధమైన అంతరాయాలు జరగలేదు.

శ్రీ ఎన్. ఈశ్వరరెడ్డి (గుంటూరు):— 10 ... ... ప్రాంతం పట్టాటు చేసి గుంటూరు మంచినీటి పథకం ... ది. ... కనెక్షన్లు ... ఉన్నాయి ప్రజలేమో వాటి మీద ఎక్కువగా ... నియంత్రిస్తున్నారు. ... పిల్ల పైపు అప్పుడప్పుడు ... ఇచ్చి ... చిన్నతనమైన పరిస్థితి ... ... ది. ... సంవత్సరం కూడా నారాయ్యగారు మున్సిపల్ కమిషనర్‌గా ... ... 15 రోజులు మంచి నీటికి కరువు ఏర్పడింది. 50 సంవత్సరాల క్రితం 50 ... ... ఆ స్కీము ఏర్పాటు చేశారు. ... ... గుంటూరు జనాభా 4 లక్షలు 8 లక్షల 50 వేల జనానికి ... ... లేవని చెబుతున్నాము. ... ... గానీ ప్రతివల్లగానీ, మిర్చివల్లగానీ కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి సేల్స్ టేక్సు రూపంలో, సెంట్రల్ ఎక్సైజ్ రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. కానీ ఆ పట్టణంలో మంచినీళ్ళ బోరకడం లేదు. ఆ పట్టణంలో అనేక మంది విదేశస్తులు, పారిశ్రామిక వేత్తలు తిరుగుతూ ఉంటారు. వాళ్ళకు ఈపరిస్థితి అర్థం అయ్యేవిధంగాఉంది అందువల్ల ప్రజలలో ఆందోళన చెరగడం భావ్యం కాదు. పట్టణానికి రు.6 కోట్ల 50 లక్షల స్కీము మంజూరు అయిందని 3 సంవత్సరాల క్రితమే అది ఇన్‌వెస్టిగేషన్‌లో ఉందని ప్రకటించారు ప్రకటనలు చేస్తున్నారు. కానీ ఆ స్కీము ఇన్‌వెస్టిగేషన్ దశలోని సంవత్సరాలు ఉండవలసిన అవసరం ఏమి ఉంది? దానిని వెంటనే ప్రారంభం చేస్తే గుంటూరు పట్టణానికి మంచినీటి సమస్య పరిష్కారం అవుతుంది. ఇది సమస్యగా పరిగణించి అవుతుంది. ఇదిఇవ్వాలి. ప్రకటన మీద దాని ప్రభుత్వం లేకపోతే పల్లెలలో ఆందోళన వస్తుంది; తివాచిత ఆలోచించి ప్రయోజనం ఉండవని మనవిచేస్తున్నాను.

re Collection of amounts by 'The Indira Gandhi Co-opt. Housing Society' Sivaramapalli Taluk, Hyderabad West. from its members.

శ్రీ ఎన్. భాస్కరరావు :—ఇదివరలో ఏమోగానీ ఈ సంవత్సరం మాత్రం రెండే రోజులు నీటికి అంతరాయం జరిగింది. పట్టణంలో 4 లక్షల జనాభా ఉన్నా, ఇవ్వరకు 0 వేలు జనాభా ఉన్నా నీటికి ఎప్పుడూ అంతరాయం జరగలేదు. ఇప్పుడు ఉన్న పైపుల ద్వారా నీటిసరఫరా సక్రమంగానే జరుగుతున్నది వాటిని ఇంకా పెద్దవి చేసుకోవడానికి గానీ మరింత అవకాశాలు ఎక్కువ ఏర్పాటు చేసుకోవడానికి నిధులు చూసి, బడ్జెటు చూసి, సక్రమంగా ఆలోచన చేసి ప్రభుత్వం తగుసాయం చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఈశ్వరరావు :—ఉదాహరణకు ఇందిరాగాంధినగర్‌లో 10 వేలమంది నివసిస్తున్నారు లక్ష్మీనగర్ కాలనీలో 10 వేల మంది, వెంగళరావు నగర్, మంగళదాసునగర్ అనేక ప్రాంతాలలో దగ్గిర దగ్గిర 30 స్లమ్ ఏరియాలు ఉన్నాయి. అక్కడ హరిజనులు, గిరిజనులు, కార్మికులు ఎక్కువ మంది నివసిస్తున్నారు. లక్షా 50 వేల ఇళ్లు నివసిస్తున్నారు ఆ పార్టీ తరఫున ఒక్క పైపు కూడా లేదని ఎత్తిచూపుతున్నాను. లక్షా 50 వేలకు బావులు లేవు. మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత 30, 40 బోరింగ్ పంపులు వేయించారు. అవి కూడా చాలడం లేదు. రు 5 కోట్ల 50 లక్షల స్కీము మాత్రం ఒ తారీకు ఇచ్చి ప్రారంభం చేసినట్లయితే బాగుంటుంది.

శ్రీ ఎన్. భాస్కరరావు,—ఆ స్కీము తప్పకుండా పరిశీలన చేయడం జరుగుతుంది వారు చెప్పిన ఆ కాలనీ విషయం లాంటి లోపం లేకుండా అక్కడ కూడా ఏర్పాటులకు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పరిశీలనచేస్తుంది.

re: (17)Collection of huge amounts by a bogus Society called 'The Indira Gandhi Coop, Housing Society Sivarampalli Taluk. Hyderabad West.

గృహనిర్మాణ శాఖమంత్రి (శ్రీ కె. రంగారావు) :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం క్రింద హైదరాబాదు పశ్చిమ తాలూకాలోని శివరామపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో ఇందిరాగాంధి సహకార గృహనిర్మాణ సంఘం 1987 జనవరిలో రిజిస్టరు అయింది. ఈ సంఘం 9383 సభ్యుల నుండి రూ. 10,95,619 లు సేకరించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి సాంబశివరావు గారు ఈ సంఘంలో సభ్యులు కారు. ఆయన భార్య శ్రీమతి విజయప్రద దేవి ఈ సంఘంలో సభ్యురాలు. ఈ సంఘం హైదరాబాదు పశ్చిమ తాలూకాలోని గగనపాడు లోను హైదరాబాదు తూర్పు తాలూకా, జాలపల్లి, చొదుప్పలలోను 207.05 ఎకరాల భూమిని రూ. 10,10,8౪5లకు కొనుగోలు చేసింది

సంఘం, గగనపాడు, జాలపల్లి వద్ద కొనుగోలు చేసిన మొత్తం 197 ఎకరాల 5 గుంటల భూమిలోను 113 ఎకరాల 6 గుంటల భూమిని 800 ఇండ్ల

ప్లాట్లుగా చేసింది. మిగిలిన భూమిని రోడ్లు, పార్కులు, బడులు, మరి నదితర సౌకర్యాలకు వదిలి ఉంచింది. ఈ విధంగా మొత్తం భూమిని చాలా వినియోగించుకొన్నారు. ఈ ప్లాట్లను మొత్తం 780 మంది సభ్యులకు కేటాయించగా, అందులో 700 మంది మొత్తం ప్లాట్ల ధరను చెల్లించారు. మిగిలినవారు పాక్షికంగా చెల్లించారు. కేటాయింపు పొందిన 700 మంది 1978 సంవత్సరానికి ముందే ప్లాట్లకు పూర్తి ధరను చెల్లించినప్పటికీ 80 మందికి మాత్రమే ప్లాట్లు రిజిస్టరు అయ్యాయి.

ఈ పేర్కొన్న మూడు గ్రామాల్లో కొనుగోలు చేసిన వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చడంలో సంఘం సఫలీకృతం కాలేదు. లేఅవుట్ల తయారీకి, ఆమోదానికి ముందుగా విధంగా మార్చడం అవసరమై ఉండింది. తత్ఫలితంగా ఈ సమస్య అవసరమైన చర్యలకు దారితీసింది. 1973, ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతాల్ పరిమితి పరిమితి) చట్టం అమలు వల్ల సుమారు 100 ఎకరాల భూమి కూడా కోల్పోవడానికి కారణమైంది.

బలహీన వర్గాల వారికి చెందిన సహకార వ్యవసాయ సాగు సంఘాలు మాత్రమే వ్యవసాయ భూమి గరిష్ట పరిమితి చట్టము అమలు నుండి మినహాయించబడతాయని కాగా చట్టం నుండి ఈ గృహ నిర్మాణ సంఘం మినహాయింపు కాదని భూసంస్కరణల ట్రిబ్యునల్ అభిప్రాయపడింది అంతేకాక, వ్యవసాయ భూమును వ్యవసాయేతర భూములుగా మార్చుకోవలెనని సంఘం జిల్లా కలెక్టరు నుండి అనుమతి పొందలేనికూడా అభిప్రాయపడింది అందుచేత సంఘం చేసిన వాదనను ట్రిబ్యునల్ అంగీకరించలేదు. కేటాయింపు పొందినవారికి ఇదివరకే రిజిస్టరు అయిన 54.40 ఎకరాలు పోగా, 1-1-1975 ప్రకటిత తేదీనాటికి, సంఘానికి ఇదనంగా 100 ఎకరాల భూమి వున్నదని ట్రిబ్యునల్ ప్రకటించింది. అందుమీదట సంఘం, భూసంస్కరణల అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీలు చేసింది.

అయినప్పటికీ ఆ అప్పీలు 8-7-1979 తేదీన కొట్టివేయబడింది. అందుమీదట సంఘం, అప్పిలేట్ ట్రిబ్యునల్ చేసిన నిర్ణయం పై హైకోర్టు వెళ్ళింది. అది ప్రస్తుతం పెండింగులో ఉంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై 14-12-1978న తాత్కాలిక స్టే మంజూరు చేసింది.

8-40 p. m. సంఘం సభ్యుల నుండి వసూలు చేసిన యాభైరెండు లక్షల రూపాయలు భూమి కొనుగోలు వగైరాల మీద ఖర్చు చేసింది. కాబట్టి, సంఘం ఇప్పుడు, ప్లాట్లు రిజిస్టరు కాని వారికి డబ్బు తిరిగి చెల్లించే పరిస్థితిలో లేదు.

(శ్రీ ఎం. జగన్నాధం (వర్ధన్నపేట):—ఈ కుంభకోణం విచారించడానికి ఎవరైనా ఆఫీసరును ఎప్పాయింట్ చేశారా? ఆ ఆఫీసరు ఏమన్నా రిపోర్టు సబ్‌మిట్ చేస్తే ప్రభుత్వం దాని మీద ఏమి చర్య తీసుకుంది ?

(శ్రీ కె. రంగారావు :—ఈ సంఘం రిజిస్ట్రార్డును స్వాధీనము చేసుకొని మరల ఈనెల 18వ తేదీన ఎన్నికలు జరుపుతూ ఉన్నారు. దీనికి సంబంధించినటువంటి వ్యవహారాలు అన్నీ కూడా డిపార్టుమెంటల్ ఆఫీసర్సు పరిశీలన చేస్తున్నారు.

(శ్రీ వి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—ఇంతకు ముందు ఆఫీసర్సు ఎంక్వయిరీ చేశారా ?

(శ్రీ కె. రంగారావు :—ఇంతకు పూర్వం ఈ సొసైటీ లావాదేవీలు విచారణ జరపడానికి అధికారిని నియమించడం జరిగింది. అధికారి దీనిపైన విచారణ కూడా జరుపుతూ ఉన్నారు.

(శ్రీ వి. జనార్దనరెడ్డి :—ఏమీ ఎంక్వయిరీ చేయలేదని మంత్రి వ్యాఖ్యలు చెప్పారు. ఎంక్వయిరీ ఆఫీసరు వారెంటు ఆఫ్ అరెస్ట్ ఆఫ్ విజ్ నెస్ ఎవరు అంటే T. Hayagreevachari, M.L.A.-"An arrest warrant has been served on him duly served with a summon; he failed to attened. You are further ordered to return this warrant." డిజిటల్ కోపరేటివ్ ఆఫీసరు, హైదరాబాదు-ఈయన పాపం : ఫుట్‌పడి 14, 15 పేజీల రిపోర్టు తయారు చేశారు. ఈ భూమి కొన్నారు వీరు, రూ 1,04,000. దానిని మరల వీరు రూ. 7,90,000 కు సొసైటీకి అమ్మినట్లు-సొసైటీ అధ్యక్షులు సొసైటీ మెంబర్లు ఎంత సేవ చేస్తున్నారు అంటే మంత్రిగారు-ఎందుకంటే వారి తోటి మంత్రులు ఉన్నారని బహుశా వారు ఏమీ ఎంక్వయిరీ జరగలేదని చెప్పారు. ఎంక్వయిరీ జరిగింది రూ. 1,04,000 కు కొని భూమిని రూ. 7,90,000 కు ఇవి అన్నీ అమ్మారు. ఫోటోస్టాట్ కాపీలు తమకు ఇస్తాను ఇవన్నీ డిపార్టుమెంటల్ ఎంక్వయిరీలో బైటకు వచ్చాయి. అయినా కాని ఇంకా సీల్డు చేస్తున్నారు అంటే-కోపరేషన్ మంత్రిగారు, హౌసింగు మంత్రిగారు-నేను మనవిచేసేది ఏమంటే పిరి శాఖల్లో డబ్బు చాలడంలేదు. మంత్రివర్యులు కో ఆపరేటివ్ సొసైటీలు పెట్టించుకొని, తమ ఆఫీసర్సును వేయించుకొని కోట్ల రూపాయలు

డబ్బును ఇలా చేస్తున్నారు అంటే నిర్గు చేటుగా ఉంది. ఇంకా ఎందరు మంత్రులు ఉన్నారో, వారు ఏ ఏ శాఖల మంత్రులైనా కూడా ఎంక్వయిరీ పెట్టించాలి. పెట్టండే ముఖ్యం కాదు. మంత్రుల సంఖ్య ఎక్కువైతే కొత్తవాళ్ళకి దొరుకుతుంది. ఈ వ్యవహారం చాలా సీరియస్‌గా ఉన్నది. All economic crimes should be dealt with severely నేను పేర్లు చదవ దలచుకోలేదు. అందులో ఎం. ఎల్. ఏ. లు ఉన్నారో, ఎంపీలు ఉన్నారో ఎవరెవరో తెలియదు. కాని మంత్రివర్యులు సరిగా సమాధానం చెప్పలేదు. ఈ రూ. 12 లక్షలు, రూ. 15 లక్షలు ధనం దుర్వినియోగం చేసి ప్లాట్లు అన్నారు. 600 ప్లాట్లు చేసి 50 రిజిస్టరు చేశారట. 900 ప్లాట్లు చేయడం అంటే, అగ్రికల్చర్ భూమి అనే చెప్పాలి. అగ్రికల్చర్ భూమిని ప్లాట్లుగా ఎలాగో చేయడం. డబ్బు దుర్వినియోగం-అవతల సాంబశివరావు గారి మిసెస్ దగ్గర కూడా డబ్బు తీసుకున్నారు అంటే వీరికి ఎంత ధైర్యం ఉండాలి. అందుకనే మిమ్మల్ని, మమ్మల్ని స్పీక్ చేయరు. మీకు నవినయముగా మనవి చేస్తున్నాను. మీకు మంచి కీర్తి వస్తుంది పేరు వస్తుంది. దీనిలో ఎవరినీ మిడ్డు చేయడానికి ప్రయత్నము చేయకుండా Let there be an open enquiry. ఈ 900 మంది సభ్యులను డూప్ చేసిన వారిని. You must book.

శ్రీ యం. ఓంకార్ :—ఇది పెద్ద కుంభకోణం. భూమిని రూ. 60 వేలకు జేరము చేసుకొన్నారు. రూ. 1.4 లక్షలకు ప్రాయించుకొన్నారు.

మిస్టరు స్పీకరు : —కుంభకోణము కాదు చిదంబరం.

శ్రీ ఎం. ఓంకార్ :—చిదంబరం. మరల సూపరియస్ నేమ్స్ పెట్టేసి దానిని రూ. 10 లక్షలు చేసుకొన్నారు. మధ్య దళారీలు ఎవరో ఆకాశ రామన్నలు, వారు పెద్దలు. సూర్యనారాయణగారిని ఎంక్వయిరీ ఆఫీసరుగా వేశారు. వారు ఎన్నిసార్లు కబురు పంపినా రాకపోతే అప్పుడు అభ్యంతరులుగా ఉన్న హయగ్రీవాచారి గారి-ఈ హయగ్రీవాచారి గారో ఏమో నాకు తెలియదు-మీద అరెస్టు వారంటు వేస్తే చాలా మీదట డివిజినల్ కోపరేటివ్ ఆఫీసరు స్టే ఇచ్చారు. నీవు అరెస్టు వారంటు అమలు జరపకూడదన్నారు. ఎందుకంటే ఆయన రికార్డు మొత్తం ప్రొడ్యూస్ చేస్తారు అన్నారు. కాని రికార్డు ప్రొడ్యూస్ చేయలేదు. ఫేక్ ఎక్స్‌పైర్

re: Collection of amounts by 'The Indira Gandhi Co-opt. Housing Society' Sivarampalli Talul, Hyderabad West, from its members.

అవుతూ ఉంటే మరల ఎక్స్‌టెండ్ చేస్తూ వచ్చారు. వీటన్నిటికీ ఫోటోస్టాట్ కాపీలు ఉన్నాయి. మోసము చెప్పడానికి వీలులేకుండా జరిగింది. అంతా హేమా హేమీలే. అంతా అయ్యవార్లే, కల్లు లొట్టి, రొయ్యల బుట్ట అన్నీ మాయమయ్యాయి ఇది చాలా తీవ్రమైన విషయము కొన్ని వేల మంది ప్రజలకు సంబంధించిన సమస్య. రాజధానీ నగరమైన హైదరాబాదు నడిబొడ్డులో జరిగిన మహా ఘోరం, చిదరంబం. పానకాలరాయుళ్ళు అందరూ కూర్చొని తైటకి వెళ్లకుండా మిర్రింగి కూర్చొన్నారు. దీని మీద తీవ్రమైన చర్య తీసుకోవాలంటే హౌసింగ్ కమిటిని వేసి ఎంక్వయిరీ చేయించండి. లేదంటారా, ఒక జుడిషియల్ ఆఫీసర్‌ని వేసి ఎంక్వయిరీ చేయించండి. కోపరేటివ్ డిపార్టుమెంట్ ఆఫీసర్స్ చేయలేరని తేలిపోయింది. మంత్రులు తమకు ఉన్న వలుకుబడిని ఉపయోగించి వారి నోళ్ళు మూయించారు. వారి ఆత్మవిశ్వాసానికి భిన్నంగా, వారి చైతన్యానికి భిన్నంగా వారి చేతులు వారు కట్టుకొన్నారు. నిజాయితీ పరులను ట్రాన్స్‌ఫర్ చేసి, హెరాస్ చేశారు. కొంత మందిని ఏడిపించుకు తిన్నారు. గుండాలతో కొట్టించడానికి తయారయినారు. హత్యలు చేయించడానికి కూడా తయారు అయ్యారు. ఇది చాలా తీవ్రమైన విషయం. దీని మీద మంత్రివర్యులు ఏ రకమైన చర్యలు తీసుకుంటారు. నా దగ్గర మొత్తము ఫోటోస్టాట్ కాపీలు ఉన్నాయి. ఎంక్వయిరీ రిపోర్టు, అరెస్టు వారెంటు, తరువాత స్టేట్ అర్డర్సు, భూములు కొనినవారి యొక్క పేర్లతో సహా ఉన్నాయి. హైదరబాదు నగరమే కాకుండా ఆంధ్ర దేశం అంత వెతికినా ఈ పేర్లు ఉన్న వారు ఒక్కరు కూడా దొరకలేదు.

(శ్రీ) వి.మల్చింగరరావు :—కోపరేటివ్ డిపార్టుమెంటు ఆడిట్ రిపోర్టు పరిశీలించగా అవకతవకలు జరిగాయని వారు పాయింటవుట్ చేశారు. ఆ రిపోర్టు టేబిల్ మీద పెడితే నిజానిజాలు తెలుస్తాయి. ఈ బోగస్ ప్లాట్సు కొన్నవి అని ఆ రిపోర్టులో చెప్పారు. అది చూస్తే మంత్రిగారికి తెలుస్తుంది. అదీకాక డెవలప్ చేయకుండా లాండ్ ప్లాట్సు చేసినవి కూడా లేవు. లాండ్ డెవలప్ చేయలేదు. స్క్వేర్ యార్డ్ రేటుకు ఎట్లా వచ్చారని వారు పాయింట్ అవుట్ చేశారు. ఆ ఆడిట్ రిపోర్టును టేబిల్ మీద పెట్టించాలని కోరుతున్నాను.

(శ్రీ) కె.రంగారావు :—అధ్యక్షా, సొసైటీ రిజిస్టరు అయిన తరువాత దాని కాలపరిమితి ముగిసిన తరువాత మరల ఎక్స్‌టెన్షన్ కోరడం జరిగింది. కోరిన తరువాత ఎక్స్‌టెన్షన్ మరల ఒక సంవత్సరం పొడిగించారు. ఆ తరువాత కాలపరిమితి ముగిసిన తరువాత సొసైటీ రికార్డ్సు హెండోవర్ చేసుకోడానికి వెర్సన్ ఇన్‌చార్జిని నియమించడం జరిగింది. వెర్సన్ యిన్‌చార్జికి కూడా రికార్డు వారు అప్పగించలేదు. ఆ విధముగా నాలుగు సంవత్సరములు జరిగిపోయిన తరువాత మేనేజింగు కమిటీ అధ్యక్షులకు, మేనేజింగు కమిటి మొత్తానికి ఈ

రికార్డు ప్రకారం వారే లోపల మీరు మాకు సంబంధం లేదు అని చెప్పి ప్రభుత్వ కొన్నామొమ్మలకు సంబంధించి ఇవ్వడానికి వీలులేదని ఖరాఖండీగా చెప్పడం జరిగింది. ఈ లోపుగా ఆర్డర్ ఎక్కడ ఉంటుందో ఆర్డర్ ఇచ్చిన ఆఫీసరు ఎవరు అని వెతికితే ఆ ఆఫీసరు ఎవరో కాదు, ఆనాడు ఆ భూమిని ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అని నిర్ణయించిన ఆఫీసరు. ఆయన ఇచ్చిన ఆర్డరు ప్రకారం ఆ భూమిని ఎవరికి ఇవ్వాలో వారికి ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఆ భూమి మీద ఎవరికీ ఎటువంటి హక్కు లేదు. దీనిలో కుంభకోణం ఏమి జరిగిందో నాకు తెలియదు. ఆ భూమి అమ్మిన వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం లేదు. ఆ సొమ్ము ఎవరి దగ్గర పెట్టుకున్నారో నాకు తెలియదు. ఈ భూమికి సంబంధించి 10.95 లో 18 మంది చేతనే సంతకాలు పెట్టించి, తరువాత ఆ 10, 15 మంది లిస్టు చేర్చి ఎవరి పేరు మీద ఎంత భూమి ఇవ్వడం జరిగింది. ఆ తరువాత దీనికి సంబంధించిన ఫైలు ఎక్కడ ఉన్నదో నాకు తెలియదు. ఇవాళ ఉదయం 11 గంటలకు ఫోన్ చేసి మీ ఫైలు అన్నిటి కంటే ముందు ఉన్నది, మీరు వచ్చి తీసుకోవచ్చు అని చెప్పడం వల్ల నేను అధికారులకు లెక్కలు ఇవ్వడానికి ఈ రోజు ఉన్నాను. ఇంతకు ముందు ఇవ్వనటువంటి ఫైలు ఇవాళ ఎలా ఇవ్వడం జరిగిందని నేను చెప్పలేదు కాని ఈ విషయం మీద ప్రభుత్వం జరిపే విచారణకు మీరు నాకు సహకరించాలని కోరుతున్నాను. ఈ విషయం మీద ఎవరు ఎంత గంభీరంగా ప్రయత్నం చేసినా ఎవరు ఎంత చెప్పినా ఈ ఫైలు ద్వారా తేలుతుందని నేను అనుకుంటున్నాను. మాకు అందిన సమాచారం ప్రకారం, ఈ సొసైటీ రిజిస్టర్ చేయించుకొని మరల ఈ సొసైటీ పేరును మార్చి ఈ భూమిని ఇతరులకు ఇవ్వడానికి ప్రయత్నం చేయించాలనే ఉద్దేశంతోనే సొసైటీ ఎలక్షన్ జరిపించడానికి ఈనాడు ఎలక్షన్ జరిపించడానికి ఆఫీసరును కూడా నిర్ణయించడం జరిగిందని నేను పెద్దలకు మనవిచేస్తున్నాను. అదే విధంగా సొసైటీ సభ్యులయొక్క లిస్టుగాని, సొసైటీ భూమి అమ్మిన వారి పేర్లు గాని కావాలంటే గౌరవ శాసన సభ్యులందరికీ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తున్నాను.

8.50 p.m.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—ఆఫీసర్స్ ప్లయిడ్ చేసిన అన్ఫుల్ మేపన్ బట్టి....

మిస్టర్ స్పీకర్:— ఆఫీసర్స్ పంపించిన రికార్డు ప్రకారం మిస్ ఎప్రోప్రియేషన్ లేదు అంటున్నారు.

శ్రీ వి. మచ్చేందర్‌రావు:—కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ చెప్పిన ప్రకారం బుక్స్ ఆఫ్ ఎకౌంట్స్ లేవు.

శ్రీ సి. జంగారెడ్డి:—ఫండమెంటల్‌గా ఆలోచించాలి. ఆ భూమి రిజిస్టర్ చేసుకొన్నది 19 ఎకరాల భూమి. అది 19 వేల రూపాయలకు కొన్నారు. మూడు నెలలలో రూ. 7 లక్షలు అయిపోయింది, ఈ మధ్య గాప్ మూడు నెలలు. ముందు ప్లాన్ ప్రకారం లేవుమిడా రిజిస్టర్ చేయించి సొసైటీ సభ్యులను

మోసపుచ్చి డబ్బు కాజేసే ఉద్దేశ్యంతో అది రిజిష్టర్ అయి ది సొసైటీకి రిజిష్టర్ అయ్యేసరికి రూ. 7,8 లక్షలు కాజేశారు కాబట్టి సీరియర్‌గా వున్నది. దానికి హౌస్ కమిటీ వేయడం ఉచితం అని భావిస్తున్నాను.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—గౌరవనీయ మంత్రిగారు చెప్పినట్లుగా ఎలక్షన్ జరిపించండి. క్రొత్త కొడిని ఎన్నిక కానీయండి. ఇప్పుడు వాదనతో తేలేది కాదు. వారు రికార్డ్ యిస్తామంటే-వారు యివ్వబోయే రికార్డ్ అంతా నా దగ్గర వున్నది ఇంకా కొంతమంది అదనంగా కూడ వున్నది. దీనిని బైటకు తీసే ఎట్లా సాధ్యం ? ఒక మార్గం కనుక్కోండి. నేను ఒక సూచన చేశాను. హౌస్ కమిటీ వేయండి. ఒక జుడిషియల్ ఆఫీసర్‌ను పెట్టండి. లేకపోతే కలెక్టరు రాంక్‌కు తగ్గనటువంటి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను యిన్‌ప్లుయన్స్ లేనటువంటి వారిని పెట్టండి. మీరు విచారణ జరిపించండి.

Mr. Speaker :—Let the elections be over.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—దానికి దీనికి సంబంధం లేదు. వలంటరిగా వారు రికార్డ్ యిచ్చారు. అది తప్పు దీనికి క్రైమ్ ఎక్స్‌టెండ్ చేశారు. అరెస్ట్ వారెంట్ కోసం స్టే ఆర్డర్ యిచ్చారు. స్టే ఆర్డరు వచ్చినది. క్రైమ్ చాల తక్కువ వున్నది. కనుక వాదిస్తే తేలేవి కావు. ఐ.ఎ ఎస్. రాంక్‌కు తగ్గనటువంటి యిండిపెండెంట్ ఆఫీసర్‌ను పంపించి ఎంక్వయిరి చేయించండి.

Sri S. Jaipal Reddy :—The elections will also be manipulated. కోఆపరేటివ్ సంఘంలో ఎవరి దగ్గర మినిట్స్ బుక్ ఉంటే వారే ఎలక్టెడ్.

Mr. Speaker:—He said he will send the Senior Officer. He said there is no necessity to appoint the House Committee.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—హౌస్ కమిటీ కాదు. రెవెన్యూ కమిషనర్ వి. ఆర్. పాయ్ గారు He is the senior officer. He is the employee of the Government. Let him enquire into the matter and let the report be placed on the Table of the House.

(శ్రీ కె. రంగారావు :—ఎలక్షన్స్ జరుపుతున్నాము. ఎలక్షన్స్ జరిపిన తరువాత అధికారంలోకి వచ్చినవారు దాని మీద చర్య తీసుకోడానికి అవకాశం వున్నది. అంతే కాకుండా డిపార్టుమెంట్ ద్వారా కూడ ఎంక్వయిరీ జరపడానికి ప్రభుత్వం నిర్ణయం చేసినది. అందుచేత మీరు నేను కోరేవారు కాకుండా అందరికి న్యాయంగా ఉండే మంచి ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరీ చేయించాలనే అభిప్రాయం ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నేను రికార్డ్ ద్వారా చెప్పాల్సిందే తప్ప నేను ఆఫీస్ బేరర్‌ను కాను. అందులో సభ్యుడను కాను. మంత్రిగా నాకు ఉన్న సమాచారం ప్రకారం అధికారులు తయారు చేసిన రికార్డు ప్రకారం గౌరవ సభ్యులకు కావలసిన సమాచారాన్ని నా దగ్గర

re: Collection of amounts by 'The Indira Gandhi Co-op. Housing Society' Svarampeth Taluk, Hyderabad West, from its members.

ఉన్నంతవరకు యివ్వడం జరుగుతుంది. [illegible] తవకలు చేసిన వారిని శిక్షించాలనే పద్ధేశ్యంతో [illegible] ఎండు [illegible] మిస్టర్ గా ఉన్నటువంటి [illegible] ఆధికారి అనిమాది [illegible] చర్యలు తీసుకొని [illegible] వున్నది. [illegible] వుంటుందనే విశ్వసిస్తున్నాను.

Sri S. Jaipal Reddy: He may ask some joint Registrar to conduct the enquiry. We want a senior I.A.S. Officer to look into the matter. When the Members levelled certain serious allegations against the Hon'ble Minister, generally there should be Judicial enquiry. If you appoint an officer to enquire into the matter..... దాని వల్ల ప్రయోజనం ఏమిటి? So, we want a senior officer to look into the matter.

(శ్రీ ఎమ్. [illegible] య్య [illegible]: [illegible] ఉన్న వారు యింకా ముందు [illegible] వర్కింగ్ మంత్రిగా ఉన్నవారు మాకు దానితో సంబంధం కలిగి ఉన్నాగు. మంత్రిగారు [illegible] ఉన్నప్పుడు ఆఫీసర్ ఏమి [illegible] చేస్తారు? చాలా యింపాజింట్ మాటర్.

మిస్టర్ స్పీకర్ :—ఏది యింపార్టంట్ మాటర్ కాదు

(శ్రీ ఎమ్. జగన్నాథం :—ప్రభుత్వ భూమి కొన్నట్లు రిజిస్టర్ సృష్టించి మరల అమ్మాడు అక్కడ ప్లాట్స్ కాగితాల మీద వేసారు భూమి కొడితే పోతే తలలు పగలగొడుతాము అంటున్నారు అసలు ఆ భూమి వాస్తవంగా ఎవరిది? ఎవరు కొన్నారు? అది తేలాలి. విచారణ జరగాలి. యాక్షన్ తీసుకోలేదు. 900 మంది సభ్యులు ఉన్నారు.

Sri S. Jaipal Reddy:—The problem cannot be solved because the Minister does not know and does not want to know.....

Mr. Speaker:—Do not go so far. Be in your parliamentary limits.

Sri S. Jaipal Reddy: —I am not insinuating.....

The Minister says that he can only speak through the records which are just before him. That means he is not having sufficient knowledge over the issue.

Mr. Speaker:—You are speaking basing on some information available with you and the Minister is speaking on the basis of the records available with him.

re: Collection of amounts by 'The Indira Gandhi Co-op. Housing Society, Sivarampalli Taluk, Hyderabad West, from its members.

Sri S. Jaipal Reddy;—I appreciate the point, Sir In the light of the inadequate information available with the Minister, why not he agree for an enquiry by a Senior IAS Officer?

Mr. Speaker:—Let the elections be over and let the new President take the charge. If there is anything as you said, he will place the report and records.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—రెండింటిని వేరువేరుగా చెప్పండి. ఎలక్షన్‌కు దీనికి ముడిపెట్టకూడదు. విచారణ కోసం ఏమి చర్యలు తీసుకున్నారు ?

మిస్టర్ స్పీకర్ :—వీరు చెప్పినవడం, ఆయన ఆ ఎంక్వయిరీకి సిద్ధపడక పోవడం, ప్రొద్దస్తమానం చెప్పినా ఏమీలేదు.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—క్రొత్తగా ఎన్నికైన ప్రెసిడెంట్‌గారు గతం గతః మాకు ఏమీ విచారణ వద్దు అంటారు. నన్ను ఊరుకోమంటారా ? నేను నోరు మూసుకొని ఊరుకోదలచుకోలేదు. I have got right to raise. ఇప్పుడే కాదు ఎప్పటికైనా నాకు వున్నది.

మిస్టర్ స్పీకర్ :— 29th ఎప్పుడో పెడుతున్నారట. 9-00 p.m. మీరు ఒక ఆసెస్ట్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయించండి. దీనిని వాపస్ చెయ్యడానికి ప్రయత్నించకండి.

(శ్రీ) బి. రామారావు :—ఇందులో ఏదో చిదంబర రహస్యం వున్నట్లు అనిపిస్తున్నది—మీరు చెప్పినది, వారు చెప్పినది విన్న తరువాత. కాబట్టి యీ చిదంబర రహస్యానికి 'ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ' అని పేరు పెట్టకుండా-ఆ పేరు తీసివేస్తే బాగుంటుంది. తరువాత, ఎలక్షను అంటున్నారు. మిస్ ఎప్రాప్రియేషనుకు, ఎలక్షనుకు ఏమిటి సంబంధం ? ఆరెండూ కలిపితే ఎట్లా ?

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి :—ఇందిరాగాంధీ సొసైటీ అని ఆ పేరు వుండడమే దీనికి చాలా సక్రమంగా ఉంది.

(శ్రీ) కె. రంగారావు :—అధ్యక్షా, ఈ సొసైటీలో కుంభకోణంగాని, చిదంబర రహస్యంగాని ఏమీ వున్నట్లు యీ రికార్డులో ఏమీ లేదు.

(ప్రతిపక్షంనుండి పెక్కుమంది లేచి మాట్లాడసాగారు).

Mr. Speaker :—I do not allow anybody to speak without my permission. Let the Minister complete the reply.

(శ్రీ) కె. రంగారావు :—గౌరవ సభ్యులు కూడా ఏవో కొన్ని కాగితాలను ఆధారం చేసుకుని మాట్లాడడంతప్ప, వారు కూడా స్పాట్‌లోకి వెళ్లి, భూములు కొని, అమ్మి దానినిబట్టి యిక్కడ చెప్పడం లేదుగదా. రికార్డులో వున్నదానిని బట్టి నేను చెబుతున్నాను కుంభకోణం, చిదంబర రహస్యం ఇందులో ఏమీ లేదు.

మీకు కావాలంటే ఆర్. ఎ. నంబర్లు, పేర్లు కూడా యివ్వగలను. ఆ సొసైటీ వారు కొన్నారు, డబ్బు చెల్లించారు. ఆ తరువాత ప్లాట్లు పంపకం జరిగింది. రేట్లలో ఎక్కువ, తక్కువ వున్నది అంటే అది ఎవరు నిర్ణయించాలి ? అది వారు నిర్ణయించేది కాదు. ఇవాళ ఒకచోట ఎకరం పదివేలు వున్నది, రేపు లక్ష రూపాయలు కావచ్చు కాలమాన పరిస్థితులనుబట్టి. మొదట తక్కువ రేటు వున్నప్పటికి,అ ప్పుడు సొసైటీ రిజిస్టరుఅయింది కాబట్టి, 900 మంది సభ్యులు డబ్బు కట్టుకోవాలని చెప్పారు కాబట్టి ఆ భూమికి విలువ వుంటుంది. ఆ 900 మంది సభ్యులు మేము ఎంత భారం అయినాసరే కొంటామని అనవచ్చు.

(ఇంటరప్షన్)

జుడీసియల్ ఎంక్వయిరీ, సూపర్ కమిటీ వేయవలసిన అవసరం లేదు, మేము డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేస్తామని మనవిచేస్తాము.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—ఇప్పుడు మంత్రిగారు-నా రికార్డు అన్నారు. you never agreed to appoint a House Committee. How can we agree for a Departmental enquiry, with one of your officers. You are hiding something.

మిస్టర్ స్పీకర్ :- అప్పుడే చెము ది. గురు. అయిపోయింది.

శ్రీ ఎం. వెంకట్యనాయుడు :—ప్లైము ఎక్కువ అయిపోయిందని వారు చెప్పినదంతా ఒప్పుకోమంటారా ?

శ్రీ పి. జనార్దన రెడ్డి : 900 ప్లాట్లు వేశారు. అంటే, అక్కడ వ్యవసాయ భూమి లేనే లేదు అర్థం కదా.. ..

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—ఒక, సిటింగ్ మినిస్టర్‌పై అరెస్టు వారెంట్ వున్నది అని అంటే-రికార్డు లేదంటే ఎట్లా ?

శ్రీ కె. రంగారావు :—సిటింగ్ మినిస్టరుపై లేవ్వలేదు. మూనేజిమెంటు అందరికి ఇవ్వడం జరిగింది. ఈ రికార్డును హాండోవర్ చేయడం జరిగి ది

Mr. Speaker :—I will pass on to the next item.

Sri M. Omkar:—We have given a categorical information about Mr. T. Hyagrivachari that one arrest warrant has been issued againt him and subsequently it was stayed. But the hon. Minister says that the arrest warrent has issued not only against Mr. Hyagrivachari but on the entire Managaging Committee.

Sri S. Jaipal Reddy:—What I say is it, was not issued against the Committee, but it was issued against the Committee Members.

శ్రీ కె. రంగారావు :—అరెస్టు వారెంట్. ఆ నోటీసు మొత్తం మేనేజి మెంటు-మేనేజింగ్ కమిటీ మొత్తానికి ఇచ్చారు.

re : Collection of amounts by 'The Indira Gandhi Co-op. Housing Society' Sivarampalli Taluk, Hyderabad West, from its members.

Sri M. Venkaiah Naidu :—You please go through the records.

Sri K. Ranga Rao :—The record is here. They have produced the records also.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పేది మీరు అర్థం చేసుకోవడంలేదు. What the Minister says is that each and every Member of the committee was given the arrest warrant.....

శ్రీ ఎం. ఓంకార్ :—అరెస్టు వారెంటు విడివిడిగా వ్యక్తులకు ఇస్యూ చేశారు. అందులో, హయగ్రీవాచారిగారికి కూడా ఇస్యూ చేశారు. అది వారు ఒప్పుకుంటే అందులో వివాదమేమీలేదు. రెండవది—విచారణ జరపడానికి ఏమిటి ఏర్పాటు చేస్తున్నారు? అది తేల్చేయండి. మీ ద్వారా మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. ఇందులో ప్రెస్టేజ్‌కు పోకుండా, మమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని మీకు నమ్మకం వున్న ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్‌ను వేయండి.

శ్రీ కె. రంగారావు :—నేను మనవిచేశాను. అరెస్టువారెంట్ ఇచ్చారు గాని, అది రిసీవ్ చేసుకోకముందే వారు రికార్డు హాండోవర్ చేశారు. నేను ఇందాక చెప్పాను....

Mr. Speaker :—They want an enquiry to be made in the matter.

శ్రీ కె. రంగారావు :—డిపార్టుమెంటల్ ఇంక్వైరీ జరపడానికి ప్రభుత్వం నిర్ణయం చేసినది? 9-10 p.m

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—డిపార్టుమెంటు అంటే ఎవరు? Even a Section Officer is also an officer.

శ్రీ ఎం. ఓంకార్ :—రిజిష్ట్రారు కుమారస్వామిరెడ్డిగారున్నారు కదా. వారిచేత జరిపిస్తారా?

Sri S. Jaipal Reddy :—Let the Registrar Mr. Kumaraswamy Reddy enquire into the matter. We have no objection.

శ్రీ కె. రంగారావు :—కోఆపరేటివ్ డిపార్టుమెంటు ద్వారానే-కుమారస్వామి రెడ్డిగారు డిపార్టుమెంట్ హెడ్. వారు స్వయంగా జరుపుతారో, వేరే కాన్ఫిడెన్స్ ఉన్నవారిచేత జరిపిస్తారో?

(అనేకమంది ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో లేచి ఒకేసారి మాట్లాడసాగిరి)

శ్రీ వి. జనార్దనరెడ్డి :—ఒక మంత్రి ఇన్ వాల్వ్ అయినట్లు తమకు తెలుసు. ఎవరో లోయస్టు ఆఫీసరు చేత క్లర్క్ చేత, చేయించి వారిమీద డిపెండ్ కావాలంటే మేము ఒప్పుకోము.

మిస్టర్ స్పీకర్ :—మనకోసం రూల్సు మారవు, జనార్ధనరెడ్డిగారూ.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—సీనియర్ ఆఫీసరు చేత ఇంక్వైరీ చేయించండి.

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—రిజిస్ట్రారుచేత చేయించడానికి స్టాట్యూటరీ ఇబ్బందులు ఉండవచ్చు. We will send the senior officer, the Additional Registrar of Co-operative Socites. అందుచేత ఎడిషనల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, సీనియర్ ఆఫీసరు, ఆయనచేత చేయిస్తాం.

(శ్రీ డి. మునిస్వామి :—ఎడిషనల్ రిజిస్ట్రార్ కాదు, సీనియర్ ఐఏఎస్ ఆఫీసరు చేత చేయించాలి.

(శ్రీ కె. రంగారావు :—కుమారస్వామి రెడ్డిగారి ద్వారానే ఈ సొసైటీ ఇంక్వైరీ చేయిస్తాను. వారి ద్వారానే రికార్డు తయారు అవుతుంది

Mr. Speaker :—You cannot dictate terms to the Government

(Interruptions)

(అనేకమంది ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలోకి నిలబడి మాట్లాడసాగిరి).

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఒకరు కుమారస్వామి రెడ్డి గారి చేత అంటారు. మరొకరు కాదంటారు. ఏమిటిది?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—కుమారస్వామి రెడ్డి గారిచేత ఎంక్వయిరీ చేయిస్తానని కన్సర్న్డ్ మినిస్టర్ చెప్పారు కదా.

(శ్రీ కె. రంగారావు :—కుమారస్వామి రెడ్డి గారే చేస్తారు. వారి ద్వారా అంటే అర్థమదే.

re: (18) Export of Rice from Andhra Pradesh.

(శ్రీ ఎ వీరప్ప :—గౌరవనీయ ముఖ్యమంత్రిగారు 1978 జూన్-జులై నెలలలో ఇతర విషయాలతోపాటు మన రాష్ట్రంలో మిగులు బియ్యపు నిల్వల లభ్యతను గురించి వివరిస్తూ గౌరవనీయులైన ప్రధాన మంత్రిగారికి రెండు డి. ఓ లేఖలు వ్రాశారు విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే అవకాశాలను పరిశీలించవలసిందిగా అందరు కేంద్రప్రభుత్వాన్ని కోరారు. తగినంత పరిమాణంలో రెగ్యులర్ గా ఎగుమతి చేసే దశకు మనం ఇంకా చేరుకోలేదని ప్రధానమంత్రిగారు తెలియజేశారు. అయినప్పటికి ఈ ఏడు బియ్యం ఎగుమతి చేయాలని కేంద్రం ఆలోచిస్తున్నదని, ఆ అనుభవాన్ని బట్టి దానిని మెమ్మదిగా పెంపొందింపజేయవచ్చునని ఆయన తెలియజేశారు. తమ నిల్వల నుండి ఎగుమతి చేసేందుకు వీలున్న ఒక్కొక్క రాష్ట్రానికి 80 000 టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు నిర్ణయించినట్లు 1979 ఫిబ్రవరి మొదటి వారంలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి తెలియ వరచింది. దరిమిలా, బియ్యం ఎగుమతికి సంబంధించి 9-8-1979 తేదీన డిల్లీలో కేంద్రప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాధికారులను కూడ

ఈ సమావేశానికి ఆహ్వానించింది. రాష్ట్ర అధికారులు 9-3-79 న ఆ సమావేశానికి హాజరయి, చర్చలలో పాల్గొన్నారు.

కేటాయించిన 30,000 టన్నుల బియ్యానికి సరిపడే రెండు, మూడు రకాలను ఎంపిక చేసుకోవలసిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ సమావేశంలో కోరింది. రాష్ట్రంలో వడ్ల నిల్వలు పేరుకొని పోయి వున్నందున, రైతుల క్షేమాన్ని దృష్టిలో వుంచుకొని వారికి ప్రోత్సాహం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎక్కువ కోటా కేటాయించవలసిందని మన అధికారులు వివరించారు. ఇతర విషయాలతోపాటు రాష్ట్రం నుండి కనీసం 5 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేయవలసిన అవసరం వుందని గట్టిగా నొక్కి చెప్పారు.

పై చర్చల ఆధారంగా, 15-3-79 తేదీన కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రిగారికి నేను ఒక డి ఓ లేఖ వ్రాశాను. మన దేశం రష్యాకు బియ్యం ఎగుమతి చేసి, దానికి బదులు కూర్గిడు ఆయిలు దిగుమతి చేసుకొనే ఒప్పందం గురించి పరిస్తావిస్తూ రష్యాకు ఎగుమతి చేసే బియ్యంలో నాలుగైదు లక్షలటన్నుల బియ్యం ఆంధ్రప్రదేశ్ నుండి ఎగుమతి చేయవలసింది.గా ఆ లేఖలో నేను సూచించాను.

రాష్ట్రసంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషనుకుఇంకా ఎక్కువ ఎగుమతి కోటాలు ఇచ్చేవిషయం పరిశీలించవలసిందిగా కూడా కేంద్రానికి సూచించవడింది.ఇతర దేశాలకు 30,000టన్నుల బియ్యం ఎగుమతిచేసే ఏజెన్సీగా ఆ కార్పొరేషనును రాష్ట్రప్రభుత్వం నామినేటు చేసింది. ఈవిషయంలో అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవలసిందిగా కార్పొరేషను మేనేజింగు డైరెక్టరును కోరటం జరిగింది. కొత్త ఢిల్లీలోని స్టేటు ట్రేడింగు కార్పొరేషనుకు మసూరి బియ్యం, నెల్లూరు మొలగొలుకులు బియ్యం ముచ్చులు సరఫరా చేసి, ఇతర వివరాలు ఖరారు చేసుకోవలసిందిగా కూడా ఆయనను కోరటం జరిగింది. ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకొనే విషయం పౌర సరఫరాల కార్పొరేషను పరిశీలిస్తున్నది.

(శ్రీ పి. వెంకట్రావు :— మన రాష్ట్రం నుంచి 30 వేల టన్నులు ఎగుమతి చేయడానికి పర్మిట్ ఇస్తారని మంత్రిగారు అన్నారు. అది ఎఫ్ సి ఐ ద్వారా ఇస్తున్నారా, లేక ఎస్.టి.సి.లో ఉన్న ధాన్యానికి ఇస్తున్నారా? దేశం మొత్తం మీద చూస్తే, ధాన్యం పండించడంలో మన రాష్ట్రం మూడవ వంతు పండిస్తున్నది. ఆ రేషియో ప్రకారం మనకు 5 లక్షల టన్నులు ఎగుమతి చేయడానికి అవకాశం రావలసి ఉంది. కేరళకు 30 వేల టన్నులు ఇచ్చారు. తమిళనాడుకు 30 వేల టన్నులు ఇచ్చారు, ఒరిస్సాకు 30 వేల టన్నులు ఇచ్చారు, పశ్చిమ బెంగాలుకు 30 వేల టన్నులు ఇచ్చారు. ఎక్కువ పంట పండిస్తున్న మనకు ఎక్కువ క్వాంటిటీని ఎగుమతి చేయడానికి పర్మిట్ ఇవ్వవలసి ఉంది. కాని మిగతా వారితో సమానంగా ఇచ్చారు. మీరు వెళ్లి ఈ విషయమై అమితుమీ తేల్చుకుంటారా? లేక రైతులను సర్వనాశనం చేస్తారా ? బాస్మతి బియ్యం రష్యా పంపడానికి పర్మిషన్ ఉంది. మన మొలకొలుకులు పంపడానికి పర్మిషన్ ఇవ్వడంలేదు. ఇక్కడ

ఉండే మంచి వెరైటీలలో ఎన్నికచేసుకుని ఎగుమతి చేయడానికి ఎస్ టి సి ద్వారా అధికారం ఇంపాడిస్తారా, లేదా? ఎఫ్ సి ఐ ద్వారా బాయిల్డ్ రైస్ కు నష్టం కలుగుతుంది కేటగిరీల్ గా స్టేటు ఎంటు ఇస్తుంది.

(శ్రీ ఎ. వీరప్ప :— నేను సమాధానంలో చెప్పాను. అలాట్ చేసిన 30 వేల టన్నులు ఎస్ టి సి ద్వారానే ఎగుమతి చేయడం జరుగుతుంది. ఇదివరకు చేసిన కృషి కూడా మనవిచేయడం జరిగింది మొదటసీ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారితో మాట్లాడడం జరిగింది. మాటలు ప్రారంభించారు. అక్కడ వ్యవసాయ మంత్రిగారితో మాట్లాడడం జరిగింది. సివిల్ సప్లయిస్ మంత్రిగారితో మాట్లాడడం జరిగింది. అన్ని ప్రయత్నాలు చేసిన తరువాతనే 30 వేల టన్నులకు మనకు పర్మిట్ వచ్చింది. దీనిని కూడా పెంచడానికి ప్రయత్నిస్తున్నాం. ఉన్న రష్యాతో ఒడంబడిక రుద్దుకొన్నప్పుడు అంధ్రప్రదేశ్ కు డి నాలుగ్గదు లక్షల టన్నులు ఎగుమతి చేయవలసిందిగా కోరడం జరిగింది. తగిన చర్యలు తీసుకుంటున్నాము. ఆల్రెడీ గవర్నమెంట్ నుండి ప్రతిపాదన ఎగుమతిద్వారా పంపాలనే ప్రయత్నంలో ఉన్నాము

(శ్రీ పి. వెంకట్రామ్ :— మిగతా రాష్ట్రాలకు ఇచ్చిన కోటానే మనకు ఇచ్చారు. ఇది అన్యాయం ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేసి ఎస్ టి సి ద్వారా ఐదు లక్షల టన్నులకు పర్మిట్ ఇస్తేనే ప్రజలకు న్యాయం చేసినట్లు అవుతుంది. మీరు తీసుకున్న చర్యలు వీరి ద్వారా ప్రజలకు తెలియ చేయడం మంచిది.

(శ్రీ ఎ. వీరప్ప :—మన స్టేటుకు 30 వేలు అన్నప్పుడు కొంత మేరకు అనుకూలముగా వున్నట్లు కనిపిస్తున్నది. ఆక్షేపణ లేదు. ఎక్కువ కోటా కావాలని అడుగుతున్నాం. మరల ప్రయత్నం చేస్తున్నాం. ఇది చాల కాలముగా పెండింగ్ గా వుంది. రైతులకు తెలిసే వుంటుంది.

re: (19) Non-opening of F.C.I. Purchasing Centres to Parchase Paddy in Srikalahasti Taluk, Chittoor District.

9-20 p.m. (శ్రీ ఎ. వీరప్ప :—భారత ఆహార సంస్థ లోగడనే 1979 ఫిబ్రవరి 20 వ తేదీన శ్రీకాళహస్తిలో వడ్ల కొనుగోలు కేంద్రం ఒక దానిని ప్రారంభించింది అది ఇంకా పని చేస్తూ వున్నది. ఈ కేంద్రం వద్ద రైతుల నుండి ఎట్టి గిరాకీ లేనందువల్ల, భారత ఆహార సంస్థ ఈ తాలూకాలో మరో కేంద్రాన్ని ప్రారంభించలేదు.

రైతుల నుండి వడ్లను సేకరించడానికి గాను శ్రీకాళహస్తిలో భారత ఆహార సంస్థ వారి గోదామును ప్రారంభించడానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ 16-2-1979 న శాసన సభ సభ్యులు శ్రీ వి. సుబ్రహ్మణ్యంనాయుడు గారు ఫోర వరఫరాల డైరెక్టరుకు ఒక లేఖ వ్రాసారు.

కార్ పరపరాల డైరెక్టరు ఆ లేఖను పురస్కరించుకొని ఒక కేంద్రాన్ని ప్రారంభించ వలసిందిగా 18-2-1979 వ భారత ఆహార సంస్థ సీనియరు అధికారులు మేనేజరును కోరారు. అందు మీదట 20-2-79 వ ఒక కేంద్రం ప్రారంభించ బడింది.

శ్రీకాళహస్తి కేంద్రం వద్ద రైతుల నుండి గింజలు కొనడానికి కేంద్రాన్ని మూసివేయలేదు. అది ఇంకా పనిచేస్తున్నది.

Sri B. Maschindra Rao: Sir, there is no quorum, Sir.

(Quorum Bell)

Mr. Speaker :—Since there is no quorum, I am adjourning the House. The House, now stands adjourned till 8-30 a. m. tomorrow. 9-27 p.m.

(The House, then adjourned to meet agains at 8-30 a. m. on Tuesday 27th March, 1979.)